ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
20-4-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 79, పేజీలు : 12 వెల : 6.50

దేశంలో సంతోషకరమైన రాష్ట్రం మిజోరం

చర్చి పునర్నిర్మాణంలో కూలిన గోడ, ఇద్దరు మృతి

## నిజాలెందుకు దాచారు?

### అవినాష్ రెడ్డిని గుచ్చిగుచ్చి ప్రశ్నించిన సిబిఐ అధికారులు



**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపిలో సంచలనం రేపిన మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సిబిఐ విచారణ మరింత వేగం పుంజుకుంది. సిబిఐ విచారణలో భాగంగా బుధవారం నాడు ఓవైపు కడప ఎంపి అవినాష్ రెడ్డిని ఐదు గంటల పాటు విచారించిన అధికారులు ఇదే సమయంలో చంచల్‌గూడ జైల్లో వున్న అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి, ఆయన ముఖ్య అనుచరుడు ఉదయ్ కుమార్ రెడ్డిని కూడా సుధీర్ఘంగా ప్రశ్నించారు. మొదట అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డిలను వేరు వేరుగా విచారించిన సిబిఐ అధికారులు ఆ తరువాత ముగ్గురిని కలిపి విచారించినట్లు సమాచారం. విచారణ తరువాత అవినాష్ రెడ్డి సాయంత్రం నాలుగు గంటలకు బయటకు రాగా భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు వైద్య పరీక్షల తరువాత సాయంత్రం ఐదు గంటలకు తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు. సంచలనం రేపిన వైఎస్ వివేకా హత్య కేసులో సిబిఐ విచారణ వేగంగా సాగుతోంది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు హైదరాబాద్ కేంద్రంగా సాగుతున్న ఈ విచారణలో భాగంగా అనుమానితులుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి, ఆయన ముఖ్య అనుచరుడు ఉదయ్ కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు అరెస్టుచేసి చంచల్‌గూడ జైల్లో రిమాం డులో వుంచడం తెలిసిందే. ఇదే ≫9

# సెప్టెంబర్ నుంచి విశాఖ పాలన

### నౌపడ సభలో సిఎం బహిరంగ ప్రకటన

### రూ.5756 కోట్లతో నాలుగు అభివృద్ధి పనులకు సిఎం శంకుస్థాపన

**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా), ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి విశాఖపట్నం నుంచే పరిపాలన సాగిస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నౌపడ బహిరంగ సభలో ప్రకటించారు. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మూలపేటలో బుధవారం గ్రీన్ ఫీల్డ్‌పోర్టుకు సిఎం శంకుస్థాపన, సముద్రపూజ చేశారు. రూ.4362 కోట్లతో నిర్మించనున్న పోర్టుకు పైలాన్ ఆవిష్కరణ అనంతరం హెలికాప్టర్‌లో నౌపడ బహిరంగ సభకు వచ్చారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ రానున్న రెండేళ్లలో శ్రీకాకుళం జిల్లా ముఖచిత్రమే మారుతుందన్నారు. జిల్లాలో 193 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉన్నప్పటికీ గడిచిన 75 ఏళ్లలో ఇంత వరకు ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. మీబిడ్డ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో మూలపేట పోర్టుతో పాటు బుడగట్లపాలెం హార్బర్ తెచ్చుకున్నామన్నారు. అలాగేఈరోజు మహేంద్రతనయ రిజర్వాయర్, గొట్ట ≫2



బుధవారం మూలపేటలో గ్రీన్ ఫీల్డ్ పోర్టుకు శంకుస్థాపన చేస్తున్న సిఎం జగన్. చిత్రంలో మంత్రి అమర్‌నాథ్ తదితరులు

# సిబిఐ విచారణ సక్రమమేనా?

### అనేక ఆరోపణలు చేస్తున్న సాక్షులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్19:** వై.ఎస్.వివేకానందరెడ్డి హత్య కేసులో సిబిఐ ఉద్దేశ పూర్వకంగా తప్పుడు విచారణ చేస్తుందని భావించేందుకు అనేక తార్కాణాలు ఉన్నాయి. ఈ విషయంలో సిబిఐ అధికారులపై సాక్షులు ఆరోపణలు చేస్తున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు 2019 మార్చి 14వ తేదీ మధ్యరాత్రి పులివెందులలోని తన నివాసంలో వైఎస్ వివేకానందరెడ్డి హత్యకు గురయ్యారు. కొంత మంది సాక్షులు న్యాయస్థానాల ముందు పోలీసు అధికారుల ముందు దాఖలు చేసిన ఫిర్యాదులను బట్టి సాక్షులు తమ వాంగ్మూలాలను మెజిస్ట్రేట్ ముందు సిఆర్‌పిసి 164 కింద వాంగ్మూలాలను ఇచ్చేందుకు అంగీకరించినప్పుడు వారిపై సిబిఐ దర్యాప్తు అధికారులు థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నారు. వైఎస్ వివేకానందరెడ్డి స్వతహాగా స్త్రీలోలుడు అనే అంశాన్ని కూడా సిబిఐ ఉద్దేశ పూర్వకంగా విస్మరించింది. సాక్షుల సాక్ష్యాలను నమోదు చేసేందుకు ఆడియా, వీడియో సాధాలను ఉపయోగించలేదు. రాంసింగ్ అడిషనల్ ఎస్పీ నేతృత్వంలోని సిబిఐ దర్యాప్తు బృందం సాక్షులపై థర్డ్ డిగ్రీ టార్చర్‌ను ప్రయోగిస్తున్నారి సాక్షులు వాపోతున్నారు.
నేరంతో సంబంధంలేని వ్యక్తులపై తప్పుడు సాక్ష్యం చెప్పమని సిబిఐ అధికారులు బలవంతం చేశారు. హత్య జరిగిన పడకగదిని శుభ్రపరిచిన సమయంలో అక్కడ ఉన్న సాక్షులతో మాట్లాడినతర్వాత వచ్చినఅభిప్రాయాల మేరకు వీరిలో కొందరు సాక్షులను ఇంత వరకు సిబిఐ విచారించనేలేదు. ఆ సమయంలో అక్కడ వివేకానందరెడ్డి స్నేహితులైన లాయర్ కరుణాకర్‌రెడ్డి,అతని సోదరుడు డాక్టర్ నాగేంద్ర రెడ్డి లాంటి విద్యావంతులను సిబిఐ వారు ఉద్దేశపూర్వకంగానే విచారించలేదు. వారినివిచారిస్తే వైఎస్ భాస్కర్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి,వైఎస్ అవినాశ్ రెడ్డిలపై సిబిఐ వారు చేసే తప్పుడు ఆరోపణలు నిలువవని ≫2

## జనాభాలో చైనాను అధిగమిస్తున్న భారత్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:** ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా ఇన్నాళ్లుగా చైనా కాపాడుకుంటూ వస్తున్న రికార్డు ఇప్పుడు బద్దలైంది. 142.86 కోట్ల జనాభాకు చేరుకున్న భారత్, చైనా రికార్డును బద్దలు కొట్టింది. తద్వారా ఈ భూమి మీద అత్యధిక జనాభా కలిగినదేశంగా భారత్ ఆవిర్భవించింది. ప్రస్తుతం చైనా జనాభా 142.57 కోట్లుగా ఉంది. దీన్ని భారత్ అధిగమించినట్లు ఐక్య రాజ్య సమితి అధికారికంగా కీలక ప్రకటన చేసింది. 1950ఐక్యరాజ్యసమితి ప్రపంచ జనాభాను గణించడం మొదలు పెట్టింది.
అప్పటినుంచి ఇప్పటి వరకూ భారత్ ≫2



### 1000 కిమీ మైలురాయికి చేరిన

# 'యువగళం'

### లక్ష్యం దిశగా లోకేష్ అడుగులు

### ప్రతి 100 కి.మీకు ఓ వరం

**కె.సురేష్‌బాబు/అమరావతి**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన చారిత్రాత్మక 'యువగళం' పాదయాత్ర 1000 కిలోమీటర్ల మైలురాయి చేరుకుంది. జనవరి 27న చిత్తూరు జిల్లా కుప్పం పుంచి పాదయాత్ర ప్రారంభించిన యువనేత అవిశ్రాంతంగా లక్ష్యందిశగా దూసుకుపోతున్నారు. 77 రోజుల పాటు 27 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో లక్షలాది మంది ప్రజలను చైతన్యవంతం చేయటంలో సఫలీకృత మయ్యారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 14 అసెంబ్లీ నియోజక వర్గాలు, ఉమ్మడి అనంతపురంలో 9 అసెంబ్లీ ≫9



E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership.

AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: VISHNU CARS PVT. LTD.: (NELLORE) CALL: 9100776888. NOVELTY REDDY & REDDY: (BHIMAWARAM) CALL: 9948814222. MITHRA AUTO: CALL: 8297174444. SANTOSH: CALL: 9209094999. VARUN: CALL: 9885260333. BHARGAVI: (NELLORE) CALL: 9848074447. JAYALAKSHMI: (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. REDDY & REDDY MOTORS: (ELURU) CALL: 9133377574. E-OUTLETS: VARUN: (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. MITHRA AUTO: (MACHILIPATNAM) CALL: 8886063493. JAYALAKSHMI: (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. BHARGAVI: (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. REDDY & REDDY: (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

*Terms and conditions apply. Creative Visualization. Black Glass on the vehicle is due to lighting effect. Features and accessories shown may not be part of standard fitment. Images used are for illustration purposes only. **Fuel efficiency as certified by test agency under Rule 115 of CMVR 1989. For details on functioning of safety features, including air bag, kindly refer to the Owner's Manual.



బుధవారం మూలపేటలో గ్రీన్ ఫీల్డ్ పోర్టుకు శంకుస్థాపన సందర్భంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న సిఎం జగన్

# సిబిఐ విచారణ సక్రమమేనా?

≫ సిబిఐకి తెలుసునని అర్థమవు తోంది. నేరస్థలంలో దొరికిన వివేకానందరెడ్డి రాసిన లేఖను దాచిపెట్ట మని చెప్పడంలో నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి ప్రవర్తన అత్యంత అనుమాన స్పదంగా ఉంది. నేరం జరిగిన మొదటి క్షణంలో మరణించిన వ్యక్తి వైఎస్ వివేకానందరెడ్డి అల్లుడు నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి పోషించిన పాత్ర చాలా విచిత్రంగా,అత్యంత అనుమానాస్పదంగా ఉంది, అందరికంటే ముందుగా నేరస్థలం చేరుకున్న వివేకానందరెడ్డి పిఏ ఎం.వి. కృష్ణారెడ్డి,నేరం జరిగినప్రదేశంలో మరణించే ముందు వివేకానందరెడ్డి రాసిన లేఖను కొనుగొన్నాడు, అందులో 'నేను డ్యూటీకి త్వరగా రావాలని కోరినందుకు నా డ్రైవర్ నన్ను దారుణంగా కొట్టాడు, చాలాకష్టపడి ఈ ఉత్తరం రాశాను. డ్రైవర్ ప్రసాద్‌ని వదలొద్దు, డ్రైవర్‌ను వదిలిపెట్టవద్దు, మీ వివేకానందరెడ్డి' అని ఉంది. వెంటనే ఎం.వి. కృష్ణారెడ్డి హైదరాబాద్‌లో ఉన్న నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డికి ఫోన్ చేసి ఆ ఉత్తరం గురించి తెలియజేసి ఫోన్‌లో చదివి వినిపించారు. కానీ నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి లేఖను ఇతరులకు తెలియకుండా దాచిపెట్టమని,పోలీసులతో సహా ఎవరికి చూపించవద్దని గట్టిగా ఆదేశించాడు. ఆలాచేస్తే పోలీసుల నుంచి సమస్య వస్తుందంటూ కృష్ణారెడ్డి భయాన్ని వ్యక్తపరచగా, తాను పులివెందులకు వచ్చిన తర్వాత ఆ లేఖసంగతి చూసుకుంటానని చెప్పాడు, ఆయనకే ఇనయతుల్లా,వైఎస్ అవినాష్‌రెడ్డి నేరం జరిగిన ప్రదేశానికి రాకముందే ఆయన లేఖతోపాటు ఫోటోల ద్వారా తన ఇంటికి పంపారు. ఈ విషయం అవినాష్‌రెడ్డికి తెలిసి ఉంటే పోలీసులకు హత్య జరిగిందని సమాచారం ఇచ్చేవాడు, వివేకానందరెడ్డి ఇంటి తలుపులను పోలీసులు వచ్చేవరకు మూయించి ఉండేవారు. మొత్తంగా యెర్ర గంగిరెడ్డి, అతని గ్యాంగ్ వివేకానందరెడ్డిని హత్య చేస్తారని నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డికి ముందే తెలుసునని అర్థమవుతోంది. లేఖను దాచి పెట్టడం గురించి, వివేకానందరెడ్డి రెండో వివాహం గురించి,అదే విధంగా రెండో భార్య 'షేక్ షమీమ్ వాంగ్మూలములోని సంగతులను సిబిఐ వారు తమ చార్జిషీట్లలో ఇసుమంత కూడా పేర్కొనక కోర్టుల దృష్టి నుంచి పెట్టారని తెలుస్తోంది. అప్రూవర్‌గా మారిన హంతకుడు షేక్ దస్తగిరి వాంగ్మూలాలలో పరస్పర విరుద్ధ విషయాలు ఉన్నాయి. ఇది రాజకీయ హత్య కాదని, కేవలం నోటరీ చేయించిన వీలునామాలను దొంగిలించడానికి స్వంత అల్లుడే చేయించిన హత్య అని ఆధారాలు మేరకుతెలుస్తున్నాయి. నేరస్థలం నుంచి దొంగలించిన డాక్యుమెంట్స్ బెంగుళూరు లాండ్ సెటిల్మెంట్‌కు సంబంధించినవి కావని, అవి తన రెండో భార్య,తన కుమారుని పేర వివేకానందరెడ్డి రాసిపెట్టుకున్న నోటరీ చేయించబడిన వీలునామాలే, ఉద్దేశపూర్వకంగానే సిబిఐ ఇన్వెస్టిగేషన్ దారి తప్పిందని తెలుస్తోంది. వివేకానందరెడ్డి హార్ట్ ఎటాక్ కథను వైఎస్ అవినాష్‌రెడ్డి సృష్టించారనేది పూర్తిగా అవాస్తవమని, అవినాష్‌రెడ్డికి వ్యతిరేకంగా ఎలాంటి సాక్ష్యము లేకున్నా పదే పదే నోటీసులు ఇస్తున్నారని తెలుస్తోంది. వైఎస్ వివేకానందరెడ్డి హత్యకు కుట్రదారులైన నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, నర్రెడ్డి సునీతలు హత్య కేసు నుంచి తప్పించుకునేందుకు శంకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి,అవినాశ్‌రెడ్డి,మనోహర్‌రెడ్డిలను ఈ కేసులో ఇరికించేందుకు సిబిఐతో కలిసి కుట్ర పన్నుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అదనపు ఎస్పీ శ్రీరాంసింగ్ విచారణాధికారిగా వచ్చిన తర్వాతే ఈ కుట్ర ప్రారంభించారని, గతంలో సేకరించిన విచారణాధికారులు సేకరించిన సాక్ష్యాలు, ప్రస్తుత విచారణాధికారి వండిపెట్టిన ప్రస్తుత ప్రాసిక్యూషన్ కథనానికి పరస్పర విరుద్ధంగా ఉన్నాయి.

# విశాఖ పాలన

≫బ్యారేజ్ వద్ద ఎత్తిపోతల పథకం పనులకు శంకుస్థాపన చేశామన్నారు. రానున్న రెండేళ్లలో శ్రీకాకుళం జిల్లా వెనుకబాటు జిల్లా నుంచి అభివృద్ధి చెందుతున్న జిల్లాగా మారనుందని సిఎం జగన్మోహన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. అత్యధిక మత్స్యకారులు ఉన్న శ్రీకాకుళం జిల్లాలో మూలపేట పోర్టు వారి జీవితాల్లో వెలుగులు రేఖలు నింపుతుందన్నారు. గంగపుత్రుల కళ్లల్లో కాంతులు నింపడానికి రూ.366 కోట్లతో బుడగట్లపాలెంలో ఫిషింగ్‌హార్బర్, మంచినీళ్లపేటలో రూ.85 కోట్లతో ఫిష్ లాండింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసుకుంటున్నామని తెలిపారు. ఇదంతా రానున్న రెండేళ్లలో మత్స్యకారుల జీవితాల్లో ఆనందం రాబోతుందన్నారు. మనం అధికారంలోకి రాక ముందు ఎంతో మంది ముఖ్యమంత్రులు పాలించారు. అప్పుడు ఈ తీర ప్రాంతం, మత్స్యకారులు వారికి కనబడలేదా అని సిఎం ప్రశ్నించారు. శ్రీకాకుళం జిల్లాలో ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం రూ.700 కోట్లతో కిడ్నీ రిసెర్చ్ సెంటర్‌ను జూన్‌లో పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని తెలిపారు. వచ్చే నెల 3న భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయానికి భూమిపూజ చేస్తున్నానని సిఎం ప్రకటించారు. తాను అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో ప్రతి ఇల్లు అభివృద్ధి చెందాలని దృఢ సంకల్పంతో పని చేస్తున్నామని ప్రతి అక్క చెల్లెమ్మ అభివృద్ధి కోసం ఇప్పటి వరకు రెండు లక్షల ఎనిమిది వేల కోట్ల రూపాయలు నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేశామన్నారు. ప్రతి ప్రాంతము అభివృద్ధి చెందాలని కమిట్‌మెంట్‌తో పని చేస్తున్నామని ఇది కొంత మంది నాయకులకు నచ్చక మీ బిడ్డపై కక్ష కట్టి పని చేస్తున్నారన్నారు. రాజకీయాలకతీతంగా ప్రతి వ్యక్తి అభివృద్ధి కోరుకునే మనం ఎప్పుడూ అబద్ధాలతో ప్రజలు నమ్మించే వారికి రానున్న రోజుల్లో మీరే తగిన బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు ఇచ్చారు. రానున్న యుద్ధంలో నా నమ్మకం మీరే నా ఆత్మీయులు మీరే. దేవుని దయ మీ చల్లని దీవెనలు ఉంటే ఆ దుష్ట చతుష్టం ఏమీ చేయలేదని అన్నారు. నాస్తామీరు ఎలా చల్లని దీవెనలతో ఆశీర్వదించుతున్నారో అలాగే టెక్కలిలో మీ దువ్వాడ శ్రీను కూడా ఆశీర్వదించి అతనికి అండగా తోడుగా నిలవాలని సిఎం జగన్మోహన్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం, రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, పశుసంవర్ధకశాఖ మంత్రి అప్పలరాజు, జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, కిల్లి కృపారాణి, మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లాఠ్కర్, ఎంపీపీ మేరుగు రాజేశ్వరి, జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, వైస్ ఎంపీపీ నక్క చింతామణి, సర్పంచ్ జీరు బాబూరావు, పిలక బృందావతి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# అవినాష్ నుంచి నాకు ప్రాణ హాని ఉంది

## భద్రత పెంచాలని ఎస్పీని కలిసిన అప్రూవర్ దస్తగిరి

**కడప క్రైం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వైఎస్.వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉండి, అప్రూవర్‌గా మారిన దస్తగిరి తనకు సిఎం జగన్, ఆయన సోదరుడు ఎంపి అవినాష్ నుంచి ప్రాణ హాని ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అన్బురాజన్‌ను కలిసి తనకు సెక్యూరిటీ పెంచాలని ఫిర్యాదు చేశాడు. అనంతరం మీడియాతో మాట్లా డుతూ ఎంపి అవినాష్‌రెడ్డి పదవికి తనను డబ్బు లకు అమ్ముడుపోయానని ఆరోపించడం సరికాద న్నారు. డబ్బు తీసుకున్నట్లు వారునిరూపిస్తే జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని నిరూపించ లేని పక్షంలో తన పదవికి రాజీనామా చేసి జైలుకు వెళ్లాలా అనిప్రశ్నించారు. వివేకా హత్య అవినాష్ 'రెడ్డి డైరెక్షన్‌లో' జరిగిందని నూత, పాత్రధారుడు అవినాష్ అని తన వరకు వచ్చే సరికి ఆరోపణలు చేస్తున్నారని విచారణ ఏంజరుగుతోందో అర్థం కాని పరిస్థితి ఉందంటున్నార న్నారు. తన ప్రాణానికి ముప్పువాటిల్లితే సిఎం జగన్,అవినాష్‌రెడ్డి బాధ్యత వహించాలని తెలిపారు. తనకు బందోబస్తు పెంచాలని సిబిఐ, కడప ఎస్పీ రిజిస్టర్ పోస్టు ద్వారా వినతిపత్రం పంపిస్తానని పేర్కొన్నారు.

# సిఎం జగన్ యూరప్ పర్యటనకు సిబిఐ కోర్టు అనుమతి

**విజయవాడ,ఏప్రిల్19,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్య మంత్రి జగన్ యూరప్ వెళ్లేందుకు హైదారాబాద్ సిబిఐ కోర్టు అనుమతినిచ్చింది.కుటుంబసభ్యులతో కలిసి యూరప్ పర్యటనకు వెళ్లేందుకు అనుమతి నివ్వాలని కోరుతూ ఈ నెల 10న జగన్ సిబిఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లరాదన్న బెయిల్ షరతులు సడలించి అనుమతించాలని పిటిషన్‌లో కోరారు. జగన్ పిటిషన్‌పై ఈ నెల 17న సీబీఐ కౌంటర్ దాఖలు చేసింది.దీనిపై మంగళవారం వాదనలు ముగిసాయి. దీంతో ఈ నెల 21 నుంచి 29 వరకు యూరప్ పర్యటనకు వెళ్ళేందుకు సీఎం జగన్‌కు సీబీఐ కోర్టు అనుమతినిచ్చింది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:19/04/23

DAY - SINGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 389895
2nd Prize Rs.7000/- 64681
3rd Prize Rs.3500/-
00568 13404 24420 46929 48037
72320 79104 84798 86776 93347
4th Prize Rs.200/-
1120 2860 2986 5134 5281 5543 6056
6741 7320 9860
5th Prize Rs.100/-
1290 3478 5137 5780 5979 8204 8723
8761 9265 9367
6th Prize Rs.50/-
0007 1673 2772 4225 5934 7043 9244
0010 1683 2830 4270 6065 7063 9255
0309 1716 2894 4661 6113 7462 9263
0408 1812 2956 4827 6403 7825 9325
0564 1892 3113 4987 6620 8184 9338
0745 1916 3195 4989 6704 8186 9433
0793 1925 3243 5074 6740 8201 9542
1081 2239 3618 5188 6766 8399 9639
1095 2244 3853 5198 6774 8470 9765
1158 2473 3887 5311 6784 8482 9944
1160 2548 3924 5335 6860 8527
1440 2574 3971 5435 6938 8726
1578 2733 3987 5465 6978 9009
1600 2750 4005 5742 6986 9186
1630 2763 4167 5891 7003 9234

DAY - KUIL SERIES Dr No:183
1st Prize Rs.100000/- 154738
2nd Prize Rs.7000/- 15083
3rd Prize Rs.3500/-
08064 17490 32221 55668 55893
74873 86058 88970 89556 97830
4th Prize Rs.200/-
0636 0904 0927 1889 2432 4077 6003
7166 7603 7689
5th Prize Rs.100/-
0563 1360 1402 1730 4383 5421 5936
6532 7205 9243
6th Prize Rs.50/-
0127 1472 2923 5125 6590 7834 8891
0218 1566 2990 5129 6736 7845 8979
0229 1932 3155 5162 6824 8091 9058
0440 2014 3299 5178 6836 8248 9063
0477 2101 3493 5397 7032 8298 9513
0540 2127 3648 5430 7043 8324 9587
0626 2129 3657 5531 7122 8411 9716
0756 2216 3662 5607 7196 8441 9727
0769 2309 4009 5621 7221 8547 9811
0939 2338 4163 5894 7275 8552 9832
1001 2359 4280 6025 7436 8565
1062 2656 4688 6041 7471 8671
1233 2667 4702 6160 7504 8718
1259 2784 4953 6438 7567 8804
1292 2855 4987 6500 7768 8825

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:19/04/23

DAY - ROSA SERIES Dr No:183
1st Prize Rs.100000/- 551356
2nd Prize Rs.7000/- 34024
3rd Prize Rs.3500/-
05077 07913 11787 20568 23578
32966 44599 47278 84620 86254
4th Prize Rs.200/-
0536 0751 1559 2228 2683 3004 4576
7049 8819 9577
5th Prize Rs.100/-
0228 0235 0678 2350 3435 3925 4450
5326 7249 7687
6th Prize Rs.50/-
0289 1846 3151 4980 6598 7905 9196
0379 1864 3442 5039 6723 8060 9406
0382 1869 3532 5190 6818 8124 9460
0399 1906 3736 5219 6854 8235 9478
0458 2263 4096 5323 6868 8365 9542
0651 2302 4277 5334 7156 8497 9724
0982 2547 4389 5467 7218 8606 9799
1205 2727 4458 5621 7349 8608 9807
1329 2793 4459 5778 7532 8637 9854
1365 2848 4532 5833 7605 8670 9970
1421 2895 4698 6035 7644 8804
1564 2961 4891 6448 7723 8852
1668 3046 4893 6483 7757 8960
1727 3122 4898 6527 7861 8992
1845 3128 4950 6559 7867 9030

DAY - DEAR SERIES Dr No:183
1st Prize Rs.100000/- 876249
2nd Prize Rs.7000/- 59265
3rd Prize Rs.3500/-
12236 12626 17325 35646 35946
61468 88262 91649 97373 98600
4th Prize Rs.200/-
0881 1655 2012 3419 4111 6157 6729
7738 8544 9273
5th Prize Rs.100/-
0194 1180 2472 2704 3915 4004 5274
5304 7382 8708
6th Prize Rs.50/-
0104 1540 2839 4377 5558 7389 9176
0157 1613 2894 4428 5585 7473 9197
0251 1736 2901 4479 5901 7577 9378
0319 1831 3162 4681 6207 7618 9396
0372 1924 3194 4734 6222 7693 9407
0491 1969 3243 4853 6335 7809 9488
0693 1992 3280 4863 6656 7815 9618
0982 2029 3453 4942 6743 8052 9688
1016 2088 3644 4986 6790 8235 9771
1018 2104 3739 5050 6866 8360 9950
1163 2418 3875 5132 6930 8523
1270 2612 3938 5156 7044 8665
1339 2618 3984 5333 7126 8682
1465 2679 4252 5359 7342 8815
1537 2700 4283 5465 7347 8836

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:19/04/23

DAY - THANGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 484122
2nd Prize Rs.7000/- 55517
3rd Prize Rs.3500/-
01667 02102 16623 40237 42540
47630 52635 55265 63416 98933
4th Prize Rs.200/-
1208 1612 1656 2482 3862 3941 5994
6256 6836 7557
5th Prize Rs.100/-
1790 3079 3359 4524 4856 5752 5990
7523 8013 8568
6th Prize Rs.50/-
0043 1133 3535 4864 7007 7795 8936
0142 1317 3679 4964 7022 8003 8976
0275 1350 3788 5042 7242 8070 9137
0316 1370 3962 5296 7243 8139 9217
0354 1398 3979 5722 7274 8141 9365
0359 1399 4065 5819 7378 8184 9568
0444 2525 4128 5941 7379 8229 9635
0560 2644 4233 6216 7395 8370 9684
0591 3034 4263 6234 7438 8494 9687
0641 3207 4503 6300 7533 8543 9903
0696 3273 4514 6304 7578 8606
0791 3358 4543 6479 7605 8609
0882 3408 4609 6612 7636 8764
0900 3482 4652 6946 7656 8780
0903 3516 4828 6985 7768 8824

DAY - VAIRAM SERIES Dr No:42
1st Prize Rs.50000/- 375874
2nd Prize Rs.7000/- 29924
3rd Prize Rs.3500/-
00593 04287 06846 07747 10336
27567 49534 76853 92381 96762
4th Prize Rs.200/-
0542 1578 2799 3598 4734 5629 7085
7373 8289 9245
5th Prize Rs.100/-
1094 2699 2757 3000 3122 5487 6116
8447 8774 9167
6th Prize Rs.50/-
0026 0965 2228 3303 5413 7080 8492
0028 1039 2357 3425 5641 7084 8620
0081 1099 2580 3501 5724 7327 8657
0142 1297 2584 4018 5772 7351 8671
0342 1316 2644 4041 5869 7360 9081
0441 1342 2715 4213 5901 7393 9112
0522 1383 2741 4263 5976 7468 9370
0658 1417 2774 4342 6186 7607 9653
0694 1427 2856 4344 6272 7641 9886
0719 1704 2859 4425 6320 7703 9899
0725 1720 2888 4543 6627 7898
0728 1901 2912 4591 6694 8011
0785 1925 2950 4770 6755 8167
0855 2047 2994 4829 6911 8179
0916 2088 3295 5145 6930 8341

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:19/04/23

DAY - NALLANERAM SERIES Dr No:183
1st Prize Rs.50000/- 554707
2nd Prize Rs.7000/- 76024
3rd Prize Rs.3500/-
00835 02869 40042 40112 59976
61506 72537 74516 94363 96384
4th Prize Rs.200/-
1657 2462 2969 3757 3986 4386 4506
6026 7228 9137
5th Prize Rs.100/-
0809 1090 1222 1955 3143 3818 5240
5965 6122 9275
6th Prize Rs.50/-
0203 1150 2177 3458 5320 6615 8774
0265 1227 2204 3547 5342 7186 8825
0287 1236 2321 3566 5367 7319 8869
0529 1325 2353 3769 5372 7346 9061
0594 1336 2417 3831 5542 7388 9189
0679 1484 2493 3958 5557 7413 9298
0719 1489 2541 3989 5718 7546 9347
0832 1666 2563 4153 5730 7607 9402
0840 1881 2591 4303 5763 7782 9632
0879 1921 2683 4318 5865 7833 9714
0943 1964 2820 4828 5875 8418
1024 2013 2843 4874 5900 8465
1030 2078 3166 4895 6259 8741
1050 2112 3258 4909 6294 8752
1102 2172 3447 5164 6451 8758

DAY - MANI SERIES Dr No:42
1st Prize Rs.50000/- 791999
2nd Prize Rs.7000/- 74378
3rd Prize Rs.3500/-
34648 37064 41680 43502 43550
53144 54847 61273 73898 88886
4th Prize Rs.200/-
1562 2063 3042 3815 5135 5190 7938
8092 8889 9987
5th Prize Rs.100/-
1773 2058 4243 4289 4986 5388 6991
7728 7800 8638
6th Prize Rs.50/-
0047 1502 2970 4347 6613 7953 9358
0119 1524 3049 4354 6687 8241 9377
0139 1557 3065 4406 6688 8246 9580
0186 1612 3157 4462 6940 8342 9609
0187 1664 3365 4549 7206 8450 9619
0412 1703 3376 4657 7268 8480 9742
0446 1836 3395 4799 7342 8594 9758
0497 2068 3719 4881 7384 8864 9864
0588 2108 3721 4982 7419 8887 9877
0592 2126 3730 5154 7590 9005 9941
0772 2351 3927 5907 7713 9102
0818 2590 4095 6040 7876 9109
0954 2596 4101 6064 7888 9233
1171 2656 4177 6257 7898 9235
1253 2751 4329 6425 7940 9266

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:19/04/23

DAY - KUMARAN SERIES Dr No:183
1st Prize Rs.50000/- 332707
2nd Prize Rs.7000/- 57104
3rd Prize Rs.3500/-
01824 03340 17696 23365 24170
26891 36209 54400 57352 82880
4th Prize Rs.200/-
0733 1697 2661 4036 5426 6919 7554
7597 7970 8535
5th Prize Rs.100/-
0390 1890 3143 3762 4409 5724 5833
7188 7899 9935
6th Prize Rs.50/-
0052 1731 2795 4480 6153 7225 9149
0073 1776 3049 4610 6194 7523 9150
0275 1779 3119 4966 6236 7529 9203
0315 1820 3146 5223 6251 7543 9241
0418 1969 3163 5318 6302 7611 9300
0585 2010 3220 5328 6305 7655 9461
0658 2034 3238 5373 6513 7807 9701
0743 2238 3500 5433 6579 8115 9760
0767 2259 3761 5540 6707 8303 9864
0804 2312 3913 5698 6789 8449 9994
1120 2427 4126 5799 6807 8457
1122 2468 4168 5992 7022 8678
1220 2472 4365 5998 7024 8917
1265 2616 4391 6007 7086 9094
1565 2751 4441 6138 7146 9125

DAY - VISHNU SERIES Dr No:183
1st Prize Rs.50000/- 736205
2nd Prize Rs.7000/- 46343
3rd Prize Rs.3500/-
19155 28120 32163 52709 55227
61947 71273 71863 87211 95657
4th Prize Rs.200/-
1392 4043 4702 4866 5120 5918 6761
8606 8659 9562
5th Prize Rs.100/-
2045 4738 5467 5544 5586 5827 6080
6320 7912 8836
6th Prize Rs.50/-
0155 1311 3263 4472 5727 6905 8759
0401 1321 3282 4489 5955 6909 8764
0406 1679 3300 4589 5978 7274 8771
0503 1728 3326 4745 5995 7297 8862
0556 1946 3583 4880 6062 7310 9025
0566 2009 3673 5028 6209 7479 9135
0802 2527 3795 5075 6262 7530 9223
0827 2541 3818 5241 6282 7779 9563
0941 2721 3892 5378 6296 7870 9685
0945 2798 4056 5441 6415 7911 9804
0989 2933 4180 5459 6440 8232
1010 2982 4223 5557 6539 8262
1049 3106 4307 5570 6696 8331
1147 3132 4403 5695 6699 8621
1257 3232 4430 5726 6715 8653

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:19/04/23

SWARNALAXMI SERIES Dr No:183
1st Prize Rs.50000/- 843631
2nd Prize Rs.7000/- 65964
3rd Prize Rs.3500/-
19917 21785 32519 43101 43867
54601 65333 76743 87218 98378
4th Prize Rs.200/-
1633 3926 4109 4185 4366 6647 7140
8248 8418 9332
5th Prize Rs.100/-
2059 3302 4172 4399 5117 5850 6007
7739 8461 9235
6th Prize Rs.50/-
0180 1773 3256 5656 6592 7686 8982
0396 1954 3516 5679 6690 7724 9111
0551 2152 3647 5740 6779 7862 9311
0584 2217 3666 5745 6844 7890 9490
0640 2429 3673 5779 6876 7895 9504
0757 2482 3925 5810 6887 7971 9614
0853 2526 4144 5921 6923 7980 9638
0948 2640 4150 6092 6933 8068 9676
0995 2732 4198 6141 7102 8289 9785
1048 2758 4625 6213 7120 8442 9875
1257 2771 4906 6223 7241 8517
1367 2782 5291 6247 7266 8776
1500 2823 5355 6442 7339 8824
1654 3122 5523 6516 7402 8867
1684 3244 5654 6540 7588 8890

DAY - LION SERIES Dr No:42
1st Prize Rs.50000/- 475949
2nd Prize Rs.7000/- 29430
3rd Prize Rs.3500/-
18345 29202 31452 31771 42312
53921 64217 75412 86515 97270
4th Prize Rs.200/-
0514 0959 1153 1836 3186 3280 7111
7804 8303 9465
5th Prize Rs.100/-
3253 3377 4423 5030 5108 6240 7893
7937 8926 9320
6th Prize Rs.50/-
0026 1256 2605 4265 5544 6882 9173
0084 1329 2637 4281 5589 6946 9176
0132 1542 2898 4291 5798 7216 9197
0247 1597 2913 4456 5835 7328 9259
0258 1934 3101 4672 5857 7616 9274
0306 2018 3115 4708 5917 7628 9593
0324 2029 3151 5038 5950 8075 9614
0369 2031 3196 5070 5984 8086 9839
0650 2060 3222 5127 6094 8088 9864
0696 2090 3226 5189 6097 8210 9996
0722 2244 3265 5210 6130 8369
0733 2262 3681 5434 6227 8563
0874 2409 3726 5490 6284 8650
0888 2481 4159 5495 6558 9045
0910 2510 4177 5535 6602 9110



బుధవారం అమలాపురం పట్టణంలోని షాదీఖానాలో ముస్లిం సోదరుల ఇఫ్తార్ విందులో మంత్రి విశ్వరూప్

# పవిత్ర రంజాన్ ఐక్యతకు నిదర్శనం

## మంత్రి విశ్వరూప్

**అమలాపురం, ఏప్రిల్ 19, (ప్రభాతవార్త):** పవిత్ర మైన రంజాన్ ఐక్యతకు నిదర్శనమని, అందరూ సోదరభావంతో ఐకమత్యంతో కలిసి మెలిసి ఉండా లని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణంలోని షాదీఖానాలో ముస్లిం సోదరుల ఇఫ్తార్ విందులో మంత్రి విశ్వరూప్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులంతా ఉపవాసం ఉండిఎంతోదీక్షతో ఉంటూ అల్లాని ప్రార్థిస్తూ ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా రంజాన్ పవిత్రతను ఆయనకొనియాడారు. ముస్లిం ప్రజల విశిష్టమైన ఈ మాసం ఎంతో పవిత్ర మైన దని అన్నారు. అమలాపురంలో ఎప్పుడూ విభేదాలు లేకుండా సోదరభావంతో ఉండటం జరుగుతోందని, ఒకరి కొకరు గౌరవించడం వారికలవాటుపడ్డదన్నారు. ముందుగా ముస్లింపెద్దలతో కలిసి ప్రార్థనలతో మంత్రి పాల్గొన్నారు. ఇందులో ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయెల్, మున్సిపల్ చైర్మన్ రెడ్డి నాగేంద్ర మణి, వక్ఫ్‌బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్, నాయకులు సంసాని బులినాని, మట్టపర్తి నాగేంద్ర, వంటెద్దు వెంకన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో మంత్రి చెల్లుబోయిన

**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 19, (ప్రభాతవార్త):** స్థానిక ఆర్ట్స్ కళాశాల రోడ్డు మంజీరా కన్వెన్షన్ హాల్‌లో ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు. ఏపి ప్రభుత్వం, జిల్లా మైనారిటీస్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, ఎంపి మార్గాని భరత్‌రామ్, రుడా చైర్‌పర్సన్ మేడపాటి షర్మిళారెడ్డి, రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, తదితరులు హాజరయ్యారు. అనంతరం మైనారిటీ వైఎస్సార్‌సిపి నేతలతో కలిసి అల్లాని ప్రార్థించారు. అనంతరం వారితో కలిసి ఇఫ్తార్ విందులో అంతా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా జెడ్పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే తలారి వెంకటరావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత,మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ కె.దినేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఒక్కరోజులోనే 10వేలు దాటిన కరోనా కేసులు

## మరో 27 మంది మృతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:** దేశంలో కరోనా కొత్తకేసులు మళ్లీ పదివేలు దాటి నమోదయ్యాయి. గడచిన రెండు రోజులుగా పదివేల లోపే నమోదయిన కొత్త కరోనాకేసులు గడచిన 24 గంటల్లో చూస్తే పది వేలకుపైబడి నమోదయినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ బులిటెన్ విడుదలచేసింది. గత 24గంటల్లో 10, 542 కొత్తకేసులు నమోదయ్యాయి. అలాగే 27 మంది చనిపోయారు. ముందురోజు 7633 మందికి నిర్ధారణ అయిన కేసులు ఇపుడు క్రమేపీ పెరుగుతున్నాయి. దీనితో క్రియాశీలకేసులు 63, 562కి పెరిగాయి. క్రియాశీలకేసులు మొత్తం బాధి తుల్లో 0.14శాతంగా ఉన్నట్లు ఆరోగ్యశాఖ వెల్లడిం చింది. ఇక 27 కొత్తమరణాలతో భారత్‌లో కరోనా మృతులు 5,31,190కి పెరిగాయి. ఇక జాతీయ స్థాయిలో మొత్తం 4.42,50,649 మంది కోలుకు న్నట్లు తేలింది. కరోనా రికవరీ రేటు 98.67శాతం ఉంటే మరణాలుకూడా 1.18శాతంగా ఉన్నాయి. రోజువారి పాజిటివిటీరేటు 4.39శాతంగాఉంది. వారం ప్రాతిపదికనచూస్తే 5.14శాతంగా నిలిచింది. ఇప్పటివరకూ 220.66 కోట్లడోసుల కరోనా టీకాలు వేసామని కేంద్రం ప్రకటించింది. అలాగే 92.46 కోట్లమందికి పరీక్షలు నిర్వహించామని, గత 24 గంటల్లోనే 2,40,014 మందికి పరీక్షలు నిర్వహిస్తే 10,542 మందికివైరస్ ఉన్నట్లు నిర్ధా రణ అయిందని వెల్లడించింది. కాగా కరోనా దేశంలోని పదిరాష్ట్రాల్లోనే ఎక్కువగా సోకుతు న్నది. మహారాష్ట్ర, ఢిల్లీ, కేరళ,హర్యానా, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో కొత్తకేసులు ఎక్కువగా ఉన్నట్లు తేలింది.

# చైనాను అధిగమిస్తున్న భారత్

≫ అగ్రస్థానంలో నిలవలేదు. కానీ తాజాగా 142.86 కోట్ల జనాభాను చేరుకోవడం ద్వారా భారత్ ఈ లిస్టులో అగ్రస్థానం సాధించింది. అదే సమయంలో 1960 తర్వాత చైనా జనాభాలో భారీగా పతనం చోటు చేసుకోవడం కూడా భారత్‌కు కలిసి వచ్చింది. చైనా మాజీ అధినేత మావో జెడాంగ్ వినాశకర వ్యవసాయ విధానాల కారణంగా ఆ దేశ జనాభాలో తొలిసారిగా భారీగా తగ్గుదల నమోదైంది. మరోవైపు చైనాలో జననాల రేటు పడిపోవడం, దాని శ్రామిక శక్తి వయస్సు తగ్గిపోవడం కూడా జనాభా క్షీణతకు కారణమైందని చెబుతున్నారు. దీంతో చైనాలో అనేక ప్రాంతాలు జననాల రేటును పెంచే ప్రణాళికలను కూడా ప్రకటించాయి. కానీ ఈ ప్రయత్నాలతో జనాభా పెరుగుదల మాత్రం చేయలేకపోయారు. మరోవైపు భారత్‌లో 2011 నుంచి జనాభా లెక్కలు గణించకపోవడంతో మన జనాభా ఎంత అనేది అధికారికంగా లెక్కించలేదు. వాస్తవానికి పదేళ్ల కోసారి చేసే జనగణనకు ఈసారి కరోనా కారణంగా అవాంతరాలు ఎదురయ్యాయి. కరోనా తగ్గినా ఇంకా జనాభా లెక్కల ప్రక్రియ ప్రారంభం కాలేదు. ఈ యేడాది మధ్యలో దాదాపు 3 మిలియన్ల మందితో చైనాను అధిగమించి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ అవతరిస్తుందని ఐక్యరాజ్యసమితి విడుదల చేసిన డేటా వెల్లడించింది. దీంతో భారత్ ఇకపై ప్రపంచంలో బలమైన శక్తితో పాటు జనాభాలోనూ టాప్‌లో నిలిచినట్లయింది. ఈ ఏడాదిమధ్యలోనే చైనాకంటే భారత్‌లో 2.9 మిలియన్ల జనాభా పెరుగుతారని అంచనావేసింది. చైనాలో ప్రస్తుతం 1.4257 బిలియన్ల జనాభా ఉంది. అదేసమయంలో భారత్ 1.4286 బిలియన్లకు ఈ ఏడాదిమధ్యస్తంలో చేరడంతద్వారా ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న దేశంగా మారుతుందని ఐక్యరాజ్యసమితి క్రటించింది. ఆసియా దేశాలు ప్రపంచ జనాభాలో మూడోవంతు జనాభాతో ఉన్నాయి. గడచిన 70 ఏళ్లుగా ఇదే స్థాయి కొనసాగుతోంది. చైనా జననాల రేటు ఇటీవలికాలంలో భారీగా తగ్గింది. గత1961తర్వాత మొట్టమొదటిసారి గత ఏడాది భారీగా తగ్గినట్లు ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. భారత్‌లో పదేళ్లకోసారి నిర్వహించాల్సిన జనాభా సర్వే కొవిడ్ కారణంగా రద్దుచేసారు.

ఆ తర్వాత 2022కి వాయిదాపడింది. ఇపుడు 2024లో జనాభా గణన నిర్వహించాలనినిర్ణయించారు. సమితి జనాభా అంచనాలవిభాగం చీఫ్ పాట్రిక్ గెర్లాడ్ మాట్లాడుతూ భారత్ ఈమధ్యస్తంలోనేచైనాను అధిగమిస్తుందని చెప్పారు. ఈ ఏడాది నవంబరునాటికి ప్రపంచ జనాభా 800 కోట్లకెఉ దాటుతుంది. అయితే ఈ వృద్ధి శరవేగంగా మాత్రం లేదని నిపుణులు అంచనావేస్తున్నారు. 1950నుంచి మందగమనంతోనే జనాభా వృద్ధి ఉందని వెల్లడి అయింది. భారత్, చైనాలు రెండూ కూడా వాటి జననాల రేటు పరంగా ఎంతో తక్కువగా ఉన్నాయి. వచ్చే ఏడాదికూడా జననాల రేటు క్షీణత వల్ల జనాభాపరంగా తక్కువ ఉంటుందని అంచనా. 2016లో అమలుచేసిన ఒకే కుటుంబం ఒకే సంతానం అన్న విధానానిన రద్దుచేసి ఇపుడు ఇద్దరుముగ్గురు పిల్లలున్నవారికి ప్రోత్సాహకాలు కూడాప్రకటిస్తోంది. జీవన వ్యయాలు పెరుగుతుండటంతో ఉద్యోగాల్లో మహిళలు అత్యధికశాతం పాల్గొంటున్నందున వారు పిన్నవయసులోనే సంతానానికి విముఖత చూపిస్తున్నారు.

భారత్‌లోకూడా ఇటీవలి దశాబ్దాల్లో జననాలు క్షీణించాయి. ప్రతి మహిళకు 5.7 జననాలున్న రేటు ఇపుడు 2.2జననాలకు క్షీణించింది. జనాభా పెరుగుదలకు, గర్భందాల్చేందుకు, సంతానోత్పత్తిని పెంచుకునేందుకు విముఖత చూపించడానికి ప్రధాన కారణం ఆర్థిక సమస్యలేనని ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. జనాభాలో చైనాను అధిగమించడం పెద్ద ఆందోళన చెందాల్సిన అంశంఏమీ కాదని సమితి ప్రతినిధులే చెపుతున్నారు. ఇదొక ప్రగతికి నిదర్శనమని, అభివృద్ధి,ప్రజల వ్యక్తిగత ఆకాంక్షలు, హక్కులు, వంటివాటికి నిదర్శనమని సమితి నివేదిక స్పష్టంచేస్తోంది.

# గాలిజనార్ధన్‌రెడ్డికి సుప్రీంలో చుక్కెదురు

**బెంగళూరు, ఏప్రిల్ 19:** కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్ధన్‌రెడ్డి సొంతంగా కల్యాణ రాజ్యప్రగతిపక్ష పార్టీని స్థాపించిన సంగతి తెలిసిందే. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఆయన పార్టీ పోటీచేస్తోంది. రోవైపు అక్రమ మైనింగ్‌కేసులో నిందితుడిగా ఉన్న ఆయన బెయిల్‌పై ఇపుడు బయటకు వచ్చారు. అయితే బళ్లారికి వెళ్లకూడదనే బెయిల్‌షరతు ఆయనకు ఉంది. ఈనేపథ్యంలో బెయిల్ షరతులను సడలించాలంటూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనను బళ్లారికి వెళ్లేందుకు అనుమతించాలని సుప్రీంను ఆయన కోరారు. ఈ పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు బెయిల్ నిబంధనలను సడలించడం కుదరదని స్పష్టంచేసింది. అక్రమ మైనింగ్‌కేసులో జనార్ధన్‌రెడ్డితోపాటు మరో తొమ్మిదిమందిపై సిబిఐ కేసులు నమోదుచేసింది. 2011 సెప్టెంబరులో ఆయన్ను సిబిఐ అరెస్టుచేసింది. తర్వాత జైలుజీవితం గడిపిన జనార్ధన్‌రెడ్డి బెయిల్‌పై విడుదలయ్యారు.

## వారం - వర్జ్యం

20-4-2023 గురువారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తె అశ్వని

అమావాస్య ఉ.09-37; అశ్వని రా.11-21

వర్జ్యం రా.07-25 ల 08-59

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** విద్యార్థులకు అధిక శ్రమ. ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** గృహ సౌఖ్యం. ఆరోగ్య సమస్య లుంటాయి. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**మిథునం:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. వృత్తి వ్యాపారులకు సామాన్యం.

**కర్కాటకం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**సింహం:** ఆర్థిక ఇబ్బందులను అధికమిస్తారు.బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**కన్య:** మానసిక ప్రశాంతత లభిస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**తుల:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం.

**వృశ్చికం:** ఉద్యోగులకు పనివత్తిడి వుంటుంది. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**ధనుస్సు:** విలువైన వస్త్రాభరణాలు కొనుగోలు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మకరం:** రుణాలు తీర్చి మానసిక ప్రశాంతత పొందుతారు. చర్చలు ఫలిస్తాయి.

**కుంభం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మీనం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. మానసిక సంఘర్షణకు లోనవుతారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# శ్రీవారి దర్శనం, సేవా టిక్కెట్ల క్యాలెండర్ విడుదల



**తిరుమల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశ విదేశాల్లోని భక్తుల సౌలభ్యంకోసం తిరుమల తిరుపతి దేవస్థానం ఆపదమొక్కులవాడు... అనాధ రక్షకుడు వేంకటేశ్వరస్వామి దర్శనార్థం ఆన్‌లైన్‌లో విడుదల చేసే ఆర్జితసేవలు, లక్కీడిప్, అంగప్రదక్షణ, వర్చువల్‌సేవ,ప్రత్యేక దర్శనాలు కోటా క్యాలండర్‌ను విడుదల చేసింది. ఇది వరకు టిటిడి జారీచేస్తున్న ఈ దర్శనాల టిక్కెట్లు, టోకెన్ల కోసం భక్తులు ఎదురుచూసేవారు. అంతేగాక ఈ తేదీలు తెలియక తికమకపడి టిక్కెట్లు అందుకోని పరిస్థితి వచ్చేది. ఈసారి అందుకు భిన్నంగా టిటిడి విడుదల చేసే దర్శనాల టిక్కెట్లు, టోకెన్లు తేదీలు భక్తులకు అర్థమయ్యేలా క్యాలండర్ విడుదలైంది. ఆర్జితసేవలకు సంబంధించి రానున్న జులైనెల కోటా టిక్కెట్లను ఆన్‌లైన్‌లో గురువారం 20వతేదీ ఉదయం 10గంటలకు టిటిడి విడుదల చేస్తుంది. ఈ సేవా టిక్కెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం ఈనెల 22వతేదీ ఉదయం 10గంటల వరకు ఆన్‌లైన్‌లో భక్తులు నమోదు చేసుకునే సదుపాయం కలుగుతుంది అదేరోజు మధ్యాహ్నం 12గంటలకు లక్కీడిప్‌లో టిక్కెట్లు విడుదలవుతాయి. ఈ టిక్కెట్లు పొందిన భక్తులు నగదు చెల్లించి ఖరారుచేసుకోవాలి.

అలాగే రోజువారీగా జులైనెలకు సంబం ధించి కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవా టిక్కెట్లు కోటాను 20వతేదీ ఉదయం 11.30గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.

**శ్రీవాణి బ్రేక్ ఆన్‌లైన్ కోటా:** శ్రీవాణి ట్రస్ట్‌క్రింద విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించి జులైనెల కోటాను 20వతేదీ గురువారం మధ్యాహ్నం 3 గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుంది.

## నేటి నుంచి ఆన్‌లైన్‌లో జులై నెల సేవా టిక్కెట్లు

### వరుసగా భక్తులకు దర్శన టిక్కెట్ల బుకింగ్‌కు అవకాశం

**21న అంగప్రదక్షణ టోకెన్లు:** ఏడుకొండల వెంకన్నను భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా వేకువజామున 2.30గంటలకు తడిబట్టలతో పవిత్రంగా భక్తితో అంగప్రదక్షణ చేస్తారు. జులైనెలకు సంబంధించి ఈ ఉచిత టోకెన్లను ఏప్రిల్ 21న శుక్రవారం ఉదయం 10గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

**వృద్ధులు,దివ్యాంగుల దర్శనం కోటా:** ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో అన్ని దర్శనాల క్యూలైన్లను ఆపివేసి ప్రత్యేకంగా ఎలాంటి ఒత్తిడి లేకుండా టిటిడి అమలుచేస్తున్న ప్రత్యేక దర్శనాల కోటాలో వృద్ధులు, దివ్యాంగుల దర్శన టోకెన్లను మేనెలకు సంబంధించి 21న శుక్రవారం మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేస్తున్నారు.

**24న వర్చువల్ సేవా టిక్కెట్లు:** వర్చువల్ సేవలు, వాటి దర్శనస్లాట్లకు సంబంధించి మేనెల కోటాను ఈనెల 24వతేదీ ఉదయం 10గంటలకు, జూన్‌నెల కోటాను 24వతేదీ మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేస్తారు.

**25న రూ.300 ఎస్ఇడి టిక్కెట్లు:** దేశంలోని అనేక ప్రాంతాలనుంచి అధికశాతంమంది భక్తులు బుక్‌చేసుకునే ప్రత్యేక ప్రవేశ దర్శనాలు (ఎస్ఇడి)కోటాను 25వతేదీ మంగళవారం ఉదయం 10గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుంది. ఈ కోటాను వేసవిసెలవుల దృష్ట్యా టిక్కెట్లు కుదించే అవకాశం ఉంది. ప్రస్తుతం రోజుకు 25వేల వరకు టిక్కెట్లు జారీచేస్తారు.

**గదులకోసం 26,27న బుకింగ్:** తిరుమలకు వచ్చేభక్తులు ముందుగానే తమ వసతికి సంబంధించి ఆన్‌లైన్‌లో అడ్వాన్స్ బుకింగ్ క్రింద గదులు బుక్‌చేసుకునే సదూపాయం ఉంది. మే నెలకు సంబంధించి తిరుమలలో గదుల కోటాను 26వతేదీ బుధవారం ఉదయం 10గంట లకు, తిరుపతిలో గదుల కోటకు 27వతేదీ గురు వారం ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లోవిడుదల చేస్తారు. గోవిందుని భక్తులు ఈ సమాచారం తెలుసుకుని తమ దర్శనాలు, వసతి సౌకర్యం ముందుగానే బుక్‌చేసుకుని రావాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.



కమర్షియల్ ప్రయోగానికి

# అంతా రెడీ

## 22న నింగికి ఎగరనున్న పిఎస్ఎల్‌వి సి-55 రాకెట్

## సిరీస్‌లో ఇది 57వ ప్రయోగం

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** అంతరిక్ష ప్రయోగాలలో భారత శాస్త్రవేత్తలకు పలుమార్లు గఘన కీర్తి సాధించిపెట్టిన పిఎస్ఎల్‌వి రాకెట్ మరోసారి గగనతలానికి గురిపెట్టి ఉంది. ఈ నెల 22న మధ్యాహ్నం 2.19 గంటలకు పిఎస్ఎల్‌వి సి-55 పేరుతో శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ప్రయోగించనున్నారు. సింగపూర్‌కు చెందిన టెల్ ఇఓఎస్-02 ఉపగ్రహాన్ని ఈ రాకెట్ అంతరిక్షానికి మోసుకెళ్లనుంది. ఇందుకు సంబంధించి సింగపూర్ దేశ శాస్త్రవేత్తలు గత కొన్నిరోజులుగా షార్‌లోనే ఉండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. ఈ సారి రాకెట్ నిర్మాణ దశలను కొత్త అనుసంధాన భవనంలో సిద్ధం చేసిన కారణంగా ప్రయోగానికి కొంత సమయం తీసుకున్నారు. ఈ కారణం చేత ఈ రాకెట్‌ను సరికొత్త ప్రయోగంగా ఇస్రో అభివర్ణిస్తోంది. ఇక నుంచి వడివడిగా పిఎస్ఎల్‌వి రాకెట్లను ప్రయోగించడానికి మార్గం చూపించే ఈ రాకెట్ ప్రయోగ విజయం కోసం శాస్త్రవేత్తలు తుది ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే రెండుచోట్ల అనుసంధానం పనులు పూర్తి చేసుకున్న పిఎస్ఎల్‌వి రాకెట్ ఉపగ్రహం కాకుండా ప్రయోగ సమయంలో 321 టన్నుల బరువు కలిగి ఉంది. 44.4 మీటర్ల పొడవుతో నాలుగు దశలతో దీన్ని నిర్మించారు. పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో ఇది 57వ ప్రయోగం. వరుస విజయాలతో స్వదేశీ, విదేశీ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టడం ద్వారా పిఎస్ఎల్‌విలు ఇప్పటికే మనకు వాణిజ్య లాభాలు తెచ్చిపెట్టి ఉన్నాయి. ఆ కోవలో పిఎస్ఎల్‌వి సి-55 కూడా చేరుతుందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. అన్నీ అనుకూలిస్తే శుక్రవారం నుంచి షార్‌లో కౌంట్‌డౌన్ ప్రారంభించనున్నారు. శనివారం మిట్టమధ్యాహ్నం ప్రయోగం జరగనుంది. సందర్శకులను కూడా అనుమతిస్తున్నారు. షార్‌లోని విజిటర్స్ గ్యాలరీ నుంచి ఈ రాకెట్ ప్రయోగాన్ని వేలమంది వీక్షించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆధ్వర్యంలో ఈ రాకెట్ ప్రయోగం జరగనుండగా షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్‌తో పాటు సీనియర్ శాస్త్రవేత్తలు, వివిధ ఇస్రో కేంద్రాల డైరెక్టర్లు షార్‌కు ఒక్కొక్కరుగా చేరుకుంటున్నారు.



భక్తుల లగేజీల అందజేతకు

## మరిన్ని కేంద్రాలు

**తిరుమల,ఏప్రిల్ 19ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు కాలినడకన వస్తున్న భక్తుల లగేజీని స్వీకరించి ఆ లగేజీని భద్రపరిచే సామర్థ్యం పెంచేందుకు యాంత్రీకరణ చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. తిరిగి భక్తులకు లగేజీలను అప్పగించేందుకు మరిన్ని డెలివరీ కేంద్రాల సంఖ్యను పెంచేందుకు యోచిస్తున్నారు. కాలినడక మార్గం భక్తుల లగేజీ స్వీకరణ, తిరిగి అందజేయడం పారదర్శకంగా ఉండేలా చూసేందుకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధికారులతో సమీక్షించారు. అలిపిరి నడకమార్గం,శ్రీవారిమెట్టుమార్గం ద్వారా నడిచి వచ్చే భక్తుల లగేజీని మరింత సులభంగా తిరుమలలో అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఇఒ ఆదేశించారు. ప్రస్తుతం కంప్యూటర్ అప్లికేషన్‌తో ప్రయోగాత్మకంగా పనిచేస్తున్న కేకెసి, సుపథం కేంద్రాల వద్ద రోజువారీ లగేజీ డెలివరీల సంఖ్య పెంచేందుకు భక్తుల నుంచి అభిప్రాయాలు తీసుకోవాలన్నారు. లగేజీ డెలివరీ కేంద్రాల్లో అవసరమైనన్ని ట్రాలీలు ఏర్పాటుచేయాలని, సివిల్ పనులు పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఇఒ ఆదేశించారు.

# ఇక కొండపై రాగి, స్టీల్ మంచినీళ్ల సీసాలు!

### భక్తులకు అందుబాటు ధరల్లో టిటిడి విక్రయం




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ మంచినీటి సీసాలను పూర్తిగా మూడేళ్లుగా నిషేధించిన తిరుమల తిరుపతి దేవస్థానం ఇప్పుడు వాటిస్థానంలో రాగి,స్టీల్ మంచి నీటి సీసాలను భక్తులకు అందుబాటులోకి తీసుకు వచ్చింది. ఈ సీసాలను భక్తులకు మరింత సులభంగా విక్రయించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. భక్తుల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, సూచనల మేరకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధికారులతో లోతుగా సమీక్షించి తిరుమలకు చేరుకున్న వారికి తాగునీటికి ఇబ్బంది లేకుండా సౌలభ్యంగా నీటిసీసాలను విక్రయిస్తే,పలుచోట్ల ఉన్న శుద్ధిచేయబడిన స్వచ్ఛమైన జలప్రసాదిని నీటిని భక్తులు పట్టుకుని సేవించేందుకు వీలుకలుగుతుంది. ప్లాస్టిక్‌నీటి సీసాలను పూర్తిగా నిషేధించిన టిటిడి వాటి స్థానంలో భక్తులకు గాజుసీసా నీటిని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ నీటిసీసాల ధర అమాంతంగా 60రూపాయల వరకు విక్రయిస్తుండటం, నీటిని సేవించిన తరువాత ఖాళీబాటిల్‌ను ఏ దుకాణంలో అయినా వెనక్కు ఇస్తే 30 రూపాయలు తిరిగి భక్తులకు ఇస్తున్నారు. ప్రమాదవశాత్తు గాజుసీసా భక్తులచేతిలోనుంచి జారిక్రిందపడితే 30రూపాయలు నష్టపోవాల్సి ందే.

ఇన్ని సమస్యలతో కొండకు చేరుకున్న పెద్ద సంఖ్యలో సామాన్యభక్తులు గాజుసీసా నీటిని కొనుగోలుచేసేందుకు వెనుకడుగు వేస్తున్నారు. తిరుమలకు రోజువారీగా లక్షమందివరకు భక్తులు వస్తున్నారు. భక్తుల అవసరాలకు తగ్గట్లు దుకాణాలు, హోటళ్ళు, ఫాస్టుపుడ్ కేంద్రాలు, టీదుకాణాలు, ఇతరత్రా దుకాణాల్లో మంచినీటి గాజు సీసాల విక్రయాలు ఉన్నాయి. లక్షవరకు మంచినీటి గాజుసీసాలు తిరుమలకు సరఫరా అవుతోంది. అయితే హోటళ్లు,ఫాస్ట్‌పుడ్ కేంద్రాల్లో భోజనం చేయడానికి వస్తున్న భక్తులు,యాత్రికులు మాత్రమే గాజునీటి సీసాలపై ఆధారపడుతున్నారు. మిగిలిన సామాన్యభక్తులు తమ వెంట తెచ్చుకుంటున్న స్టీల్, ప్లాస్టిక్ రహిత మంచినీటి సీసాల్లో జలప్రసాదిని నీటిని పట్టుకుని సేవిస్తున్నారు. ఈ నేపథ్యంలో భక్తులకు సరసమైన ధరలకు రాగి, స్టీల్ మంచినీటి సీసాలు టిటిడినే విక్రయించేందుకు ముందుకు వచ్చింది.

వీటి ధరలు కూడా సామాన్యులకు అందుబాటులోనే ఉన్నాయి. రాగినీటిసీసాలు ధర 450 రూపాయలుగా, స్టీల్ సీసాలను 200 రూపాయలకు విక్రయిస్తున్నారు. తొలిదశలో తిరుమలలోని పద్మావతి విచారణ కార్యాలయం వద్ద ఈ సీసాలు అందుబాటులో ఉన్నాయి. భక్తుల నుంచి వచ్చే స్పందనబట్టి మిగిలిన అన్ని గదుల విచారణ కార్యాలయాలు, విశ్రాంతి గృహాల వద్ద అందుబాటులో ఉంచాలని ఆలోచన. ఈ నేపథ్యంలో తిరుమలలో భక్తులకు సౌకర్యంగా స్వచ్ఛమైన పరిశుభ్ర తాగునీటిని జలప్రసాదిని పై అధికశాతం భక్తులు ఆధారపడుతున్న వారి సంఖ్య పెరిగిందని టిటిడి వర్గాల సమాచారం. రానున్న వేసవి సెలవుల్లో మరింత మంది భక్తులు జలప్రసాదిని నీటి వినియోగం పెరిగే అవకాశం ఉంది.

# మూలపేటలో ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

### ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు ఛైర్మన్ కాయల వెంకటరెడ్డి



**సంతబొమ్మాళి/కోటబొమ్మాళి, ఏప్రిల్ 19 ప్రభాత వార్త:** ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డికి మూలపేట హెలిప్యాడ్ వద్ద ఘనస్వాగతం లభించింది. జిల్లా పర్యటనలోభాగంగా సంతబొమ్మాళి మండలం మూలపేట గ్రామంలో నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ పోర్టు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యమంత్రి బుధవారం విచ్చేశారు. ఈ సందర్భంగా మూలపేటకు విచ్చేసిన ముఖ్యమంత్రికి రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పుష్ప గుచ్చాలు అందించి ఘన స్వాగతంపలికారు. అనంతరం ముఖ్యమంత్రి గ్రీన్ ఫీల్డ్ పోర్టుకు భూమిపూజ చేసి గంగమ్మతల్లికి చీర సారె సమర్పించారు. అలాగే పోర్టు ఫైలాన్ ఆవిష్కరించి మూలపేట వద్దకు చేరుకున్న మండల ప్రజాప్రతినిధులు, ఎంపీపీ మేరుగు రాజేశ్వరి, జెడ్పీటిసి వసంతరెడ్డి, వైస్ ఎంపీపీ ప్రతినిధి, ఎంపీటీసీ నక్క భీమారావు, సర్పంచ్ జీరు బాబూరావు, భూములిచ్చి త్యాగాలు చేసిన మూలపేట యువతతో సీఎం కొంత సమయం ముచ్చటించారు. స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాం, రాష్ట్ర రెవెన్యూ శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు, రాష్ట్ర పశుసంవర్ధక శాఖమంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి బాబూరావు, రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి మరియు శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్, ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు ఛైర్మన్ కాయల వెంకటరెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పిరియా విజయ, శాసన మండలి దువ్వాడ శ్రీనివాస్, వరుదు కల్యాణి, శాసనసభ్యులు గొర్లె కిరణ్ కుమార్, రెడ్డి శాంతి, రాష్ట్ర కళింగ కార్పోరేషన్ ఛైర్మన్ పేరాడ తిలక్, మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, పిరియా సాయిరాజ్, కిల్లి రామ్మోహన్‌రావు, జిల్లా కలెక్టర్ శ్రీకేష్‌లాఠకర్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆర్‌పి రాధిక, సంయుక్త కలెక్టర్ ఎం.నవీన్, టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపితోనే బిసిలకు సామాజిక న్యాయం

### వైఎస్సార్సీలో కబ్జా తప్ప అభివృద్ధి శూన్యం

### రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం

### బిసిలతో ముఖాముఖిలో నారా లోకేష్



బిసిల ముఖాముఖీలో మాట్లాడుతున్న నారా లోకేష్

**ఆస్పరి,ఏప్రిల్ 19,ప్రభాతవార్త:** నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీతోనే బిసిలకు సామాజిక న్యాయం జరిగిందని టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. బుధవారం యువగళం పాదయాత్రలో భాగంగా 75వ రోజు ఆస్పరి మండలం వలగొండ క్రాస్ నుంచి పుప్పాలదొడ్డి,కైరిప్పుల, కారుమంచి మీదుగా ములుగుందం వరకు 14కి.మీలు నడిచారు. ఇప్పటివరకు 974కి.మీలు పూర్తి చేసుకున్నారు. ఆలూరు టిడిపి ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ,టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, మాజీ మంత్రి అఖీలప్రియ, రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం మల్లికార్జున, టిడిపి మాజీ సభ్యులు వీరభద్రగౌడ్,వైకుంఠం శివప్రసాద్, వ్యాపారవేత్త వైకుంఠం జ్యోతి,మాజీ జడ్‌పిటిసి బుజ్జమ్మ,మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు, లోకేష్‌తో కలిసినడిచారు. ప్రజలను ఆప్యాయతతో పలకరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ యాత్ర ముందుకు సాగింది. కారుమంచి గ్రామ సమీపంలో జరిగిన బిసి సామాజిక వర్గం ప్రతినిధులతో ఏర్పాటు చేసిన బిసిల ముఖాముఖీలో నారా లోకేష్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం బిసిలకు తీవ్ర అన్యాయం చేసిందని,బిసిల శ్రేయస్సు టిడిపితోనే సాధ్యమన్నారు. వైసిపి ప్రభుత్వంలో బిసిలపై దాడులు,అక్రమ కేసులు పెరిగాయన్నారు. స్థానిక సంస్థల్లో బిసిలకు 34శాతం రిజర్వేషన్లను తెలుగుదేశం ప్రభుత్వం కల్పిస్తే వైకాపా ప్రభుత్వం 10శాతానికి కోత పెట్టి 16,500మంది బిసిలకు పదవులు దక్కకుండ చేశారని ఆరోపించారు. బిసి కార్పొరేషన్ ఏర్పాటు చేసి చిల్లిగవ్వ డబ్బులు కూడా ఇవ్వలేదన్నారు. బిసిలకు ఎవరి పాలనలో న్యాయం జరిగిందో వైఎస్సార్సీ నాయకులు బహిరంగ చర్చకు సిద్ధమేనా అని సవాల్ విసిరారు. నియోజకవర్గంలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని, అనేక గ్రామాల్లో తాగునీటి సమస్య వేధిస్తుందని ఇలా ఎన్నో సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోవడం లేదని ఆరోపించారు. బోయలను ఎస్‌టిలలో కలపడానికి సత్యపాల్ కమిటీ సిఫారసు మేరకు టిడిపి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపడం జరిగిందని కేంద్రం అడిగిన ప్రశ్నలకు జగన్ ప్రభుత్వం సమాధానం చెప్పకుండ ఆ ప్రక్రియను మళ్లీ మొదలు పెట్టిందని ఆరోపించారు. ఇటినా ప్లాంటేషన్ కంపెనీ భూములపై చాలెంజ్ చేశా..ప్రభుత్వ ధర చెల్లిస్తే భూములు రైతులకు రాసిస్తా అని బెంజ్ మంత్రి అన్నారు ఆ డబ్బులు మేము చెల్లిస్తాం అని చెప్పా ఆ భూములు రైతుల పేరిట రాయడానికి బెంజ్ మంత్రి సిద్ధమేనా అన్నారు. నియోజకవర్గంలో కర్ణాటక మద్యం లెక్కలు, పేకాట, ఇసుక, మైనింగ్ లెక్కలు తెలియాల్సి ఉందని,టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే లెక్కలు తేలుస్తామన్నారు. దమాషా లెక్కల ప్రకారం బిసి సంక్షేమానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# రైలు కింద పడి దంపతులు ఆత్మహత్య

### అప్పుల బాధ తాళలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం

### కనుమలోపల్లెలో ఘటన



**కడప క్రైం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** వివాహమైన ఏడాదికే ఓ జంట రైలు కింద ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కడప జిల్లాలోని భాకరాపేట సమీపంలోని కనుమలోపల్లె వద్ద మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. ఈ ఘటనలో మృతురాలు 8 నెలల గర్భవతికూడా. విషాదకరమైన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. చెన్నూరు మండలం రామనపల్లెకు చెందిన సాయికుమార్ రెడ్డి(29), హేమామాలిని (28) లకు ఏడాది క్రితం వివాహమైంది. వీరిరువురు కడప నగరం విజయదుర్గా కాలనీలో ఓ ఇంట్లో అద్దెకు తీసుకొని నివాసం ఉంటున్నారు. సాయికుమార్ ఈకాం వాటర్ డిస్ట్రిబ్యూటర్‌గా పని చేస్తూ జీవించేవాడు. హేమామాలిని మరియాపురంలోని ఓ రియల్ ఎస్టేట్ సంస్థలోపనిచేస్తోంది. అయితే కొంతకాలంగా భార్యభర్తలు ఆర్థిక సమస్యలతో సతమవుతున్నారు. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెంది భార్యభర్తలు ఇరువురు మంగళవారం రాత్రి కడప శివార్లలోని కనుమలోపల్లె సమీపంలో రైలు కింద ఆత్మహత్య చేసుకున్నారు. బుధవారం ఉదయం రైల్వే పోలీసులకు సమాచారం అందడంతో రైల్వే ఎస్సై రారాజు ఘటనా స్థలానికి చేరుకొని చెల్లా చెదురుగా పడిన మృతదేహాలను పరిశీలించి శవ పరీక్ష నిమిత్తం రిమ్స్‌కు తరలించి వారి బంధువులకు సమాచారం అందించారు. దంపతులు ఆర్థిక సమస్యలతోనా లేక వేరే కారణాలున్నాయా అని రైల్వే పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రారాజు తెలిపారు.

# ఐఐటిలతో భారతదేశానికి మహోజ్వల భవిష్యత్తు

### కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి : చౌహాన్



తిరుపతి ఐఐటిలో పర్యటించిన కేంద్రమంత్రిని సత్కరిస్తున్న ప్రతినిధులు

**శ్రీకాళహస్తి/శ్రీకాళహస్తి రూరల్,ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** భారతదేశ మహోజ్వల భవిష్యత్తుకు ఐఐటిలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనాఉందని కేంద్ర కమ్యూనికేషన్ శాఖామాత్యులు దేవసిన్హ చౌహాన్ అన్నారు. బుధవారం ఏర్పేడులోని తిరుపతి ఐఐటిను పర్యటించారు. కేంద్రమంత్రికి బిజెపి నాయకుడు కోలా ఆనంద్‌కుమార్ సారధ్యంలో ఘన స్వాగతం పలికారు.నిర్మాణం దాదాపు పూర్తి కావస్తున్న సందర్భంగా కేంద్ర మంత్రి విస్తృతంగా పర్యటించారు. ఏర్పాట్లు,విద్యార్థులకు సదుపాయాల్ని కల్పించారు.ఇక్కడ విద్యార్థులతో మమేకమయ్యారు. ఇప్పటి వరకు అందించిన సదుపాయాలు ఇంకా కావాల్సిన సదుపాయాల గురించి విద్యార్థులతో చర్చించారు. ఇక్కడ డైరెక్టర్ సత్యనారాయణను మంత్రి పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. తిరుపతి పేరుతో మంజూరుఅయిన ఐఐటిని ఏర్పేడులో అన్ని సదుపాయాలు వాతావరణం బాగుండటంతో ఏర్పాటు చేసారన్నారని మంత్రి చౌహాన్‌కు డైరెక్టర్ సత్యనారాయణ వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశంలోని అన్ని కేంద్ర విద్యాసంస్థలను ఆధునాతనంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. విద్యార్థులను అంతర్జాతీయ ప్రమాణాలతో తయారుచేసి, మేక్‌ఇన ఇండియాలో భాగంగా స్వదేశీకరణతో భారత దేశమును అగ్రగామిగా నిలపాలనే ఉద్దేశ్యంతో కేంద్ర విద్యాసంస్థలను అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటుందని మంత్రి వివరించారు. ఈనేపధ్యంలోనే నేడు ఐఐటిని సందర్శించుటకు ప్రధాని ఆదేశాలతో వచ్చానని మంత్రి చౌహాన్ వివరించారు. తిరుపతి ఐఐటి దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుటకు అవసరమైన అన్ని సదుపాయాల్ని కల్పించుటకు ప్రభుత్వం సిద్ధంగాఉందని అయితే ఇక్కడ మౌలిక సదుపాయాలకు సంబంధించి తమ దృష్టికి తీసుకురావాలని సహాయం అందించుటకు సిద్ధంగా ఉందని వివరించారు. ఏర్పేడులోని ఐఐటి విద్యాసంస్థను ఆకస్మికంగా బుధవారం తనిఖీ చేసిన కేంద్ర కకమ్యూనికేషన్ మంత్రి చౌహాన్ బిజెపి నాయకుడు కోలా ఆనంద్ కుమార్, డైరెక్టర్ సత్యనారాయణ రాగా బాలుర బ్లాకులు,బాలికలవసతిగృహాలు, క్లాసురూంలు, లాబ్స్,గ్రంధాలయాలు, ఆటస్థలం ప్రతిఅంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మంత్రితోపాటు రాష్ట్ర మీడియా, నియోజకవర్గ ఇన్‌చార్జి కోలా ఆనంద్ కుమార్, రాష్ట్ర పార్టీనేతలు భానుప్రకాష్‌రెడ్డి, నాగోతు రమేష్‌నాయుడు,సామంచి శ్రీనివాసులు, ఎస్మునిసుబ్రమణ్యం, మేళగారంసుబ్రమణ్యం రెడ్డి, కూనాటి నాగరాజు,వేదాం కృష్ణయ్య,బొబ్బిలి రెడ్డి,వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్‌పోర్ట్ శంకుస్థాపనకు చురుకుగా ఏర్పాట్లు

### విద్యా మంత్రి బొత్స సత్యనారాయణ



**విజయనగరం, ఏప్రిల్ 19 (ప్రభాత వార్త) :** మే నెల 3వ తేదీన భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని, అందుకు అవసరమైన ఏర్పాట్లను వెంటనే చేపట్టాలని రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ అధికారులకు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం మంత్రి బొత్స పరిశ్రమలు, మౌలిక వసతుల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలెవన్, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు, శాసన సభ్యులు బడ్డుకొండ అప్పలనాయుడు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ దీపికా పాటిల్‌తో కలసి ఏర్పాట్లపై సమీక్షించారు. ఎయిర్‌పోర్ట్‌తో పాటు చింతపల్లి వద్ద ఫ్లోటింగ్ జట్టికు కూడా శంకుస్థాపన చేస్తారని తెలిపారు. శంకుస్థాపన అనంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడతారని, అందుకు అనువైన వేదికను రెండు రోజుల్లో గుర్తించాలని జిల్లా పరిషత్ చైర్మన్‌కు, శాసన సభ్యులకు సూచించారు. శంకు స్థాపనకు అవసరమగు శిలాఫలకం ఏర్పాటుకు, వాహనాల పార్కింగ్‌కు అనువైన స్థలాన్ని గుర్తించి ఏర్పాట్లను గావించాలన్నారు. విఐపిల వాహనాలకు, అధికారులకు, సాధారణ ప్రజలకు బహిరంగ సమావేశానికి వేర్వేరు రూట్లు ఉండే స్థలాన్ని గుర్తించాలన్నారు. వాహనాలకు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ నియంత్రణలో ఉండేలా చూడాలని, బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఎస్పీకు సూచించారు. శంకుస్థాపన జరిగే నాటికి ఆర్ అండ్ ఆర్‌లో ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని జెసి మయూర్ అశోక్‌కు సూచించారు.

అందరికీ గృహాలు, అన్ని సౌకర్యాలతో ఉండేలా చూడాలని ఆర్‌డిఓ సూర్యకళకు ఆదేశించారు. అనంతరం మీడియా పాయింట్ వద్ద మంత్రి మీడియాతో మాట్లాడుతూ జూన్ నెలలో సాలూరులో గిరిజన విశ్వవిద్యాలయానికి కూడా శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జి.ఎం.ఆర్.ప్రతినిధులు, ఆర్ అండ్ బి ఎస్ఈ విజయశ్రీ, పంచాయతీ రాజ్ ఎస్ఈ గుప్తా, ఈఈలు, భోగాపురం తహశీల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఈ ప్రపంచాన్ని సరిదిద్దాలని కృషి చేయడాన్ని మించిన మూర్ఖత్వం మరొకటి ఉండదు.

-మోలియర్

# బాలకార్మిక వ్యవస్థకు మూలం పేదరికమే!

సూదిపోయిందని సోదికిపోతే ఉన్న సంగతంతా బయటకు వచ్చినట్లు ఉంది మొన్న కరోనా రక్కసి విజృంభించిన సమయంలో సమాజంలో జరుగుతున్న లొసుగులు, అక్రమాలు, పాలకుల వైఫల్యాలు, వైద్యఆరోగ్యవ్యవస్థ ఎంతటి పతనావస్థలో ఉందో వీటన్నింటికంటే మించి బాలకార్మిక వ్యవస్థఎంత వేళ్లూనుకపోయిందో వెలుగుచూసింది. బాలకార్మిక వ్యవస్థను చాలావరకు నిర్మూలించామని గొప్పలు చెప్పుకునే పెద్దలు ఒకరుకాదు, ఇద్దరు కాదు ఆనాడు దేశవ్యాప్తంగా లక్షలసంఖ్యలో బాలకార్మికులు వెట్టిచాకిరిలో మగ్గుతున్న విషయం బయటపడింది. వారిని వారి వారి స్వగ్రామాలకు పంపడం ప్రభుత్వాలకు తలకుమించిన భారంగా తయారైంది. ఏదిఏమైనా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన విషయంలో పాలకులు మాటనిలబెట్టుకోలేక పోతున్నారనేది కరోనా కాలంలో మరొకసారి రుజువు అయింది. చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు. అవేమీ ఆశించిన ప్రయోజనాలు చేకూర్చడం లేదు. ఇందుకు ప్రధానకారణం అమలులో చిత్తశుద్ధి లేకపోవడమే అనేదివాస్తవం. చట్టాలు చేసేటప్పుడు నిబంధనలు విధించేటప్పుడు ఉన్న శ్రద్ధ ఆచరణకు వచ్చేసరికి ఉండటం లేదు. ఇప్పటి ప్రభుత్వాలే కాదు ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నా ఇదే తంతు జరుగుతున్నది. ఫలితంగా ఆటపాటలు, చదువుసంధ్యలతో ఆనందంగా గడపాల్సిన కోట్లాది మంది బాలల జీవితాలు కళ్లముందే బుగ్గిపాలవుతున్నాయి. పాలకుల మాటలు, చట్టాలు నీటిమూటలవుతున్నాయి. పాత చట్టాలకు మరింత పదును పెట్టి కొత్త చట్టాలు తీసుకువచ్చామని ఎన్నిసార్లు నేతలు ప్రకటించుకుంటున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఏదోఒక మార్గం ద్వారా ఏదోఒక రూపంలో ఈ వ్యవస్థ కొనసాగుతూనే ఉన్నది. కరోనా సమయంలో హోటళ్లు, వ్యాపారసంస్థలు, పరిశ్రమలు లాక్‌డౌన్ కారణంగా మూతపడడంతో పెద్ద ఎత్తున కార్మికులతోపాటు బాలకార్మికులు బయటకు వచ్చారు. సొంత గ్రామాలకు వెళ్లి తల్లిదండ్రులను కలుసుకునేందుకు వారు పడిన ఆరాటం ఆనాడు అంతా ఇంతా కాదు. తిరిగి లాక్‌డౌన్ సడలించిన తర్వాత కరోనా శాంతించిన పిదప ఆ పసిపిల్లలు పనిచేస్తున్న సంస్థలలో పనులు ప్రారంభంకావడంతో వారి స్వగ్రామాల నుంచి వారిని మళ్లీ తీసుకువచ్చారు. మళ్లీ ఈ వ్యవస్థ యధాతథంగా కొనసాగడమేకాదు పాఠశాలలు నెలలతరబడి మూతపడడంతో బడులకు వెళ్లే లక్షలాది మంది చిన్నారులు పనుల బాట పట్టారు. దీంతో వ్యవస్థ అంతకుముందు కంటే పెరిగిందనే చెప్పొచ్చు. ఎన్ని చట్టాలు తీసుకువచ్చినా, ఎంత మంది అధికారులను నియమించినా దీన్ని నిరోధించలేక పోతున్నారు. అన్నింటికంటే ప్రధానంగా ఈ కూపం నుంచి బయటకు వచ్చిన బాలకార్మికులకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయడంలో పాలకులు విఫలమవుతున్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ వాస్తవాలను పరిగణనలోకి తీసుకొని నిర్దిష్ట చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. చాలా మంది అధికారులకు ఈవాస్తవం తెలిసినా పాలకుల వద్ద మన్ననలు పొందేందుకు కాగితాల మీద ఏదో రాసుకొని కాలం గడుపుతూ నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి అప్పటిప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నుంచి నేటి ప్రధాని నరేంద్రమోడీ వరకు రాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణ, అబ్దుల్ కలామ్ తదితర పెద్దలెందరో బాలల పట్ల అత్యంత ప్రేమాభిమానాలు చూపినవారే. ఎన్నో కార్యక్రమాలు, మరెన్నో పథకాలు పెట్టి ప్రోత్సహించిన వారే. రాజ్యాంగ నిర్మాతలు కూడా ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. రాజ్యాంగంలోని 24వ అధి కరణ బాలకార్మికవ్యవస్థను సమూలంగా వ్యతిరేకిస్తున్నది. పధ్నాలుగు సంవత్సరాల లోపు వయసు గల పిల్లలను వ్యక్తులు కానీ, సంస్థలు కానీ వారి వయసుకు మించిన పనుల్లో పెట్టకూడదని రాజ్యాంగ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా ఇళ్లలో పనిచేసే కోట్లాదిమంది బాలకార్మికుల భవిష్యత్తుకు భరోసా కల్పించి వారికి అక్షరాలు నేర్పించి చైతన్యవంతులుగా చేయాలని నడుం బిగించి చట్టానికి మరింత పదును పెట్టారు. ఈ చట్టం ప్రకారం హోటళ్లు, ఇళ్లు, రెస్టారెంట్లు, బార్‌లు, ఇటుక బట్టీలు ఇలా వివిధ చోట్ల పనిచేసే బాలకార్మికులందరికి విముక్తి కల్పించి ప్రత్యామ్నాయం చూపాలని నిర్దేశించారు. అలాగే చట్టానికి విరుద్ధంగా బాలలను పనిలో నియమించుకునేవారిపై క్రిమినల్ కేసులు పెట్టి జరిమానా లతోపాటు జైలుశిక్ష విధించేలా చర్యలు తీసుకోనున్నట్లు ప్రకటించారు. అయినా ఇవేమీ ఈవ్యవస్థను రూపు మాపలేకపోయాయి. చట్టాలు తెచ్చామని సంబరపడితే సరిపోదు. ఈ వ్యవస్థకు మూల కారణం పేదరికమే. లేత వయసులో చదువు సంధ్యలతో ఆడుతూపాడుతూ కళ్లముందు ఉండాల్సిన పిల్లలు ఎక్కడో కన్పించని ప్రాంతాలకు పనికోసం పంపుతున్న ఆ తల్లిదండ్రులు ఎంతటి మానసిక వేదనకు గురవుతున్నారో ఒక్కసారి మనసుపెట్టి ఆలోచించాలి. ఏ తల్లిదండ్రులు తమ పిల్లలను మనస్ఫూర్తిగా అలాంటి పనులకు ఆ వయసులో పంపరనేది వాస్తవం. అయినా పేగుతెంచుకొని పుట్టిన కన్న బిడ్డలను పదిరాళ్లకోసం పరాయిపంచకు పంపడానికి కేవలం వారి ఆర్థిక పరిస్థితులనేది నగ్నసత్యం. ఆ కుటుంబాన్ని పట్టిపీడిస్తున్న దారిద్య్రమే ఏకైక కారణం. ఆ కోణంలో ఆలోచిస్తే కొంతమేరకైనా సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. అంతేకాని మూలాలు వదిలి చట్టాలు తెచ్చుకొని కార్మికవ్యవస్థ నిర్మూలకు పెద్ద ఎత్తున కృషిచేస్తున్నామని ప్రకటించుకుంటుంటే మనలం మనం మోసం చేసుకోవడమే.

తప్పనిసరి లేదా లాభదాయకమైతే తప్ప, ప్రభుత్వాలు తమ వాగ్దానాలు నిలబెట్టుకోవు.



నెపోలియన్

ఎదురుగా నీకు భయపడినవాడు చాటుగా నిన్ను అసహ్యించుకుంటాడు.



థామస్ ఫుల్లర్

## ప్రజావాక్కు



### రాష్ట్ర భవిష్యత్తు అంధకారమే!

వివేకానందరెడ్డి హత్యచేసుమరోవైపు కోడికత్తి కేసులతో ముఖ్యమంత్రి అధికార, అనధికార, వ్యక్తిగత పర్యటనలను రద్దు చేసుకొని ముఖ్యులతో సమావేశాలు నిర్వహించడం, ఎవరో విఐపి బ్రోకర్లను ప్రత్యేక విమానంలో రప్పించడం వంటి వార్తలు పత్రికల్లో పతాక శీర్షికల్లో వస్తున్నాయి. నిజంగా ముఖ్యమంత్రి అంతగా ఆందోళన చెందడం ఆశ్యర్యంగా ఉంది. నిందితులకు శిక్షపడితే ముఖ్యమంత్రి వచ్చినా ఇబ్బంది ఏమిటి? నిన్నటికి నిన్న నిందితున్ని అరెస్ట్ చేసి తీసుకువెళుతుంటే ముఖ్యమంత్రి నియోజకవర్గంలో వైకాపాశ్రేణులు అడ్డుపడటం, నిరసన వ్యక్తం చేయడం చూశాం. ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తే ముఖ్యమంత్రి గారు నిందితులను కాపాడే ప్రయత్నం, కోడికత్తి డ్రామా నుంచి గౌరవంగా బయటపడడం గురించి ఆందోళన పడుతున్నట్లు స్పష్టమవుతున్నది. పాలకులే హంతకులను కాపాడటమా? ఈపరిస్థితుల్లో రాష్ట్రంలో ఏ పెట్టుబడిదారుడైనా పెట్టుబడులు పెట్టగలరా? ఇక మన రాష్ట్ర భవిష్యత్తు అంధకారమే అని చెప్పకతప్పదు.

-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ఎవరీ కొత్త స్వామీజీ!

మన ప్రియతమ ముఖ్యమంత్రి గారికి ఆశీస్సులు ఇవ్వడానికి ప్రత్యేకవిమానంలో ఓ ఖరీదైనస్వామిజీ రావడం రాష్ట్ర ప్రజలందరికీ సంతోషదాయకం. ప్రత్యేక విమానాల్లో పెట్టుబడిదారులే వస్తారు అనుకుంటున్న తరుణంలో ఇలా స్వామీజీలు రావడం రాష్ట్రప్రజలు చేసుకున్న అదృష్టంగా భావించాలి. ముఖ్యమంత్రి గారు కూడా ముందుగా నిర్ణయించిన అన్ని కార్యక్రమాలు రద్దు చేసుకుని స్వామి వారి ఆశీస్సుల కోసం తన నివాసంలోనే ఉన్నారంటే స్వామి వారు చాలా శక్తివంతులని భావించాలి. అయితే వీరు ఏ పీఠాధిపతులో తెలియరాలేదు. ఇకపై ముఖ్యమంత్రి గారి బటన్ నొక్కుడుకి ఉద్యోగుల బకాయిలు, చెల్లింపులకు ఎటువంటి ఆటంకాలు ఉండవని ఆశిద్దాం.

-జి. భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### గతం మర్చిపోయారా?

**ఉత్తరాంధ్రకు** మీరేం చేశారు అంటూ మంత్రి బొత్ససత్యనారాయణ చంద్రబాబుని ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉంది. గతంలో చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్రకు వోక్స్ వాగన్ వాహన కర్మాగారాన్ని తీసుకువస్తే ఏమి జరిగిందో మంత్రిగారు గుర్తుకు తెచ్చుకోవాలి. చంద్రబాబు చేసిన అభివృద్ధి చెప్పాలంటే పెద్ద గ్రంథమే అవుతుంది. చంద్రబాబుని ప్రశ్నించే నైతిక అర్హత బొత్సగారికి లేదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### అభివృద్ధి దిశగా కీలకమైన అడుగులు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ నేడు శంకుస్థాపన చేయనున్న భావనపాడుపోర్టు రాష్ట్రపారిశ్రామిక అభివృద్ధికికీలకం కానుంది. దశాబ్దాల ఉత్తరాంధ్ర వాసుల కలకు సాకార రూపం అందించడంద్వారా రాష్ట్రప్రగతి చిత్రాన్నే ఆవిష్కరించనున్న ముఖ్యమంత్రి అభినందనీయులు. దేశంలో రెండో పొడవైన తీర ప్రాంతం ఉన్న ఆంధ్రప్రదేశ్ నూతన వాణిజ్య అవకాశాల కోసం దాన్ని పూర్తిగా వినియోగించుకోవాలి. ఇంతవరకూ తూర్పు తీర ప్రాంతానికి విశాఖపట్నం ఒక్కటే పోర్టు కలిగి ఉంది మూలపేట పోర్టుగా నామకరణం గావించబడ్డ భావన పాడు పోర్టు నిర్మాణం త్వరితగతిన పూర్తయితే మత్స్య సంపద, గ్రానైట్ ఇతర ముడిసరుకుల ఎగుమతులు, దిగుమతులు సులభతరమై విదేశీ మారకద్రవ్యం నిల్వలు పెరుగుతాయి. రాష్ట్రానికి, కేంద్రానికి అదనపు ఆదాయం పెరగడమే కాకుండా స్థానికంగా ఉద్యోగ అవకాశాలు, ఉపాధి అవకాశాలు భారీగా అందివస్తాయి. మిగతా పరిశ్రమలు, పర్యాటకం రంగాలకు ఊతం దొరుకుతుంది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### మండు వేసవిలో మంచు వర్షం

ఓవైపు సూర్యుడు రోజురోజుకు తన ఉగ్రరూపాన్ని ప్రదర్శిస్తున్నాడు. ఏప్రిల్ నెలలోనే పగటి ఉష్ణోగ్రతలు కొన్ని ప్రాంతాల్లో 45డిగ్రీలకు పైగా నమోదవుతున్నాయి. ఎండ వేడికి వృద్ధులు, పిల్లలు, వ్యవసాయ కూలీలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 10 గంటలు దాటితే జనం బయటకు వెళ్లేందుకు జంకుతున్నారు. మధ్యాహ్నం వేళల్లో రోడ్లన్నీ నిర్మానుష్యంగా ఉంటున్నాయి. మూగజీవాల వేదన వర్ణనాతీతం. మరోవైపు తెల్లవారుజామున మూడుగంటల నుంచి మంచు వర్షం తెరలు తెరలుగా కురుస్తుంది. ఉదయం ఏడు గంటల వరకు శీతాకాలం తలపించేలా ఉంటుంది. ఈ మంచులో రోడ్లు సరిగా కనిపించక వాహక చోదకులు ఇబ్బందిపడుతున్నారు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెలూర్లుజిల్లా

### కోర్టుల జోక్యం ప్రశ్నార్థకం?

**వివేకానంద** రెడ్డి హత్యకేసు దర్యాప్తు ఇప్పటికీ పలు కారణాలతో ఆలస్యం అయితే సుప్రీంకోర్టు దర్యాప్తును వేగవంతంచేయాలని ఆదేశించడం జరిగింది. నిందితులు ఉద్దేశపూర్వకంగా పిటిషన్లు వేస్తూ దర్యాప్తు ప్రక్రియ ముందుకు సాగకుండా అడ్డుపడుతున్న వైనంసామాన్యులకుసైతం అవగతం అవుతుంది. ఈ దశలో తెలంగాణ హైకోర్టు దర్యాప్తు ప్రక్రియలో జోక్యంచేసుకుంటూ ఆదేశాలివ్వడం దర్యాప్తులో మరింత కాలహరణం జరగడం అనివార్యం అవుతుంది.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పారిశుధ్యకార్మికుల జీవితాలు మెరుగుపడేనా?

*రాష్ట్ర ప్రభుత్వశాఖల్లో పనిచేసే పర్మినెంట్ ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, పార్ట్‌టైమ్, ఫుల్‌టైమ్, కంటింజెంట్ సిబ్బందితో పాటు స్కీమ్‌వర్కర్లకు కూడా2021లో రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచింది. కానీ 11వ పిఆర్సీ ఛైర్మన్ సిఫారసు చేసిన కేటగిరీలవారీగా నిర్ణయించిన వేతనాలు19వేలు, 22,900, రూ.31,040 ఇవ్వాలని డిమాండ్‌ఉంది. గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులు కనీసంవేతనాలులేక శ్రమదోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ మున్సిపల్, పంచాయతీ కార్మికులపట్ల ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నదని ప్రశ్నిస్తున్నారు. స్వచ్ఛభారత్ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా, విధానపరంగా చేయూతనిస్తేనే మానవ వ్యర్థాలను ఎత్తిపోస్తున్న వారి జీవితాల్లో వెలుగురేఖ కనిపిస్తుంది.*



మన్నారం నాగరాజు

పల్లెలైనా, పట్టణాలైనా వారి కష్టం లేకపోతే దుమ్ము, దుర్వాసన, దుర్గంధానికి నెలవే అన్నట్టు పారిశుద్ధ్య కార్మికుల కష్టం ఈ నాగరిక సమాజానికి ఎంతో అవసరం, అనివార్యంకూడా. శుభ్రపరుచువానికి సమాజంలో గౌరవ స్థానంలేదు. వాళ్లకు కనీసం నీళ్లు కూడా పొయ్యరు. మన ఇండ్లలో పనిచేసినా కూడా కనీసం టీ కూడా ఇవ్వడానికి సంకోచిస్తారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో డ్రైనేజీలను, సెప్టిక్ ట్యాంకులను, మ్యాన్‌హోల్స్‌ను మనుషులతో పరిశుభ్రం చేయకూడని పని. మ్యాన్‌హోల్స్ లోపలికి ఎలాంటి రక్షణ పరికరాలు లేక చొచ్చుకుపోయి ఊపిరాడక ప్రాణాలు కోల్పోవడం మరీఘోరం. ఈ కర్మచారీ వ్యవస్థను ప్రభుత్వం నిషేధించినా నగరాల్లో ఎక్కడో ఒకచోట ఈ విధానం కొనసాగి పారిశుధ్య కార్మికుల బతుకులను కూల్చివేస్తోంది. పారిశుధ్యవృత్తిలో దాదాపురెండు కోట్ల మంది ఉన్నారని గణాంకాలు చెబుతున్నాయి. దేశవ్యాప్తంగా పారిశుధ్య వృత్తిలో అంటే కర్మచారీ వ్యవస్థలో దాదాపు రెండు కోట్ల మంది బతుకుతున్నారు. వీరిలో చాలా మంది మహిళలే. వీరికి కర్మచారీ వ్యవస్థను నిషేధించే చట్టం అమలులో ఉందని తెలియకపోవడం గమనార్హం. అయినా వీరికి ఈ వృత్తి నుంచి విముక్తి కలిగించి వేరే పునరావాసం ఎందుకు కల్పించకపోతున్నారో పాలకులకు అర్థం కావడం లేదు. ఏదేశంలో చూసినా, మన రాష్ట్రంలో చూసినా ప్రపంచమంతా పారిశుధ్య కార్మికుల పనులను ప్రభుత్వాలు ప్రజలు విపరీతంగా పొగుడుతున్నారు. నిజంగా వీరి రెక్కల కష్టం లేకపోతే ఏఒక్కరూ శుభ్రంగా ఉండలేరు. వేలకు వేలు జీతం ఇచ్చినా మనుషులలో 90శాతం మంది ఇలాంటి పనిచేయడానికి ఏమాత్రం ఇష్టపడరు. అయినా ఏమాత్రం కష్టపడక, ఇష్టంతో మురికితీసేసి దేశాన్ని స్వచ్ఛంగా ఉంచుతున్న నిజమైన స్వచ్ఛ మనసుగల స్వచ్ఛమైన భారతీయులు పారిశుధ్యకార్మికులు. ప్రతి రోజు ఉదయం ఐదుగంటల నుండి 11వరకు వీరు పనిచేయవలసి ఉంటుంది. మధ్యాహ్నం రెండు నుండి ఐదువరకు రెండవసారి పనికి వెళ్లవలసి ఉంటుంది. ఒక్కోసారి ఆలోచిస్తే మనలో చాలా మంది చాలా ఆలస్యంగా లేస్తాం. అలా ఆలస్యంగా లేస్తే వారికి జీవనమే లేదు. సూర్యోదయానికి ముందే వీరి జీవనం ప్రారంభమవుతుంది. సూర్యాస్తమయం తర్వాత వీరి విధి నిర్వహణ పూర్తవుతుంది. అత్యవసరమైతే సమయం, సందర్భంలో ఎప్పుడు పిలిచినా వెళ్లాల్సిఉంటుంది. ఉదయం ఐదున్నరగంటలకే లేచి వెళ్లడం వలన ఏంజరుగుతుందో ఎప్పుడైనా ఆలోచించారా? తన కుటుంబ జీవితాన్ని పారిశుధ్య కార్మికులు పూర్తిగా మర్చిపోయినట్లే కదా. సమయానికి ప్రతి ఇంటికి వెళ్లి గడపగడపలో ఉన్న చెత్తను సేకరించి ఎక్కడో ఊరి చివర వేస్తుంటారు. కాలువలను శుభ్రం చేస్తూ రోడ్డుపైఉన్న కసువు ఇండ్లలో ఉన్న కసువు ఎత్తకుండా అదికూడా కాలువలో నెట్టే తీవ్రమైన మనుషుల వికృతచేష్టలను కూడా సహనంతో భరిస్తూ, తమ బాధ్యతలు నిర్వర్తిస్తారు. పరిశుభ్రతే తమ పనిగా భావించి, శుభ్రం చేసే వీరిని మించిన నిష్కళంకమైన మనసుతో ఇంకెవరున్నారు? కొంచెం వాసన వస్తేనే ముక్కు మూసుకుని మాట్లాడే మనుషులం మనం. అలాంటిది ఆ దుర్వాసనతో సహజీవనం చేస్తూ అశుభ్రమైన అవతారాలుగా కనిపిస్తున్న స్వచ్ఛమైన భారతీయులు కూడా వీరు. కాదంటారా? ఇకమానవ విసర్జితాలను సాటి మనుషులే ఎత్తిపోసే అత్యంత దుర్భరమైన వ్యవస్థను నిర్మూలించేందుకు 2013లో కేంద్ర ప్రభుత్వం చట్టం తెచ్చింది. రెండేళ్ల కిందట దానికి సవరణలూ చేపట్టింది. ఈ నేపథ్యంలో గతంలో పార్లమెంటులో బిఎస్సీసభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర సామాజిక న్యాయ, సాధికారతశాఖ మంత్రి రాందాస్ అరవాలే సమాధానమిచ్చారు. దేశంలో మానవ వ్యర్థాలను శుభ్రపరచే వృత్తిలో ఎవరూ లేరని ప్రకటించారు. అయితే సెప్టిక్ ట్యాంకులు, మురుగుకాలువలను శుభ్రం చేసే క్రమంలో గత అయిదేళ్లలో దేశవ్యాప్తంగా 330మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఆయనే వెల్లడించడం గమనార్హం.



మానవ విసర్జితాలను ఎత్తివేసే దుర్భరమైన వృత్తిలో సమాజంలో అణగారిన వర్గాలు కొన్ని దశాబ్దాల పాటు మగ్గిపోయాయి. తదనంతర కాలంలో సెప్టిక్ ట్యాంకులు, మురుగు కాలువలు, మ్యాన్‌హోళ్లలో దిగి వాటిని శుభ్రం చేసే పనులన్నీ వీరే నెత్తికెత్తుకోవాల్సి వచ్చింది. ఈపనిలో యేటా వందల మంది ప్రాణాలు కోల్పోతూనేఉన్నారు. 2018లో 68 మంది, 2019లో 119 మంది కార్మికులు ఈ పనిలో ప్రాణాలు కోల్పోయారని కేంద్ర ప్రభుత్వమే 2020లో రాజ్యసభలో ప్రకటించింది. ఆ రెండేళ్లలోనే దాదాపు 200మంది ఈ శుద్ధిప్రక్రియలో ప్రాణాలుకోల్పోతే 2017 నుంచి 2022వరకు అయిదేళ్లలో 330మంది మృత్యువాత పడ్డారని చెప్పడం కాకిలెక్కలేనని స్వచ్ఛంద సంస్థలు, సఫాయి కర్మచారుల సంక్షేమ సంఘాలు విమర్శిస్తున్నాయి. ఇవన్నీ ఠాణాల్లో నమోదైన కేసుల సంఖ్య మాత్రమేనని, ఇలా ప్రాణాలు కోల్పోయినవారు ఇంతకు ఎన్నోరెట్లు ఉంటారని వీరి జీవన స్థితిగతులను మార్చే లక్ష్యంతో దశాబ్దాలుగా పోరాడుతున్న స్వచ్ఛంద సంస్థ సఫాయి కర్మచారీ ఆందోళనఆవేదన వ్యక్తం చేస్తోంది. పార్లమెంటు చట్టం ద్వారా ఏర్పడిన జాతీయ సఫాయీ కర్మచారీ కమిషన్ (ఎన్సీఎస్‌కె)2017జనవరి నుంచి ఆగస్టువరకు దేశవ్యాప్తంగా సెప్టిక్ ట్యాంకులు, మురుగుకాలువలు, మ్యాన్‌హోళ్లను శుభ్రంచేసే పనిలో 127మంది చనిపోయినట్లు ప్రకటించింది. అదే సమయంలో ఒక్క జాతీయ రాజధాని ప్రాంతం పరిధిలోనే 429 మంది పారిశుద్ధ్య కార్మికులు ప్రాణాలు కోల్పోయినట్లు ఎస్కేఏ లెక్క తేల్చింది. మృతుల సగటు వయసు 37 సంవత్సరాలేనన్న గణాంకాలు, వారిపై ఆధారపడ్డ కుటుంబాలు రోడ్డునపడ్డాయన్న కఠోరసత్యాన్ని కళ్లకు కడుతున్నాయి. 2013చట్టంలోని కొన్ని క్లాజులు ఇబ్బందికరంగా ఉన్నాయి. అత్యవసర పరిస్థితుల్లో కార్మికులు మ్యాన్‌హోల్లోకి ప్రవేశించవచ్చని చట్టంలో వివరణ ఇచ్చారు. కానీ 44 రకాల రక్షణ పరికరాలతోనే మ్యాన్‌హోల్‌లోకి కార్మికులు ప్రవేశించవలసి ఉంటుంది. చట్టంలోని రెండవ అధ్యాయంలో నిబంధన 3లో ఏ ఒక్క కార్మికుడు డ్రైనేజీని కానీ మ్యాన్‌హోల్స్‌లో కానీ పరిశుభ్రం చేయడానికి వీలు లేదు. నిబంధనల ప్రకారం రక్షణ సాధనాలు ఉంటేనే ఆ పనిచేయాలి. నిబంధన 'ఇ' ప్రకారం మనుషులచే ఈ పనులు చేయవలసిన తప్పనిసరి పరిస్థితి ఏర్పడితే స్థానిక అధికారిక సిఇఓ వద్ద లిఖితపూర్వక వివరణ సమర్పించి అనుమతిని పొందక తప్పదు. అయితే సుప్రీంకోర్టు మాత్రం అత్యవసర పరిస్థితుల్లోనైనా సరే మనుషులను మ్యాన్‌హోల్‌లోకి దింపరాదని ఆదేశించింది. మునిసిపల్ కార్పొరేషన్లు ప్రమాదకరమైన ఈపనులన్నిటినీ కాంట్రాక్టు వర్కర్లకు అప్పగించడం పరిపాటిగా వస్తోంది. కాని భద్రత విషయం పట్టించుకోవడం లేదు. ముఖానికి మాస్కు, చేతులకు గ్లోవ్స్, హెడ్లైట్, గమ్బుట్లు వంటివి ముందుగా అందచేసిన తరువాతనే కార్మికులచే పనిచేయించాలి. అయితే ఇవన్నీ అందించే దాఖలాలు కనపడడం లేదని పారిశుధ్య కార్మికవర్గాలు, ఆరోపిస్తున్నాయి. ఈ రోజుల్లో మనుషులకే ఈ పనులు చేయించవలసిన అవసరం లేదు. అన్నిటికీ యంత్రాలు వచ్చేశాయి. ఒక్కొక్కసారియంత్రాల వల్ల పూడికతీత పూర్తిగా తొలగించడం సాధ్యం కాకపోవచ్చు. అలాంటి సందర్భాల్లో మనుషులచే పనులు చేయించవలసి వస్తుందని మునిసిపల్ అధికారులు కొందరు పేర్కొన్నారు. కొన్ని చోట్ల ఈ మురికి పనివల్ల కార్మికులు చర్మవ్యాధులకు గురవుతున్నారు. కొన్ని నగరాల్లో రోజు 10నుంచి 15 మంది ఇఎస్ఐ ఆస్పత్రికి వైద్యచికిత్స పొందవలసి వస్తోంది. చాలామంది శ్వాసకోశ వ్యాధి కోసం మందులు తీసుకుంటున్నారు. ఇక తెలంగాణ విషయానికి వస్తే తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీలు 12,751 గ్రామ పంచాయతీలు అయితే దాదాపు45వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని కార్మిక సంఘాలు తెలియచేస్తున్నాయి. ప్రభుత్వం మాత్రం గారడితో 35వేల మందికార్మికులు పనిచేస్తున్నారు చెబుతుంది. కనీసం కార్మిక చట్టం ప్రకారం వారికి సమానపనికి సమాన వేతనం అనే సుప్రీంకోర్టు ఆదేశించినా ఈపాలకులు విస్మరిస్తున్నారనేది నగ్నసత్యం. రాష్ట్ర ప్రభుత్వశాఖల్లో పనిచేసే పర్మినెంట్ ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, పార్ట్‌టైమ్, ఫుల్‌టైమ్, కంటింజెంట్ సిబ్బందితో పాటు స్కీమ్ వర్కర్లకు కూడా2021లో రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచింది. కానీ 11వ పిఆర్సీ ఛైర్మన్ సిఫారసు చేసిన కేటగిరీల వారీగా నిర్ణయించిన వేతనాలు19వేలు, 22,900, రూ.31,040 ఇవ్వాలని డిమాండ్ ఉంది. గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులు కనీసం వేతనాలు లేక శ్రమదోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ మున్సిపల్, పంచాయతీ కార్మికులపట్ల ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నదని ప్రశ్నిస్తున్నారు. స్వచ్ఛభారత్ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా, విధానపరంగా చేయూతనిస్తేనే మానవ వ్యర్థాలను ఎత్తిపోస్తున్న వారి జీవితాల్లో వెలుగురేఖ కనిపిస్తుంది. ●

# మితిమీరిన వేగం యువత పాలిట శాపం!

బి.మధుసూదన రెడ్డి

ఈ మధ్యకాలంలో యువత బైక్‌లపై మితిమీరిన వేగంతో ప్రయాణిస్తూ అనేక ప్రమాదాలకు కేంద్ర బిందువుగా నిలుస్తుండడం అత్యంత ఆందోళనకరమైన విషయం. ఉడుకు రక్తం నరనరాన ఉప్పొంగే యువతలో తాము బైక్‌ను నడపడం అనేది ఎంత ప్రమాదకరమో, ఒక్కొక్కసారి అది తమ ప్రాణాల మీదకు తెస్తుంది అనే విషయాన్ని గ్రహించలేకపోతున్నారు. ముఖ్యంగా అతివేగం అనర్థదాయకం వంటి బోర్డులను రాష్ట్ర రవాణా శాఖ వారు ఎన్ని పెట్టినా వాటిని పెడచెవినపెడుతూ యువత అత్యంత వాయువేగంతో తమ మోటార్ బైక్‌లను దౌడు తీయించడమే పనిగాపెట్టుకున్నారు. పైగా యువత ఒకే బైక్‌పై ఒకరు కాదు, ఇద్దరు కాదు ఏకంగా ముగ్గురు ప్రయాణం చేస్తూ తమ ఇష్టం వచ్చిన రీతిలో బైక్‌లలో కటింగులు కొడుతూ, సర్కస్ ఫీట్లు చేస్తూ అత్యంత వేగంతో ముందుకు దూసుకుపోతూ అటు వారి ప్రాణాలను ప్రమాదపు అంచుల్లోకి తీసుకుపోవడమే గాక ఇటు రోడ్డుమీద నడిచే పాదచారులను వాహనాలపై ప్రయాణించే ఇతర వాహనదారుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టివేస్తుండడం కడుశోచనీయం. పోలీసుశాఖ వారు ఎంతో నిఘా పెట్టి ఈ యువత వేగానికి చెక్‌పెట్టేలా వారి నుంచి జరిమానాలు వసూలు చేస్తున్న వారిపై క్రమశిక్షణ చర్యలు ఎన్ని తీసుకుంటున్నా పరిస్థితిలో పెద్దగా మార్పు కానరావడం లేదు. అదేవిధంగా యువత తల్లిదండ్రులు సైతం తమవంతుగా బైక్‌లపై వేగంగా వెళ్లడం వల్ల



ఎన్నో అనర్థాలు ఉన్నాయి అని పదేపదే హెచ్చరిస్తున్నప్పటికి ఇవి చెవిటోడి ముందు శంఖం ఊదినట్లు ఇలాంటి మాటలను సైతం బేఖాతర్ చేస్తూ యువత వేగంగా వెళ్లడమే తమ అభిమతం అనే మొండి వైఖరితో ముందుకు వెళుతూ అనేక ప్రమాదాలను కొని తెచ్చుకుంటూ వారి తల్లిదండ్రులకు తీవ్ర ఆవేదనను, ఎనలేని గర్భశోకాన్ని మిగుల్చుతున్నారు అనే మాట సత్యదూరం కాదు. ఏదిఏమైనా ఈమితిమీరిన వేగంఅనే విషనాగుకుఅత్యంత అనారోగ్యపు అలవాటుకు పాదాక్రాంతం, బానిస అవ్వడమేగాక వేగంగా వెళ్లడం అనేది ఒక వెలంవెర్రిగా భావి స్తున్న యువత కోరికోరి పులి బోనులో అడుగుపెట్టినట్టుగా వీరి జీవితాలను వీరే సర్వనాశనం చేసుకుంటున్నారు. ఏమైన ప్రతియేడాది దేశ, రాష్ట్ర వ్యాప్తంగా ఏదో ఒక సందర్భంలో వేలాది మంది యువత ఈ అదుపు తప్పినవేగంకారణంగా తమవిలువైన ప్రాణాలనుమృత్యు కూపంలోకి నెట్టి వేసుకుంటుండటం అత్యంత దిగ్భ్రాంతికరం. ఇప్పటికైనాయువత తామువివేకంతో వ్యవహరించి తమ వేగానికి ముకుతాడు వేయకపోతే, కాస్త ఒళ్లు దగ్గర పెట్టుకొని నిదానమే ప్రదానం అనేపెద్దల నానుడికి కట్టుబడి యువతవ్యవహరిస్తే అది మీకు, ఈ సమాజానికి ఎంతో ఆరోగ్యకరం. కాబట్టి నేటియువత రేపటి మనదేశబంగారు భవిష్యత్‌కు ఆశాకిరణాలు అనే అత్యంత ప్రధానమైన విషయాన్ని నేటియువత ఎల్లవేళలా గుర్తుపెట్టుకొని మసలుకుంటూ మితిమీరినవేగం అనే గుర్రానికి సంకెళ్లు వేయక తప్పదు. అలాచేస్తే అటు మిమ్మల్ని నమ్ముకున్న మీ తల్లిదండ్రులకు, ఇటు ఈ దేశానికి ఎంతో మేలు చేసిన వారవుతారు. ●

# పచ్చనాకుల నెత్తుటి గాయానికి 43యేళ్లు!

ఏబూసి ఆగయ్య

అది వసంత రుతువు ముగిసి వేసవి మరింత ముదురుతున్న కాలం. అక్కడరాలిపడ్డవి ఎండుటాకులు, రాలకులు కాదు అడవి నుంచి వరుసబెట్టి వచ్చిన పచ్చనాకులు తమహక్కుల కోసం జీవనం కోసం అడవి ఉత్పత్తులపై ఆధిపత్యం కోసం పోడు వ్యవసాయం కోసం నినదించిన పాపానికి గుండ్ల వర్షంకురిపించగా అడవి అంత నెత్తురుమయమై ఎందరో ఆదివాసులు నేలకొరిగారు. మూగజీవులైన ఆదివాసులపై తూటాల వర్షం కురిసి ఎంతో మంది గిరిజనులు తమ ప్రాణాలుకోల్పోయినారు. ఈ గిరిజన పోరాటం ఖండాంతర ఖ్యాతిని పొంది ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన పోరాటంగా చరిత్రకెక్కింది. అనేక దశాబ్దాలుగా ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసులు కూడు లేక కనీస సౌకర్యాలు లేక జల్ జంగిల్ జమీన్ అనే అటువంటి నినాదం మీద సమీకృతం అవుతున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో 52 శాతం భూభాగం అడవులతోటి నిండి ఉంటుంది. ఆదివాసీలపై ఒకవైపు ఫారెస్ట్ సిబ్బంది దౌర్జన్యాలు అణచివేత ఉండగా మరొకవైపు షావుకార్ల దోపిడీ విపరీతంగా కొనసాగేది. తిండిలేక వారు విషపు గడ్డలు, కందలు తిని బతికే పరిస్థితులు. స్వాతంత్య్రం రాకపూర్వం పరిస్థితులు ఎలా ఉండెనో 1981 నాటికి కూడా ఆదిలాబాద్ జిల్లా గిరిజనుల దుస్థితి అలాగే ఉంది. అభివృద్ధి లేక దారులు లేక గూడాలలో వాగులు వంకలు దాటుకొని ఇప్పపువ్వు, బంక, తేనె లాంటి అటవి ఉత్పత్తులపై ఆధారపడి బతికేవారు. అడవిలో గోండు కొలాం, కొయితూర్, కోయ తదితర ఏడుజాతుల ఆదివాసులు జీవిస్తుంటారు. గిరిజనులలో ఒక హక్కుల కోసం అలజడి మొదలైంది. గిరిజనుల గూడాలలోకి పొరకల దొరలు రంగ ప్రవేశం చేశారు. శ్రీకాకుళం పోరాటానంతరం 1978లో జగిత్యాల, సిరిసిల్ల, రైతాంగ పోరాటాల నిప్పురవ్వ క్రమంగా ఆదిలాబాద్ జిల్లా గిరిజన గూడాలలోకి పాకింది. జిల్లాలోని తూర్పు ప్రాంతానికి చెందిన విప్లవ నాయకులు గిరిజన గ్రామాల్లోకి వెళ్లి గోండు భాషను, వారి సంస్కృతిని నేర్చుకొని వారి సమస్యలపై వారిని చైతన్యపరచడం మొదలుపెట్టారు. గిరిజనులు పోడు వ్యవసాయం చేసుకుంటే ఫారెస్ట్ అధికారుల, చౌకీదారుల దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేయబడింది. ఈ క్రమంలో ఉట్నూరు సమీపంలోని పలు గోండు గ్రామాలైన పిప్పల్‌దరి, కేస్లీ గూడ, దస్నాపూర్, తిప్పిరి, పిట్టబొంగారం తదితర గ్రామాలలో గిరిజనులు చేసుకుంటున్న పోడు వ్యవసాయాన్ని ఫారెస్ట్ అధికారులు అడ్డుకొని కేసులు బనాయించారు. అయినా ఆది వాసులు తమ పోడు వ్యవసాయం కోసం గుట్టలపైన, కొండలపైన కొనసాగిస్తూ ఉండేవారు. జొన్నలు, మక్క, కందులు, పత్తి, సోయ తదితర పంటలను పండించేవారు. ఈ క్రమంలో ఫారెస్ట్ వారు గిరిజనుల పోడు వ్యవసాయాన్ని అడ్డుకోవడానికి పోలీసులకు ఫిర్యాదు చేసివారిని గోండు గ్రామాలపై ఉసికొల్పారు. ఇలాంటి సమయంలో ఉట్నూరు సమీప గ్రామాలలో పోడు చేసుకుంటున్న గిరిజనులను



అడ్డుకోవడానికి వచ్చిన పోలీసులను ఎదురించి ఏడుగురు పోలీసులను అడ్డుకొని తరిమికొట్టారు. దీనితో ఈ ప్రాంతంలో గ్రామాలపై గిరిజనులపై పోలీసుల వేధింపుల నిఘా పెరిగింది. గిరిజనులలో అన్నల సంబంధాలు, కార్యకలాపాలు మరోవైపు విస్తృతమైనవి. ఆకుల రేట్లు, కూలి రేట్లు ఇతర వారి హక్కుల కోసం వారుపోరాట కార్యక్రమాలు మొదలు పెట్టినారు. పీపుల్స్‌వారుకు చెందిన జిలాలోని అగ్రనాయకులు గిరిజన హక్కుల కోసం పోరాడేందుకు గిరిజన రైతు కూలీసంఘాన్ని 1981 ఆరంభంలోనే ఏర్పాటు చేసి మొట్టమొదటి సభను ఉట్నూరు తాలుకలోని ఇంద్రవెల్లిలో 1981 ఏప్రిల్ 20న నిర్వహించ తలపెట్టినారు. అయితే ఈ సభను విజయవంతం చేయాలనే సంకల్పంతో వార్ నాయకులు నెల రోజుల ముందునుండే సన్నాహక కార్యక్రమాలు ప్రారంభించారు. అప్పటికే జిల్లాలో నలుదిశల వారి కార్యక్రమాలు వ్యాపింపచేస్తున్న నాయకులలోఇరువురు ప్రధానఅగ్రనాయకులైన గజ్జెల గంగారాం, ఆనంద్‌లు ఈకార్యక్రమం విజయవంతానికి పూర్తిగా పూనుకున్నారు. వీరిని అనుసరిస్తూ సాగర్‌బందెల రాములు, పులి మధునయ్య అజ్ఞాతంగా గిరిజనుల్లో పట్టు సాధిస్తూ గిరిజనుల్లో సంఘాన్ని బలోపేతం చేస్తున్నారు. ఇంద్రవెల్లి సభ కొరకు దాన్ని అన్ని విధాలుగా సక్సెస్ చేసేందుకు 20 మంది వరకు యువకులను 20 రోజుల ముందే ఆదిలాబాద్‌కు పంపించి అక్కడ ఆదిలాబాద్, ఉట్నూర్, నిర్మల్, జయనూర్ ఏరియాలలో పలు కార్యక్రమాలను చేపట్టారు. అయితే సభకు పోలీసులు అనుమతిని నిరాకరించారు. నాలుగు రోజుల ముందునుండే ఆదిలాబాద్, ఉట్నూరు చుట్టుపక్కల ప్రాంతాలలో నిర్బంధం, నిఘాను పెంచారు. ఆదిలాబాద్ గిరిజన నేత కటియాతోపాటు కొందరిని ముందుగానే అదుపులోకి తీసుకున్నారు. పట్టణంలో వాల్‌పోస్టర్లు వేస్తున్నవారిని సభకు రెండు రోజుల ముందే అరెస్టుచేశారు. గదిపైన దాడి చేసి 15మంది పైగా యువకులను తీసుకువెళ్లినారు. మొత్తం సభ జరగకుండా 144 సెక్షన్‌ను విధించి నిషేధాజ్ఞలను ప్రకటించారు. అయినా ఈవిషయం తెలియని గిరిజనులు 1981 ఏప్రిల్ 20 ఇంద్రవెల్లి సభకు భారీ ఎత్తున తరలింద్రు. దీంతో ఇంద్రవెల్లి పట్టణం కోలాహాలంగా మారింది. పోలీసులు ఒకవైపు హెచ్చరిస్తున్నారు. సభాస్థలి నిండుకుండడంతో చెదరగొట్టే ప్రయత్నం చేశారు. అయినా గిరిజనులు వెనుదిరగకపోవడంతో అక్కడే ఉన్న ఆర్.డి.ఓ గిరిజనులపైకి ఫైరింగ్ ఆర్డర్ ఇచ్చినారు. దీనితో ఆదివాసులపైన పోలీసులు తూటాల వర్షం కురిపించారు. గిరిజనులు ఎక్కడికక్కడ చెల్లాచెదురుగా పరుగెత్తినారు. అనేక మంది తూటాలకు నేలకొరిగినారు. 63మంది గిరిజనులు అక్కడ నెలకొరిగినారు. ఇది దేశంలో మరో జలియన్‌వాలా బాగ్ ఘటనగా మారినది. హక్కుల కోసం ఐక్యతను ప్రకటించిన మూగజీవాలపై తుపాకులతో ప్రభుత్వం సమాధానం చెప్పడంతో ఒక్కసారిగా దేశంలోని ప్రజాస్వామిక శక్తులు నివ్వెరపోయాయి. కేవలం13మందే చనిపోయినట్లుగా ప్రభుత్వంప్రకటించింది. గిరిజన సంఘాలు20మంది పేర్లను సేకరించి ప్రకటించింది. ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన ఈమహాత్తర తిరుగుబాటు పాలకవర్గాలను కుదిపి వేసినది. గిరిజనుల సమస్యలను ఏనాడూ గుర్తించని ప్రభుత్వాలు ఒక్కసారిగా వారు వారిహక్కులకోసం నినదించడంతో వారిని కాల్చి చంపినఘటన భారతదేశంలో ప్రజాస్వామిక శక్తులను ఆలోచింపచేసింది. 42 సంవత్సరాలు గడిచినప్పటికి ఇంద్రవెల్లిపోరాట నెత్తుటి గాయం అక్కడి ప్రజలు, గిరిజనులు ఇంకా మరిచిపోలేదు. ●

# విజయవాడ వార్త

# ప్రతి పారిశుద్ధ్య కార్మికుడు చేతి తొడుగును ధరించాలి

**: మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**విజయవాడ కార్పొరేషన్,ఏప్రిల్ 19,ప్రభాతవార్త**

ప్రతి పారిశుద్ధ్య కార్మికులు చేతి తొడుగులు ధరించాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్



దినకర్ పుండ్కర్ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ఆయన 4వ డివిజన్ గురునానక్ కాలని,కనకదుర్గ గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీలోని పలు వీధుల్లో పారిశుద్ధ నిర్వహణా విధానాన్ని పరిశీలించి సంబంధిత అధికారులకు పలు ఆదేశాలిచ్చారు. పారిశుద్ధ్య కార్మికుల విధులను పర్యవేక్షించి వారి మస్తరు విధానాన్ని పరిశీలించారు. ప్రధానం మెరుగైన పారిశుద్ధ్య విధానాన్ని అమలుపర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. చెత్త సేకరణతో పాటు ఆయా డివిజన్‌లలో మురుగునీటి పారుదల వ్యవస్థను పరిశీలించి,నగరంలో దోమల బెడద లేకుండా లార్వా దశలో దోమల పెరుగుదలన నివారించే యాంటీ లార్వా ఆపరేషన్ పనులు నిర్వహించాలని సంబంధిత అధికారులకు పలు ఆదేశాలిచ్చారు. డివిజన్‌లలో నూరు శాతం డోర్ టు డోర్ బాస్కెట్ కలెక్షన్ జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్య శాఖాధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో శానిటరీ ఇనస్పెక్టర్లు,శానిటరీ సెక్రటరీలు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పత్రాలు సరిగా లేకపోతే తప్పదు ఫైన్..

**ఎస్సై ఆర్ అంకారావు వార్నింగ్**

**ఎ కొండూరు, ఏప్రియల్ 19, ప్రభాత'వార్త' :**

విజయవాడ తిరువూరు జాతీయ రహదారి-30పై ఎ కొండూరు మండలం చీమలపాడు జంక్షన్‌లో డిసిపి అనిత వెజెళ్ల ఆదేశాల మేరకు బుధవారం ఎస్సై ఆర్ అంకారావు వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ తనిఖీలో పలు వాహనదారులకు లైసెన్స్ ఇతర పత్రాలు సక్రమంగా లేని వారికి



జరిమానా విధించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఎస్సై అంకారావుతో పాటు, హెచ్‌సి ఎం.ప్రభుకుమార్, పిసి'లు ఎస్‌కె బాషా, శ్రీధర్‌లు పాల్గొన్నారు.

# ఎ కొండూరు మండలంలో భక్తి ప్రపత్తులతో షబేఖదర్

**- రంగురంగుల విద్యుద్దీపాలతో భోభాయమానంగా మస్జీద్‌లు**

**ఎ కొండూరు, ఏప్రియల్ 19, ప్రభాత'వార్త' :**

ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలో ముస్లీం సోదరులు రంజాన్ నెల 27వ తేదీ (షబేఖాదర్) లైలతుల్‌ఖాదర్ వేయి నెలల రాత్రుల కంటే ఘనమైన రాత్రిని అత్యంత భక్తి శ్రద్దలతో ఆనందోత్సాహాలతో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఎ కొండూరు, కొంభంపాడు, చీమలపాడు, కృష్ణారావుపాలెం, రామచంద్రాపురం, కోడూరు, గొల్లమందల, రేపూడి గ్రామాల్లోని



ముస్లీంలు ఖురాన్ పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక తరావీ ప్రార్ధనలు నిర్వహించి ఈ ఘనమైన రాత్రి షబేఖాదర్ ప్రాముఖ్యతను వివరించారు. ముస్లీంలు ఆయా గ్రామాల మస్జీద్‌లను రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. తెల్లవార్లు జాగారం చేసి నఫీల్ నమాజ్‌లు నిర్వహించి ప్రత్యేక దువా (వేడుకోలు) జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల్లో మస్జీద్ కమిటీలు అధ్యక్షులు మత పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

**- ఎఎంటికె దర్బార్‌లో..**

ఎఎంటికె దర్బార్‌లో ముస్లీంలకు ముస్లీమేతర సోదరులకు పీఠాధిపతి, పీర్‌జాదా ఖాజామొహియుద్దీన్ లంగర్ షరీఫ్, దావెత్ ఇఫ్తార్‌లను ఏర్పాటు చేశారు. హిందూ ముస్లీంల ఐక్యతకు ఈ రంజాన్ పవిత్రమాసం నిదర్శనమని ప్రతి ఒక్కరు జగత్ ప్రవక్త బోధించిన బోధనలను పాటిస్తూ, సూఫీ మహనీయుల ఆచరణ ద్వారా ముక్తి మార్గానికి సోపానాలని వీరు తెలిపారు. అనంతరం ఒకరినొకరు రంజన్ నెల లైలతుల్ ఖాదర్ ముబారక్ చెప్పుకుంటూ ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# జోరుగా జగనన్న నువ్వే మా భవిష్యత్.. మా నమ్మకం

**ఎ కొండూరు, ఏప్రియల్ 19, ప్రభాత'వార్త' :**

ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కంభంపాడు గ్రామ పంచాయతి శివారు అట్లప్రగడ గ్రామంలో వైసిపి శ్రేణులు జగనన్న నువ్వే మా భవిష్యత్తు స్టిక్కర్లను ఇంటింటికి వెళ్లిం అంటించారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకుడు నరెడ్ల వీరారెడ్డి, కంభంపాడు ఎంపిటిసి మెంబర్ కోట పుల్లారావు, వైసిపి మండల యూత్ అధ్యక్షుడు కాలసాని చెన్నారావు (రాడ్), చిమట రామకృష్ణ (రేజా), జాలా ముత్తు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో తెలంగాణా ప్రభుత్వ జోక్యం కుట్ర పూరితం

**గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :**

నోరు మాట్లాడుతుంటే నొసలు వెక్కిరించినట్లు వ్యవహరించే తెలంగాణా సీఎం కెసిఆర్ మాటలను ఎవరైనా పొరపాటున నమ్మితే కుక్కతోక పట్టుకొని గోదావరి ఈదినట్లు అన్న సామెతగా తయారవుతుందని కొత్తగా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో తెలంగాణా ప్రభుత్వం జోక్యం కుట్ర పూరితం,నాటమని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.

గతంలో విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్న సమయంలో బయ్యారం గనుల ద్వారా స్టీల్ ప్లాంట్‌కు అవసరమయ్యే మెటీరియల ను సరఫరా చేద్దామనుకున్న ఆనాటి ప్రభుత్వ ఆలోచనను కేసిఆర్ అడ్డుకుంటూ తెలంగాణా రాష్ట్ర సంపదను ఆంధ్రోళ్ళకు దోచిపెడతారా అంటూ పెద్దస్థాయిలో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని కెసిఆర్ బిడ్డింగ్ డ్రామా ఆడుతున్నారని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.

# పల్నాడు జిల్లాలో ఇళ్ళ నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

**నరసరావుపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :**

పల్నాడు జిల్లాలో ఇళ్ళ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని గృహ నిర్మాణశాఖామంత్రి జోగి రమేష్ అన్నారు. బుధవారం మున్సిపల్ కలెక్టర్ కార్యాలయంలో నవరత్నాలు - పేదలందరికీ ఇళ్ళు అనే అంశంపై జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, అధికారులు, ఎమ్మెల్సీలతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గాల వారీగా ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. నూతనంగా ఏర్పడిన పల్నాడు జిల్లాలో ఇళ్ల నిర్మాణం ప్రతిష్ఠాత్మక ంగా జరుగుతు ందన్నారు. లబ్దిదారులు ఎదుర్కొనే ఎటువంటి సమస్యలనైనా తక్షణమే వాటిని పరిష్కరించాలని గృహ నిర్మాణశాఖ అధికారులను ఆయన ఆదేశించారు. ప్రతి నెల దీనిపై సమీక్షా సమావేశాలు జిల్లా స్ధాయిలో ఏర్పాటు చేసుకోవడం ద్వారా క్షేత్రస్థాయిలో ఉండే సమస్యలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. జిల్లా స్ధాయిలో అవి పరిష్కారం కాకుంటే తమ దృష్టికి వాటిని తీసుకువస్తే నేరుగా వాటిని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. నవరత్నాలలో అతి ముఖ్యమైంది పేదలకు ఇళ్ళ స్థలాల కార్యక్రమం అని, విజయవంతం చేయాలని మంత్రి జోగి రమేష్ కోరారు. సమావేశంలో పాల్గొన్న వినుకొండ, నరసరావుపేట, పెదకూరపాడు, చిలకలూపేట, గురజాల, సత్తెనపల్లి నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నంబూరు శంకరరావు, బొల్లా బ్రహ్మానాయుడులు తమతమ నియోజకవర్గాలలో ఉన్న ఇళ్ళ నిర్మాణ సమస్యలను తెలియజేశారు. అదే విధంగా లబ్దిదారులు ఎదుర్కొంటున్న ఆన్‌లైన్ సమస్యలను తెలియజేశారు. ఇంటి నిర్మాణంలో మెటీరియల్‌కు సంబంధించి



తలెత్తుతున్న ఇబ్బందులను సమావేశంలో వారు ప్రస్తావించారు. అదే విధంగా నియోజకవర్గంలోని ప్రజలు ఇళ్ళ స్థలాలు, ఇళ్ళ కోసం తమకు దరఖాస్తులను అధికంగా అందించారని, వారికి అందించేందుకు భూమి కొనుగోళ్ళకు అనుమతులు కావాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి విడదల రజనీ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన పల్నాడు జిల్లాలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నవరత్నాలలో భాగమైన ఇళ్ళ నిర్మాణానికి సంబంధించి అధికారులు చేస్తున్న కృషిని అభినందించారు. జగనన్న కాలనీలలో పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పించాలని ఆమె సూచించారు. అదే విధంగా జిల్లా అధికారులు, పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో పని చేస్తున్న ఉద్యోగులు, సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని ఆరోగ్యశాఖామంత్రి విడుదల రజనీ కోరారు. సమావేశంలో జిల్లాలోని పురపాలక సంఘాలు, మండల స్ధాయి అధికారులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్‌కు గుర్తింపు కార్డుల పంపిణీ

**గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పలువురు వృద్ధులకు రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ సిటిజన్స్ గుర్తింపు కార్డులను పంపిణీ చేయడం జరిగింది.కార్యక్రమానికి అతిధిగా విచ్చేసిన ఎ.పి.లాయర్ల ఫోరం కన్వీనర్ అవధానుల హరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీనియర్ సిటిజన్స్ గుర్తింపు కోసం ప్రత్యేకంగా జారీ చేస్తున్న కార్డులను వారికి అందజేయడంలో అవగాహన సంస్థ విశేషంగా కృషిచేస్తుందన్నారు.సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా అవగాహన సంస్థ వృద్ధులకు వేలాదిగా గుర్తింపుకార్డులను అందజేసిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన విభిన్న ప్రతిభావంతులు మరియు వృద్ధుల సంక్షేమశాఖ గుంటూరు జిల్లా ఏడి సువార్త సహకారంతో ఈ గుర్తింపు కార్డులు అందించగలుగుతున్నామన్నారు.గుర్తింపు కార్డు కావలసినవారు 60ఏండ్లు నిండినవారు ఫోన్ నెం.9394107157లో సంప్రదించాలన్నారు.కార్డుల పంపిణీ కార్యక్రమంలో యోగాచార్యులు తల్లంవెంకటేశ్వరరావు,సీనియర్ సిటిజన్స్ నాయకులు ఆర్.వెంకటరత్నం తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# పేరేచర్లలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం

**మేడికొండూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** జగనన్నని ముఖ్యమంత్రిని చేసుకోవడం మన భాద్యతని గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ హెనీ క్రిష్టినా అన్నారు.మండల పరిధిలోని పేరేచర్ల గ్రామంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం ఎంపిపి స్వప్న ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ హెనీక్రిష్టినా హాజరయ్యారు.గ్రామంలోని ప్రతి ఇంటికి హెనీ క్రిష్టినా తిరుగుతూ ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.జగనన్న ప్రభుత్వంలో ప్రతి గడపకు లబ్ది చేకూరిందా లేదా అనే విషయంపై జగనన్న అందిస్తున్న నవరత్నాలు అర్హులైన అందరికీ అందుతున్నాయా లేదా అనే విషయంపై ఆరీ తీశారు.



కార్యక్రమంలో మేడికొండూరు మండల జేసిఎస్ కన్వీనర్ షేక్ నాసర్‌వలీ(అబ్బాస్),మన్నవ రాజేష్,మండల పార్టీ అధ్యక్షుడు తాళూరి వంశీకృష్ణ,గ్రామ పార్టీ అధ్యక్షుడు సుభాని,సచివాలయ కన్వీనర్ ప్రమీల,జాన్‌కుమార్,రాజు శివ,సాంబశివరావు, వాలంటీర్ ప్రేమ్ సాగర్,నాగలక్ష్మీ,రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు బాలస్వామి,జిల్లా మైనార్టీ నాయకులు రసూల్ మరియు గ్రామ ముఖ్య నాయకులు అర్జునరావు,చంద్రాజు పల్లి నాగేశ్వరరావు,దోకిపర్రు మాజీ సర్పంచ్ ఉడతా శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# నేడు అవగాహన...లో హాస్యవల్లరి

**గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :**

అవగాహన సంస్థ హాస్యవల్లరి కోసం ప్రతినెలా నిర్వహిస్తున్న హాస్యవల్లరి-నవ్వూ నవ్వించు కార్యక్రమం ఏప్రిల్ 20వ తేది గురువారం సాయంత్రం 6గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహించబడుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.ప్రముఖ నాటక రచయిత,దర్శకుడు కావూరి సత్యనారాయణ హాస్యవల్లరి కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని హాస్యపాటలు,కవితలు,జోక్స్,స్కిట్స్‌తో హాస్యప్రియులు ఎవరైనా వచ్చి ఈ నవ్వు నవ్వించులో పాల్గొనాల్సిందిగా అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# జై భారత్ సత్యాగ్రహ సభను విజయవంతం చేద్దాం

**ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి చిలకా విజయ్‌కుమార్**

**తుళ్లూరు, ఏప్రిల్19, ప్రభాతవార్త:**

ఏప్రిల్ 24వ తేదీన జరగబోయే ఛలో విజయవవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి చిలకా విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం తుళ్లూరులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జై భారత్ సత్యాగ్రహ పోస్టర్‌ను ఆవిష్కరించగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి, గుజరాత్ రాష్ట్ర ఇన్‌ఛార్జి ఉషా నాయుడు, గుంటూరు తూర్పు ఇన్‌ఛార్జి మద్దిరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, గుంటూరు నగర్ బీసీ సెల్ అధ్యక్షులు కిషోర్‌లు పాల్గొన్నారు. అనంతరం ఉషా నాయుడు మాట్లాడుతూ అదాని షెల్ కంపెనీలకు 20 వేల కోట్లు వచ్చాయో చెప్పాలని ప్రశ్నించిన రాహుల్ గాంధీపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అమరావతి నగర అధ్యక్షుడు కొమ్మినేని సురేష్, తుళ్లూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అడుసుమల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి వెలగలేటి కోటేసు, షేక్ రఫీ, కొల్లా బాబు తదితరులు పాల్గొన్నారు.

# మైక్రో బయాలజీలో పిహెచ్‌డి ప్రధానం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :**

వర్సిటీలోని మైక్రో బయాలజీ విభాగంలో పరిశోధన చేసినందుకు కుంభ నాగరాజుకు పిహెచ్‌డి డిగ్రీని ప్రధానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.కిరణ్మయి వెల్లడించారు. నాగ రాజుకు పరిశోధనలో పర్యవేక్షకులుగా మైక్రో బయాలజీ విభాగాధిపతి డాక్టర్ ఏ.అమృతవల్లి వ్యవహరించారని తెలిపారు.ఎకో స్ప్రేరేషన్ ఆఫ్ ఎల్ గ్లుటమేనేజ్



ప్రొడ్యూసింగ్ సాయిల్ బ్యాక్టీరియా క్యారెక్టరైజేషన్ అండ్ బయో మెడికల్ అప్లికేషన్ అనే అంశంపై నాగరాజు పరిశోధనా గ్రంధాన్ని సమర్పించారు.

# ఇంటెల్ పాఠశాలలో రంజాన్ పండుగ సంబరాలు

**మేడికొండూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పేరేచర్లలో ఉన్న ఇంటెల్ పాఠశాల్లో రంజాన్ మాస పండుగ సంబరాలు బుధవారం ఘనంగా పాఠశాల ఆవరణలో నిర్వహించారు.ఈ సంబరాలతో పాఠశాల ఆవరణలో మొత్తం రంజాన్ పండుగ వాతావరణం



సంతరించుకుంది.శాంతి,కరుణ,సమానత్వం కలగలసి అందరూ ఆనందంగా పాల్గొన్నారు.విద్యార్థుల కోరిక మేరకు డైరెక్టర్ డాక్టర్ జయకుమార్, ప్రిన్సిపాల్ అశోకరాణి ముస్లీం సంప్రదాయ దుస్తులు ధరించి సంబరాల్లో పాలుపంచుకున్నారు,సిబ్బంది అందరూ కూడా వారిని అనుసరించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డాక్టర్ జయకుమార్ మాట్లాడుతూ సమాజంలో ఉన్న అన్ని కులాలు,మతాల కన్న మానవత్వం గొప్పదని,ప్రతి ఒక్కరూ ఒకరిని ఒకరు అభిమానం,ప్రేమ,వాత్సల్యం చూపుకుంటే అదే నిజమైన పండుగ అని,బావితరాలు ఆవిధంగా పెరగాలని ఆకాంక్షిస్తూ అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుక

**గుంటూరు సిటీ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**

తెదేపా అధినేత చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను ముందస్తుగా బుధవారం సిటీలో ఘనంగా నిర్వహించారు.. పార్టీ నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ ఆధ్వర్యంలో గుంటూరు అర్బన్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ వేడుకలో పార్టీ ముఖ్యనేతలందరూ పాల్గొని కేట్ కట్ చేశారు. ఈసందర్భంగా డేగల ప్రభాకర్ మాట్లాడారు.. సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చి దేశ రాజకీయాల్లో సీనియర్ నేతగా, 40ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న నేతగా చంద్రబాబు దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకోవటమే కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచవ్యాప్తంగా ఎంతో గుర్తింపు తెచ్చారన్నారు.. ఇపుడు రాష్ట్రం మళ్లీ ప్రగతిపథంలోపయనించాలంటే చంద్రబాబు సిఎం కావటం కావటం తప్పనిసరి అన్నారు.. అందుకు ప్రజలందరూ ఆయనకు మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, ఆయన ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో తాడివాక సుబ్బారావు, ఎర్రగోపు నాగేశ్వరరావు, మేళం సైదయ్య, కొనకళ్ల సత్యం,గుంటూరు వెంకటేష్, బొక్కినం శివరాం, బండ్లమూఐడి మధు, కొడేపు శేఖర్, మహమ్మద్ సీఫ్, ఎద్దల రమేష్, రాము, రవి, సిరాజ్, మాల్యాద్రి, చౌదరి శ్రీను, అమర్నాధ్, కొల్లి అనిల్,నారాయణ, గౌరి శంకర్, మూర్తి, వాణి చౌదరి, విశేశ్వరరావు, రంగా చంద్రశేఖర్, వెంకటేశ్వరరావు, కృష్ణబాబు, సుధారామ్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.3.17కోట్ల లోటుతో ఏఎన్‌యు వార్షిక బడ్జెట్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్19, ప్రభాతవార్త:** ఏఎన్‌యు వార్షిక బడ్జెట్‌ను రూ.3కోట్ల 17లక్షల లోటుతో అకడమిక్ సెనేట్ ఆమోదం తెలిపింది. వర్సిటీ 86వ అకడమిక్ సెనేట్ సమావేశంలో వీసి రాజశేఖర్ మాట్లాడుతూ గడిచిన 6నెలల నుంచి వర్సిటీ సాధించిన ప్రగతిని వివరించారు. వర్సిటీలో దాదాపు 60జాతీయ సదస్సులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. పలు జాతీయ, అంతర్జాతీయ ర్యాంకులు, విద్యార్థులు సాధించిన మెడల్స్, యువజనోత్సవాల్లో జాతీయ స్థాయిలో పథకాలు సాధన, అకడమిక్ ఎగ్జిబిషన్‌లో ఇంజనీరింగ్ విద్యార్థుల ఇన్నోవేటివ్ ప్రాజెక్టులకు రూపకల్పన, సివిల్స్, గేట్ వంటి పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ వంటి అంశాలను సెనేట్‌ముందుంచి వర్సిటీ ప్రగతిని వివరించారు. పూర్వ వీసిలు వారసత్వాన్ని కొనసాగిస్తూ వారు వేసినబాటలో నడుస్తూ యూనివర్సిటీ పురోభివృద్ధిని గ్లోబల్‌స్థాయికి తీసుకెళ్ళేందుకు నిరంతరం కృషిచేస్తానని వీసి పేర్కొన్నారు.

**బడ్జెట్ రూ.385కోట్లు**

వర్సిటీ 2023-24 వార్షిక బడ్జెట్‌ను రూ.385 కోట్లతో అంచనావేశారు. ఇందులో ఖర్చులకు రూ.388 కోట్లుగా అంచనావేశారు. దీంతో రూ.3.17లక్షల వరకు లోటు ఏర్పడుతుందని పేర్కొన్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది రూ.54 కోట్లు మంజూరు చేసింది. ఈనిధులు



వర్సిటీలో పనిచేస్తున్న అధ్యాపకులకు, ఉద్యోగులకు, పెన్షనర్ల వేతనాలకు సరిపోతుంది. వర్సిటీ ప్రస్తుత పరిస్థితుల నిమిత్తం దాదాపు రూ.86.35కోట్లు కావల్సి ఉంది. ప్రభుత్వం ఈ నిధులను రూ. 105కోట్లకు పెంచి విడుదల చేస్తే వర్సిటీపై ఉన్న ఆర్థికభారం తొలగనుందని వీసి పేర్కొన్నారు. ఇందులో పరిశోధనా కేంద్రాలకు రూ.145లక్షలు, విభిన్న ప్రతిభావంతులకు నగదు అవార్డులకు రూ.3లక్షలు, రీసెర్చ్ పబ్లికేషన్స్, పేటెంట్‌లకు రూ.30లక్షలు, లైబ్రరీ బలోపేతానికి రూ.95లక్షలు,సెమినార్‌లకు రూ.62లక్షలు, అకడమిక్ ఎగ్జిబిషన్‌కు రూ.20లక్షలు, ఉర్దూ విభాగానికి రూ.10లక్షలు, నూతన బాలబాలికల వసతిగృహాలకు, ఇంజనీరింగ్ కళాశాల పరిపాలనా భవనం పైఅంతస్థు నిర్మాణానికి రూ.40కోట్లు అంచనావేశారు.

**ఎల్ ఎల్‌బి ప్రారంభానికి సన్నాహాలు**

20ఏళ్ళ క్రితం వర్సిటీలో తొలగించిన ఎల్‌ఎల్‌బి కోర్సుకు నూతన జవసత్వాలు తీసుకొచ్చేందుకు వీసి రాజశేఖర్ ప్రత్యేకశ్రద్ధపెట్టారు. 5ఏళ్ళ ఇంటిగ్రేటెడ్ బిబిఏ ఎల్‌ఎల్‌బి (హానర్స్), బిఏ ఎల్‌ఎల్‌బి (హానర్స్) న్యాయశాస్త్ర కోర్సులతో పాటుగా బిఎస్సీ నర్సింగ్ కోర్సు కూడా ప్రారంభించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ కోర్సుల ప్రారంభానికి సంబంధించి బార్ కౌన్సిల్ అనుమతి తప్పనిసరి కావడంతో ఈ విద్యాసంవత్సరంలో అన్ని రకాల అనుమతులు తీసుకుని కోర్సులను ప్రారంభించేందుకు యూనివర్సిటీ సన్నాహాలు చేస్తుంది.

# అభ్యుదయ,తాత్విక,ప్రజాకవి జయరాజు గుంటూరు రాక

**గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :**

శిలా,శిల్పి,శిల్పం,మహాకావ్యం రచన ద్వారా కేవలం వారం రోజుల్లోనే కోటిన్నర ప్రజల ప్రజాభిమానం గెలుచుకున్న అభ్యుదయ,తాత్విక,ప్రజాకవి జయరాజుతో 21వ తేది శుక్రవారం స్థానిక బ్రాడీపేట మాజేటి గురవయ్య సమావేశ మందిరంలో మధ్యాహ్నం 2గంటల నుండి ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు ప్రత్యూష సుబ్బారావు,నూతలపాటి అరవింద్ లు తెలియజేశారు.వర్తమాన సమాజంలో అంతరిస్తున్న విలువలు,మానవ సంబంధాలు,ప్రకృతి పట్ల మనిషి అవలంభిస్తున్న అనైతికత,వంటి అంశాల పట్ల ప్రజాకవిగా ముద్ర వేసుకున్న జయరాజు ఆలోచనలతో యువతను,మేధావులను మమేకం చేసేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించామని చెప్పారు.సెంటర్ ఫర్ సోషల్ సైకాలజీ,స్టెప్,(స్టూడెంట్, టీచర్,ఎడ్యుకేటర్స్ అండ్ పేరెంట్స్ అసోసియేషన్) సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాలు,సాహితీవేత్తలు,సాహిత్యాభిమానులు,కవులు,రచయితలు,అసంఖ్యాకంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి సిందిగా ప్రత్యూష సుబ్బారావు,అరవింద లు కోరారు.

## ఘనంగా రంజాన్ దావత్ ఇఫ్తార్ విందు



**బాపట్ల. ఏప్రియల్19, ప్రభాతవార్త :** జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అద్వర్యంలో రంజాన్ దావత్ ఇఫ్తార్ విందును ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కాపు కళ్యాణ మండపంలో బుధవారం జిల్లా మైనార్టీ సంక్షేమ అధ్వర్యంలో ఇఫ్తార్ వింధును నిర్వహించారు. ఈ ఇఫ్తార్ విందు సందర్భంగా తొలుత ఎమె ల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, బాపట్ల శాసన సభ్యులు కోనా రగుపతి, జిల్లా కలెక్టర్ రంజిత్‌భాషా, ఎస్పీవకుల్ జిందాల్ ముస్లీం సోదరులతో కలిసి పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోతుల సునీత, జిల్లా రెవిన్యూ అధికారి లక్ష్మిశివజ్యోతి, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్, గృహా నిర్మాణశాఖ పిడి ప్రసాద్, రెవిన్యూ డివిజన్ అధికారి రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# విచారణ దశలోఉన్న కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి

**బాపట్ల. ఏప్రియల్19, ప్రభాతవార్త :** విచారణ దశలో ఉన్న కేసుల దర్యాప్తు ను వేగవంతం చేయాలని గుంటూరు రెంజ్ ఐజి జి.పాల్‌రాజ్ తెలిపారు. స్ధానికజిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయాన్ని బుధవారం తొలిసారిగా గుంటూరు రెంజ్ ఐజి పాల్‌రాజ్ సందర్శించారు. ఆయనకు జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఐజి పాల్‌రాజ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను 40 శాతంకు పైగా తగ్గించటం చాలా గొప్ప విషయమన్నారు. జిల్లా ఎస్పీ అదేశాలతో పటిష్టమైన చర్యలు తీసుకుని అందరూ కలిసికట్టుగా పనిచేయడం వలన అధి సాధ్యమైందన్నారు. పిర్యాదుదారులు ఎంతో బాదతో వారి సమస్యల పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్‌లకు వస్తుంటారని వారి పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహారించాలన్నారు. పోలీస్ స్టేషన్ పనితీరు పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ ఓ పై అధారపడి ఉంటుందన్నారు. అందువల స్టేషన్ ఎస్‌హెచ్‌వో బాద్యతాయుతంగా చట్టపరిదిలో అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు. వారంలో ఒక రోజు స్టేషన్ ఎస్‌హెచ్‌వో తప్పని సరిగా గ్రామ పర్యటన చేయాలన్నారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం అవడం వలన గ్రామాల్లోని పరిస్ధితులు పట్ల అవగాహన ఏర్పడుతుందన్నారు. మహిళలు, బాలికలు, చిన్నారుల అదృశ్యం కేసులలో ఏవిధమైన అలసత్వం చూపకూడదన్నారు. మిస్సింగ్ కేసుల్లో నిర్లక్ష్యం వహించవద్దన్నారు. పిఒసిఎస్‌వో కేసులు రేప్ కేసులు ఇతర మహిళ సంబందిత నేరాలలో దర్యాప్తు వేగవంతం చేయాలన్నారు. వివిధ కేసుల్లో అరెస్టు అయిన ముద్దాయిలు జైలు నుంచి విడుదలై వచ్చినప్పుడు వారి కదలికలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసుకుంటూ ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపటం వలన రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. అందువాల బహిరంగా ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు నిర్వహించాలన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి అక్రమ రవాణాను అరికట్టడానికి పటిష్టమైన చర్యలు తసీఉకుంటున్నామన్నారు. గంజాయి తదితర కేసుల్లో ముద్దాయిలుగా ఉండి ప్రవర్తన మార్చుకోనటువంటి 4గురిపై పిడియాక్టు చట్టం అమలు పరిచామన్నారు. విద్యార్ధులు గంజాయి వంటి మత్తు పదార్ధాలకు బానిసలు కుకుండా మత్తు పదార్ధాలు వినియోగించటం వలన కలిగే అనర్ధాల గురించి విద్యార్ధులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి తీసుకున్న చర్యలు సత్ఫలితాలను అందించాయన్నాఏరు. జిల్లాలో ప్రతిశనివారం నో యాక్సిడెంట్ డే నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో నేరాల కట్టడికి 1174సిసి కెమేరాల ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్, డిసిఆర్‌బిడిఎస్ పిజి లక్ష్యమ్మ, బాపట్ల డిఎస్పీ శ్రీనివాసరావు, చీరాల డిఎస్పీ శ్రీకాంత్, రేపల్లె డిఎస్పీమురళీకృష్ణ, ఎస్సీ, ఎస్టీ సెల్ డిఎస్‌పి ఏవిరమణ, ఏఆర్‌డిఎస్‌పి ఎమ్‌డిహెచ్ ప్రేమ్‌కుమార్, ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ ఏ.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




## పక్కా గృహనిర్మాణాల పురోగతిపై మండల స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

**బాపట్ల. ఏప్రియల్19, ప్రభాతవార్త :** పక్కా గృహనిర్మాణాల పురోగతిపై మండల స్ధాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా అధికారులను అదేశించారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై డివిజన్, మండల స్ధాయి అధికారులతో కలెక్టర్ కార్యాలయం నుంచి వీక్షణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీలలో పక్కా గృహాల నిర్మాణాలు వేగంగా జరగడానికి అదికారులు వార్షిక ప్రణాళికలు రూపొందించుకో వాలన్నారు. జగనన్న కాలనీలలో భూమి చదును చేసే ప్రక్రియ నెలాఖరులో పూర్తి చేయాలన్నారు. పురోగతి లేని 30,557గృహాలను లబ్దిదారులు నిర్మించుకునేలా అధికారులు చైతన్య పరచాలన్నారు. మండల స్ధాయి అదికారులు ప్రతి వారం పక్కా గృహాల నిరా ్మణాల పై కలెక్టరేట్‌కు నివేధిక పంపాలన్నారు. 16వేల గృహాల నిర్మాణాలు ప్రారంబించకపోవడం పై కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులంతా తమన ఇళ్ళను నిర్మించుకోవడానికి అవసరమైన వనరులు సమకూర్చాలని అధికారులకు సూచించారు. 7400 గృహాలు పునాదిస్ధాయిలో నిలిచిపోవడం ఏమిటని ప్రశ్నించారు. మూడు నెలల్లో అ గృహాలు పూర్తయ్యేలా అదికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయాల్లోని ఇంజనీరింగ్ అసిస్టేంట్ సేవలను వినియోగించుకోవాలన్నారు. ప్రస్తుతం 19154 మందికి రుణం అందించగా 62.68శాతం రుణ పంపిణి అయి ్యందన్నారు. మిగిలిన వారికి రుణం అందించేలా డిఆర్‌డిఎ మెప్మా అధికారులు చర్యలు తీసుకో వాలన్నారు. వే మూరు, అమర్తలూరు, చుండూరు మండలాల్లో గృహనిర్మాణాలు పురోగతి 30 శాతం కూడా మించకపోవడం పై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. పక్కా గృహాల నిర్మాణాల స్ధితిగతులపై క్షేత్రస్ధాయిలో ప్రతి రోజూ అన్‌లైన్‌లో నివేదిక నిక్షిప్త చేయాలని అధికారులనుఅదేశించారు. గడప గడపకు మన ప్రభుత్వం అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 1033 పనులు మంజూరు కాగా 74 పనులు నేటికి ప్రారంబం కాకపోవడం పై అరా తీసారు. ప్రజా అవసరాల దృష్ట్యా అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా చేపట్టాలని అదికారులను అదేశించారు. నాడునేడు పాఠశాలల కార్యక్రమాలు ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలన్నారు. 543 పాఠశాలలను రెండవ దశలో అభివృద్ధి చేస్తుండగా ఇప్పటి వరకు జిల్లాకు రూ.60కోట్లు నిధులు మంజూరయ్యాయన్నారు. భూముల రీసర్వే ప్రక్రియ వేగంగా చెపట్టాలని మండలాల తహాశీల్దార్‌లను జిల్లా సంయుక ్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ అదేశించారు. రెండవదశ రీసర్వే ప్రక్రియలో ఎంపిక చేసిన గ్రామాలన్నింటిలో నిర్ధేశించిన గడువులోగా లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు. ప్రజలకు అవసరమైన అధాయ, కుల, నివాస ధృవీకరణపత్రాలను వెంటనే జారీ చేయాలన్నారు. ప్రజల నుంచి వస్తున్న పిర్యాదులు సకాలంలో పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ కె.లక్ష్మిశివజ్యోతి, ప్రకాశం జడ్పీసియివో బి.జాలిరెడ్డి, గృహనిర్మాణశాఖ పిడి సర్వేల్యాండ్స్.ఏడి, సిపిఒ వివిధ శాఖల అధికారులు తదితరులుపాల్గొన్నారు.



## నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నాం

**- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య**

**పొన్నూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** తనపై నమ్మకంతో తన నాయకత్వాన్ని నియోజకవర్గ ప్రజలు కోరుకొన్నారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. పట్టణంలోని 8వ వార్డు, క్యాబిన్‌పేటలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వార్డు ప్రజలు ఎమ్మెల్యే రోశయ్య హారతులిచ్చి, వివిధ రకాల మతాల ప్రార్ధనలతో ఘనంగా స్వాగతం పలికారు. వార్డులో వచ్చిన మద్దతును చూసి ఎమ్మెల్యే కిలారి పొంగిపోయారు. మీరు నాపై ఉంచిన విశ్వాసంతో రానున్న రోజుల్లో మరింత అభివృద్ధిని సాధించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. గత ప్రభుత్వాలు అభివృద్ధిని పూర్తిగా విస్మరించాయన్నారు. చిన్న చిన్న అభివృద్ధి పనులను కూడా చేయకుండా వదిలేశారన్నారు. పాలకుల నిర్లక్ష్యం వల్లే నియోజకవర్గ పూర్తిగా వెనుకబడిందన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాక వివిధ రకాల పద్దుల కింద ఉన్న నిధులతోనే అభివృద్ధి చేసి చూపిస్తున్నానన్నారు. తాను చేస్తున్న అభివృద్ధిని ఓర్చుకోలేకే తనపై కూడా దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. దుష్ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అర్హులందరికీ న్యాయం చేసేందుకు తాను ఎప్పుడూ ముందుంటానని చెప్పారు. పార్టీ అభివృద్ధికి కార్యకర్తలే కొండంత అండ అని చెప్పారు. గడప గడపకు తిరిగి ఆయా కుటుంబాలకు జరిగిన లబ్ది గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, వార్డు నాయకులు మూకిరి అనీలాకుమారి, మూకివరి జాకబ్‌పాల్, నక్కా కృష్ణ, రుద్రపాటి ఆదిశేషు, అంబటి వెంకటేశ్వరరావు, అమిరినేని సాంబశివరావు, ఆకుల రామమోహన్, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## సచివాలయాల ద్వారా ప్రజల ముంగిటకే సేవలు

**పొన్నూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మేథలో నుంచి ఉద్భవించిన సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజల ముగింటకే సేవలను అందించడం అభినందనీయమని వైకాపా నాయకుడు వడ్రాణం రవి సుధాకర్ అన్నారు. మండల పరిధిలోని వడ్డిముక్కల గ్రామంలో మా నమ్మకం నువ్వేజగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రస్తుత ప్రభుత్వ పాలనకు, గత ప్రభుత్వ పాలనకు వ్యత్యాసాన్ని ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో అత్యధికశాతం ఉన్న పేదలకు మేలు చేకూర్చేందుకే మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేరుగా వారి ఖాతాల్లోనే నగదు జమ చేసి పారదర్శకతకు నిదర్శనంగా నిలిచారన్నారు. జగన్మోహనరెడ్డి పథకాల ద్వారా మరింతమంది పేదలు ఆర్థికంగా నిలదొక్కుకున్నారన్నారు. రానున్న రోజుల్లో కూడా జగన్ పాలనను కోరుకొంటున్నారన్నారు. ప్రజా మద్దతు పుస్తకంలోని ప్రశ్నలను లబ్దిదారులకు వినిపించి వారిచే ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ మిస్డ్ కాల్ చేయించారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు, గృహసారథులు, గ్రామస్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## పరిశోధనలు-అభివృద్ధిపై ఇన్వెస్ట్ చేయండి

**పొన్నూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**


విద్యార్థులందరూ పరిశోధనలు, అభివృద్ధిపై పెట్టుబడి పెట్టండని చెన్నైలోని బ్రహ్మోస్త్ర ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్, సిఈవో సుభాష్ పీ కుప్పుస్వామి అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటిలో డీన్ ప్రమోషన్స్, కొలాబరేషన్స్, ఫ్యాకల్టీ అఫైర్స్ ఆఫీస్, విజ్ఞాన్ టెక్నాలజీ బిజినెస్ ఇంకుబేటర్‌ల సంయుక్త ఆధ్వర్యంలో టెక్నోలాజికల్



కాంపిటీటివ్‌నెస్ ఇన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అనే అంశంపై ప్రత్యేక అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుభాష్ పి కుప్పుస్వామి మాట్లాడుతూ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్స్‌గా ఎదగాలనుకునే విద్యార్థులు ఇన్నోవేషన్, కాస్ట్ సేవింగ్స్, కస్టమర్ ఎంగేజ్‌మెంట్, గ్లోబల్ రీచ్, న్యూ బిజినెస్ మోడల్స్, కాంపిటీటివ్ అడ్వాంటేజ్, ఫండింగ్, కొలాబరేషన్, డెసిషన్ మేకింగ్, ఫ్లెక్సీబిలిటీ, సస్టేనబిలిటీ వంటి అంశాలో బాగా పట్టు సాధించాలన్నారు. విద్యార్థుల్లో ఎవరికైనా కొత్త ఐడియాలు ఉన్నట్లయితే వాటిని వెంటనే అభివృద్ధి చేసి మార్కెట్‌లోకి విడుదల చేయాలన్నారు. వినియోగదారులు ఆశిస్తున్నటువంటి సర్వీసులను మించి అందించడానికి ప్రయత్నిస్తేనే మనం తయారుచేసిన ప్రొడక్ట్ త్వరగా ప్రజల్లోకి వెళ్తుందన్నారు. కార్యక్రమంలో చెన్నైలోని బ్రహ్మోస్త్ర ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆపరేషన్స్ ఆఫీసర్ సురేంద్రన్ గణేషన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నే రామకృష్ణ మృతి టిడిపి తీరనిలోట

**రేపల్లె, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** పురపాలక సంఘంలోని 14వ వార్డు కౌన్సిలర్ అన్నే రామకృష్ణ మృతి తెలుగుదేశం పార్టీకి తీరనిలోటని రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. పరిటాల యువసేన సభ్యులు సొంత పార్టీ వాళ్ళే గత కొంతకాలంగా గొడవలు పడుతూ ఈ నెల 17రాత్రి 9.30గంటల సమయంలో పది మంది వ్యక్తులు ద్విచక్రవాహనాలపై వచ్చి నిజాంపట్టణం రోడ్డులోని దుర్గా రైస్ మిల్ ప్రాంతంలో రామకృష్ణను ఆపి కర్రలు బాదులతో గాయపరిచారు. రామకృష్ణ కేకలు వేయడంతో పరిసర ప్రాంత ప్రజలు రహదారిపైకి రావడంతో దుండగులు పరారయ్యారు. పరిసర ప్రాంత ప్రజలు రామకృష్ణనను ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా మెరుగైన వైద్యం కోసం ప్రాథమిక చికిత్స అనంతరం గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యశాలలో చికిత్స పొందుతూ 18వ తేదీ తెల్లవారు జామున మృతి చెందారు. బుధవారం రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లిఖార్జునరావు, మునిసిపల్ ఛైర్‌పర్సన్ కట్టమంగ, వైస్ ఛైర్మన్ జి.ప్రశాంత్‌కుమార్, టికెవి గుప్త పలువురు వైసీపి నాయకులు నివాళులర్పించారు. అంత ్యక్రియలలో టిడిపి నాయకులు పంతని మురళీధర్, ఎ.శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## సర్దార్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**-టిడిపి మండలాధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు**

**పొన్నూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**

స్వాతంత్ర్య సమరయోధుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు అన్నారు. గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా బాపట్ల లోని సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జమీందారి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయుడన్నారు. మన దేశంలో సర్దార్ అంటే గుర్తువకు వచ్చేవారు ఇద్దరేనన్నారు. వారిలో ఒకరు సర్దార్ వల్లభభాయ్ పటేల్ కాగా మరొకరు సర్దార్ గౌతు లచ్చన్న అని చెప్పారు.

సర్దార్ అంటే సేనాని అని అర్ధమన్నారు. సర్దార్ అడుగుజాడల్లో నడిచి రాష్ట్రాన్ని, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పోల్ మేనేజ్‌మెంట్ కోఆర్డినేటర్ మాదల వెంకటేశ్వరరావు, జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ అహమ్మద్‌ఖాన్, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ బాజిసాహెబ్ తదితరులున్నారు.

## హెల్త్ హాస్పటల్‌లో అగ్నిప్రమాద నియంత్రణపై డెమో



**తెనాలి, ఏఫ్రియల్ 19, ప్రభాత వార్త :** అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా జిల్లా అగ్నిమాపక అదికారి కృష్ణారెడ్డి పర్యవేక్షణలో బుధవారం స్థానిక హెల్త్ హాస్పటల్‌లో అగ్నిమాపక అధికారులు అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని నియంత్రించే హాస్పటల్ సిబ్బందికి అవగాహన కల్పించారు. అగ్ని నివారణ పరికరాలైన ఫైర్, హక్షజరీల్ హోజ్, హైడ్రెంట్లను ఉపయోగించి అగ్ని ప్రమాదాలు ఎలా నివారించాలో ప్రదర్శన ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## 21న సాయిబాబా మందిర వార్షికోత్సవం

**తెనాలి, ఏఫ్రియల్ 19, ప్రభాత వార్త :** స్థానిక బోసురోడ్డులోని స్వరాజ్ సెంటర్‌లో వేంచేసియున్న సాయిబాబా మందిర 73వ వార్షికోత్సవ కార్యక్రమాలు ఈనెల 21న విశేషంగా నిర్వహించనున్నట్లు శ్రీసాయిభక్త సమాజం అధ్యక్షులు నన్నపనేని బాలదుర్గాప్రసాద్ బుధవారం మీడియాకు తెలిపారు. దక్షిణాపురంలోనే ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్న శ్రీసాయి మందిరం విశిష్టతను వివరించారు. షిర్డిలో సాయిబాబా విగ్రహాన్ని ఏర్పర్చకముందు తెనాలిలో సాయిబాబా మందిరం ఏర్పడిందని ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్న శ్రీసాయిబాబా మందిరంలో వార్షికోత్సవ వేడుకల సందర్భంగా నిలువెత్తు బాబావారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు. 21వ తేది పూజా కార్యక్రమాలు తరువాత పట్టణంలో శోభాయాత్ర ఉంటుందని, అదే విధంగా భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలుంటాయని సాయిబాబా భక్త సమాజం కార్యవర్గం తెలిపారు.

## సర్ధార్ గౌతు లచ్చన్న ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళాలి

**తెనాలి, ఏఫ్రియల్ 19, ప్రభాత వార్త :** రాజకీయాల్లో విలువలకు ప్రాధాన్యం ఇస్తూ సర్ధార్ గౌతు లచ్చన్న అణగారిన వర్గాల ప్రయోజనం కోసం పని చేశారని ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళాల్సి న అవసరం ఎంతైనా ఉందని ఆంధ్రప్రదేశ్ గౌడ సంఘం ఉపాధ్యక్షులు తుళ్ళూరు శ్రీనివాసరావు అన్నారు. సర్ధార్ గౌతు లచ్చన్న 17వ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని గౌడ సంఘ కార్యాలయంలో ఆయన చిత్రపటం చెంత పువ్వులుంచి గౌడ సంఘీయులు ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు గౌతులచ్చన్న రాజకీయ రంగంలో అందించిన విలువలతో కూడిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి గిరిగణేష్, జాయింట్ సెక్రటరీ మోర్ల శ్రీనివాస్, శ్రీనుగౌడ్, చెన్ను శ్రీనివాసరావు, పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు మన్నెం శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ సురేష్, కోశాధికారి చెన్నా సురేష్, మోర్ల పవన్, సుబ్బారావు, తుళ్ళూరు సుకేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రముఖ కళాకారుడు కంచర్ల సుబ్బారావుకు ఎన్టీఆర్ పురస్కారం



**తెనాలి, ఏఫ్రియల్ 19, ప్రభాత వార్త :** శకపురుషుడు శత జయంతి మహోత్సవాల్లో భాగంగా సంవత్సర కాలం పాటు పెమ్మసాని ధియేటర్‌లో ఎన్టీఆర్ చిత్రాలు ఉచితంగా ప్రదర్శించనున్న నేపధ్యంలో బుధవారం నర్తనశాల చిత్రాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా శత జయంతి సత్కారాల పండుగలో ప్రముఖ కళాకారుడు, క్లారినెట్ విధ్వాంసులు కంచర్ల సుబ్బారావు ఎన్టీఆర్ అవార్డుతో సత్కరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కంచర్ల ఏడుకొండలు, కంచర్ల నాగభూషణం, కంచర్ల చంద్రశేఖర్, నక్కా ఏసుదాసు, గోళ్ళ ప్రభుదాసు, కూరపాటి సుదర్శన్ సత్కార కార్యక్రమాన్ని నిర్వహించగా కార్యక్రమంలో పెమ్మసాని పోతురాజు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, దేవరపల్లి భవాని, ఎస్.సాంబశివరావు, ఈదర శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జగన్, ఎం.రాఘవరావు, నల్లూరి శ్రీనివాస్, కోటేశ్వరరావు, ముళ్ళపూడి వెంకట్, హేమంత్‌కుమార్, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ స్పూర్తి, పేదల ఆశాజ్యోతి గౌతులచ్చన్న

**తెనాలి ఏఫ్రియల్ 19, ప్రభాత వార్త :** స్వాతంత్రోద్యమంలో కీలక పాత్ర పోషించడమే కాక పేద ప్రజల సమస్యలపై తనదైన పందాలో పోరాడిన పేదల ఆశాజ్యోతి సర్ధార్ గౌతు లచ్చన్న అని పలువురు టిడిపి నాయకులు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. బుధవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సూచనల మేరకు సర్ధార్ గౌతు లచ్చన్న 17వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత గౌతులచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించిన పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో కీలకంగా వ్యవహరించడమే కాక ఉమ్మడి మద్రాసు నుండి ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ కోసం పోరాడిన యోధుడు సర్ధార్ గౌతు లచ్చన్న అని నివాళి అర్పించారు. మరో బిసి సంఘ నాయకులు గిరి గణేష్ మాట్లాడుతూ సర్ధార్ వల్లభాయ్ పటేల్ తరువాత ఆ ప్రాంతంలో గౌతులచ్చన్నకు మాత్రమే సర్దార్ గౌతు లచ్చన్న గౌరవం దక్కిందన్నారు. ఆ మహనీయుని ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళ డం ద్వారా బడుగు, బలహీన పేద వర్గాలకు బహుళ ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జొన్నాదుల మహేష్, ఫణిదపు దుర్గాప్రసాద్, కాటం రవి, మునిపల్లె దుర్గ, కఠెవరం గిరి, కుదరవల్లి శ్రీనివాసరావు, పి.నారాయణరావు, భరత్ తదితర పార్టీలోని వివిధ స్థాయి నాయకులు పాల్గొన్నారు.



## బ్రహ్మానందరెడ్డి చిరస్మరణీయులు

**తెనాలి, ఏఫ్రియల్ 19, ప్రభాత వార్త :** వైఎస్ఆర్‌సిపి నాయకుడిగా తియ్యగూర బ్రహ్మానందరెడ్డి పార్టీకి విశేష సేవలు అందించారని బ్రహ్మానందరెడ్డి చిరస్మరణీయమని తాడికొండ నియోజకవర్గ సమన్వయ కర్త సురేష్‌కుమార్ పేర్కొన్నారు. బ్రహ్మారెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా కంతేరు గ్రామంలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో సురేష్‌కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. పార్టీకి, గ్రామానికి బ్రహ్మానందరెడ్డి చేసిన సేవలు మరువలేనివన్నారు. తనకు లభించిన పదవులకు వన్నె తెచ్చిన నాయకుడు బ్రహ్మానందరెడ్డి అని నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుడిమెట్ల జ్యోతి, ఎంపిటిసి కల్పన, సర్పంచ్ బెజ్జం మహేష్, వైసిపి నాయకులు రామచంద్రరావు, పసుపులేటి వెంకట్రావు, సదానందరెడ్డి, ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## గౌతు లచ్చన్న సేవలు చిరస్మరణీయం

**బాపట్ల. ఏప్రియల్19, ప్రభాతవార్త :** ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు సర్దార్ గౌతు లచ్చన్న సేవలు చిరస్మరణీయమని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. లచ్చన్న 17వ వర్దంతి సందర్భంగా స్ధానిక చీల్‌రోడ్డు ప్రాంతంలో గల లచ్చన్న విగ్రహానికి టిడిపి అధ్వర్యంలో బుధవారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రాంతంలో సామాన్య కుటుంబంలో జన్మించిన గౌతు లచ్చన్న స్వాతంత్ర పోరాటంలో పాల్గొని ఎన్నో ఉద్యమాలు జరిపారన్నారు. భారత దేశ చరిత్రలో వల్లబాయ్ పటేల్ తరువాత సర్దార్ బిరుదు అందుకున్న మహోన్నత వ్యక్తి సర్దార్ లచ్చన్న అని అన్నారు. బడుగు, బలహీన వర్గాల గొతుకగా వారి అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసి వారి మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. విలువలు, విశ్వసనీయతలే అభరణాలుగా నిబద్దత గల రాజకీయాలు చేసిన వారు ఎందరికో స్పూర్తి వారి అడుగుజాడల్లో నడుస్తూ వారి అశయసాధనకు కృషి చేద్దామన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జి.శ్రీనివాసరావు, నాయకులు కావూరి శ్రీనివాసరెడ్డి, మరీదు వెంకటేశ్వర్లు, ఇనగంటి గాంధీ, యోన బాలకోటేశ్వరరావు, తిరుపతిరావు, శ్రీను, బుచ్చిబాబు, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అండగా ప్రభుత్వం

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పీఆర్కే**

**కారంపూడి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు వైసీపీ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని ఒప్పిచర్లలో ప్రధాన మంత్రి మత్స్యసంపద యోజన పథకం కింద గ్రామానికి చెందిన మొగిలి నాగయ్య, తాతయ్యలకు 60 శాతం సబ్సిడీతో మంజూరైన ద్విచక్ర వాహనాలను అందించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తానని హామీనిచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, మత్స్య శాఖ సహాయకులు బోగిరి శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ పాలకీర్తి నరేంద్ర, ఒగూరి రామయ్య, సర్పంచ్ ఇరిగిదిండ్ల రమణ ఏడుకొండలు, రామిదేని లక్ష్మి ఆంజనేయులు, పంగులూరి ఆదినారాయణ, చిరుమామిళ్ల బుచ్చయ్య చౌదరి, ఎంపీటీసీలు ఇరుకులపాటి శ్రీను, నర్రా వెంకట్రావు, రాజేష్, శ్యాం, అభిరామ్, మహేష్ పాల్గొన్నారు.



## వైకాపా నేతలు నీచ సంస్కృతికి పాల్పడుతున్నారు

**ఫ్లెక్సీలను దొంగచాటుగా కోసి వేయడం విలువలను పోగొట్టుకోవడమే**

**కారంపూడి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా మండలంలో ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ ఫ్లెక్సీలను దొంగచాటుగా కోసి వేయడం వైసీపీ నేతలు నీచ సంస్కృతికి పాల్పడుతున్నారని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పంగులూరి అంజయ్య, జిల్లా అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్‌లు అన్నారు. బుధవారం టీడీపీ కార్యాలయంలో వారు విలేకరలతో మాట్లాడుతూ నియోజకవర్గంలో బ్రహ్మారెడ్డి రాజకీయ ఎదుగుదలను చూసి వైసీపీ నేతలు ఓర్వలేకపోతున్నారన్నారు. టీడీపీ ఫ్లెక్సీలను పిరికిపందల్లా రాత్రికి రాత్రి చించివేయడం వారి సంస్కృతికి నిదర్శనమని అన్నారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని, తగిన బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పంగులూరి పుల్లయ్య, చప్పిడి రాము, బొల్నేడి శ్రీను, ఉన్నం లక్ష్మీనారాయణ, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జాని, బాలునాయక్, కాల్వ పేరయ్య తదితరులు పాల్గొన్నారు.



## ముస్లింల అభ్యున్నతికి వైకాపా కృషి

**మాచర్ల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** ముస్లింల అభ్యున్నతికి వైకాపా ప్రభుత్వం కృసి చేస్తోందని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి అన్నారు. పట్టణంలోని 26వ వార్డులో గల రెహమానియా మసీదులో రంజాన్ పండుగను పురస్కరించుకొని షేక్ సీలింగ్ బాషా ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన ఇప్తారు విందులో ఆయన పాల్గొన్నారు. వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ఈద్గా, మసీదుల అభివృద్ధికి ప్రభుత్వం కోట్లాధి రూపాయల నిధులు మంజూరు చేస్తోందన్నారు. ముస్లింలంతా ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇప్తారు విందును ముస్లింలకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ సేవలు అభినందనీయం

**కారంపూడి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కారంపూడిలో ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ సేవలు అభినందనీయమని సీఐ దార్ల జయకుమార్ అన్నారు. బుధవారం వీర్ల దేవాలయం సమీపంలో ముచ్చర్ల రామకోటేశ్వరరావు బస్‌షెల్టర్ వద్ద ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్స్ సీడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ జయకుమార్ మాట్లాడుతూ వేసవి కాలం తీవ్రంగా ఉండడంతో స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి సేవా కార్యక్రమాలు చేయడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు సీఐ జయకుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చిరుమామిళ్ల శ్రీనివాసరావు, తుమ్మేపల్లి నాగేశ్వరరావు, రెవెన్యూ డివిజన్ కన్వీనర్ చీతిరాల వెంకటకోటేశ్వరరావు, గజవల్లి రామారావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## చలివేంద్రం ఏర్పాటు

**మాచర్ల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** మండల రెవెన్యూ కార్యాలయం ఆధ్వర్యాన బుధవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని బుధవారం డిప్యూటి తహసీల్దార్ వాణి ప్రారంభించి మాట్లాడారు. ఎండ తీవ్రత దృష్ట్యా దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. కార్యాలయానికి వివిధ పనులపై వచ్చే ప్రజలు ఈ చలివేంద్రం వద్ద దప్పిక తీర్చుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాసరావు, నాగవల్లి తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివి కళాశాలకు మంచి పేరు

**మాచర్ల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** తమ కళాశాల విద్యార్థులు కష్టపడి చదివి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరీక్షా ఫలితాలు మంచి ర్యాంకులు సాధించారని పట్టణంలోని చక్రధర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కుర్రి సాయిమార్కొండారెడ్డి అన్నారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బుధ వారం కళాశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిమార్కొండారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మహేశ్వరరెడ్డి, అధ్యాపకులు వెంకటేష్, నవీన్‌రెడ్డి, గురవయ్య, రాణి, జ్యోతి పాల్గొన్నారు.



## అల్లా అందరినీ చల్లగా చూడాలి

**డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్**

**మాచవరం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** అల్లా అందరినీ చల్లగా చూడాలని డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ కోరుకున్నారు. మండలంలోని జింకలపాలెంలో గల అబుబకర్ మసీద్‌లో బుధవారం చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన ముస్లింలకు ఇప్తారు విందును నిర్వహించారు. ముందుగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలతో ఉపవాసం విరమించి మిఠాయిలు పంచారు. డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ దగ్గరుండి ముస్లింలకు విందును వడ్డించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌ను ముస్లిం పెద్దలు దుశ్శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రావిపాటి వెంకటేశ్వర్లు, ట్రస్ట్ సభ్యుడు, రిటైర్డ్ హెచ్ఎం బండారు చిరంజీవి, ముస్లింలు పాల్గొన్నారు.

## రాజకీయాలను హుందాగా చేయాలి

**రెంటచింతల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** రాజకీయాలను హుందాగా చేయాలని టీడీపీ నేతలు హితవు చెప్పారు. బుధవారం మండల కేంద్రమైన రెంటచింతలలో టీడీపీ మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు గొంటు సుమంత్‌రెడ్డిలు విలేకరులతో మాట్లాడారు. టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈనెల 17న ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకున్నామని, వాటిని చింపివేస్తే ఈనెల 18వ తేదీన మరలా ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. అయితే వాటిని కూడా మంగళవారం అర్థరాత్రి తొలగించారని మండిపడ్డారు. తమ ఫ్లెక్సీలను తొలగించడం దారుణమన్నారు. అధికారం శాశ్వతం కాదని, మరోమారు ఇలాగే వ్యవహరిస్తే చట్టపరంగా ముందుకెళ్తామని చెప్పారు. తమ ప్రభుత్వంలో తామెప్పుడూ ఇలాంటి చర్యలకు పాల్పడలేదని చెప్పారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## మురికిపూడిలో గడప గడప మనప్రభుత్వం

**చిలకలూరిపేట,ఎప్రిల్ 19,ప్రభాతవార్త:** మండలంలోని మురికిపూడి గ్రామంలో బుధవారం సాయంత్రం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు మంత్రికి ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో మంత్రి ప్రతి ఇంటికి తిరుగుతూ నాలుగు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు.అదేవిధంగా ప్రతి ఇంటికి ప్రభుత్వం నుంచి అందిన లబ్ధి వివరాలు ముద్రించిన బుక్‌లెట్స్‌ను ఆయా ఇంటి యజమానులకు మంత్రి విడదల రజిని అందచేశారు. ఈ సందర్బంగా వారితో మంత్రి మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా జగనన్న అన్ని విధాలుగా పేద ప్రజలను, అన్ని వర్గాలవారికి కావలసిన సదుపాయాలను కల్పిస్తున్నారని, కావున రానున్న కాలంలో జగనన్నకు అండగా ఉండాలని మం త్రి కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, మురికిపూడి సొసైటి అధ్యక్షుడు ఆరుమళ్ల శివ, గ్రామపార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌కు ఘనసత్కారం

**చిలకలూరిపేట,ఎప్రిల్ 19,ప్రభాతవార్త:** శాసనమండలి సభ్యుడిగా ఎన్నికైన మర్రి రాజశేఖర్‌ను గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లోగల వైఎస్ఆర్ రీజనల్ పార్టీ కార్యాలయంలో బుధవారం రాష్ట్ర మైనారిటి కార్పోరేషన్ చైర్మన్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిశీలకులు షేక్ అసీఫ్ మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్బంగా రాజశేఖర్‌ను శాలువా కప్పి సత్కరించారు.



## క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతన కలయికే జీవితమని రంజాన్ సందేశం

**: మాజీమంత్రి ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట,ఎప్రిల్ 19,ప్రభాతవార్త:** క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతన కలయికే జీవితమని రంజాన్ మాసం గొప్ప సందేశం ఇస్తుందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పట్టణంలోని గుర్రాల చావిడి సెంటర్‌లో టిడిపి నాయకులు సయ్యద్ సత్తార్ బ్రదర్స్ ఎర్పాటుచేసిన ఇప్తార్ విందు కార్యక్రమంలో ప్రతి _పాటి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ముస్లిం సోదరులందరికి ప్రత్తిపాటి రంజాన్ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, పఠాన్ సమద్‌ఖాన్, జవ్వాజి మదన్‌మోహన్, గంగా శ్రీనివాసరావు, షేక్ అబ్దుల్ మజీద్, షేక్ రసూల్, షేక్ జానీభాషా, షేక్ అజారుది ్దన్, షేక్ దరియావలి, ఎస్ఎం కమాల్‌భాష, షేక్ జాకీర్‌హుస్సేన్, అబ్దుల్ బాషా, షేక్ హనీఫాబి, అమరా రమాదేవి, సయ్యద్ హుస్సేన్, జిసి యూత్ కరిముల్లా, షేక్ మజహరుద్దిన్, అమరా మణి, మహ్మద్ రఫీ, షేక్ నాగూర్ షరీఫ్, బీడింగ్ కరిముల్లా, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు సహాయార్ధం బియ్యం సేకరణ

**చిలకలూరిపేటటౌన్,ఎప్రిల్ 19,ప్రభాతవార్త:** పండరీపురం రోటరిక్లబ్ ఆధ్వర్యంలో నూతనంగా ఎర్పాటుచేసిన రెండు ఇంటరాక్ట్ క్లబ్‌లలో ఒకటైన సాదినేని చౌదరయ్య రెసిడెన్సియల్ పబ్లిక్ స్కూల్ ఇంటరాక్ట్ క్లబ్ ఎర్పాటుచేసిన 5 రోజుల వ ్యవధిలో గుప్పెడు బియ్యం - పేదలకు సాయం కార్య క్రమంలో భాగంగా 115 కిలోల బియ్యం , 25 కిలోల కూరగాయలు సేకరించారు. వీటిని మార్టూరుకు చెందిన శ్రీ శారదా నికేతన్ అనాథ పాఠశాల కు అందచేశామని పండరీపురం రోటరిక్లబ్ అధ్యక్షుడు పి రాఘవయ్య తెలిపారు. చౌదరయ్య స్కూల్‌లో ఎర్పాటుచేసిన ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న రోటరి మాజీ గవర్నర్ అన్నె రత్నప్రభాకర్ పండరీపురం రోటరి క్లబ్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ సమావేశంలో క్లబ్ డైరక్టర్లు పోపూరి వెంకటరమణ, శారదా నికేతన్ ప్రిన్సిపల్ వీరయ్య, చౌదరయ్య స్కూల్ డైరక్టర్ డాక్టర్ సి ప్రభాకర్‌రెడ్డి, పాఠశాల విద్యార్ధిని, విద్యార్దులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నేడు ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ

**అమరావతి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** మాజీ సిఎం చంద్రబాబునాయుడు పుట్టినరోజు సందర్భంగా మట్టికుంట చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ చేయనున్నట్లు వంటికుంట చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు శేషగిరిరావు తెలిపారు. ఉదయం 10 గంటలకు ధరణికోట గాంధీబొమ్మ సెంటర్ దగ్గర రంజాన్ తోఫా కార్యక్రమం ప్రారంభించనున్నామని తెలిపారు.

## 193వ రోజుకు చేరిన అన్న క్యాంటీన్

**సత్తెనపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ వద్ద మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ బుధవారం 193వ రోజుకు చేరింది. అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు, పట్టణానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిన వారికి అన్నదానం నిర్వహిస్తున్నారు. అన్న క్యాంటీన్ పేదల ఆకలి తీరుస్తుందని పలువురు తెలియజేశారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**రాజుపాలెం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** నిరుపేద కుటుంబానికి టిడిపి నియోజకవర్గ నాయకులు మన్నెం శివనాగమల్లేశ్వరరావు (మల్లి) రూ.5 వేలు ఆర్థిక సహాయం చేశారు. ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన టిడిపి సీనియర్ కార్యకర్త అబ్దుల్ మజీర్ కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మల్లిబాబుతో పాటు వడ్డెంపూడి పవన్‌కుమార్, వక్కంటి అజయ్‌కుమార్, షేక్.అల్లాభక్షు, కరిముల్లా, నాగూల్‌మీరా, దరియావలి, ఆలీ, మాబు, రఫీ, జిలానీ, సుధీర్, జానీబాబు తదితరులు పాల్గొన్నారు.



## సైకిల్‌కు ఓటేద్దాం....రాష్ట్రాన్ని కాపాడుకుందాం

**జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ**

**వినుకొండ,ఏప్రిల్19,ప్రభాతవార్త:** అధికార పార్టీ సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు 2024లో సైకిల్‌కు ఓటేద్దాం. .రాష్ట్రాన్ని కాపాడుకుందాం అని జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని 5వ వార్డు పరిధిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం బుధవారం సాయంత్రం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన జీ.వీ ఇంటింటికి తిరుగుతూ వైకాపా ప్రజా వ్యతిరేక పాలన గురించి తెలియజేశారు. నిత్యవసర ధరలు, పెట్రోల్, డిజిల్ ధరలు, గ్యాస్ ధరలు అధికమవడానికి వైకాపా అసమర్థతే కారణమన్నారు. తెదేపాకు ఓటు వేసి చంద్రబాబును సీఎం చేయడం ద్వారానే అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వివేకా హత్య కుట్రదారులెవో తేల్చాలి

**వినుకొండ,ఏప్రిల్19,ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యకు సంబంధించి పాత్రధారులే బయటకు వచ్చారని కుట్రదారులెవరో తేల్చాలని జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు పేర్కొన్నారు. బుధవారం తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీ.వీ మాట్లాడుతూ హత్యలు చేసి కేసుల నుంచి తప్పించుకునే వారికి ప్రజా కోర్టులోనైనా శిక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సీఎం జగన్ కేసుల నంచి బయటపడేందుకు రాష్ట్ర ప్రయోజనాలను ఢిల్లీలో తాకట్టు పెట్టారని విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని సీబీఐనే బెదిరించే స్థితికి వచ్చారని అన్నారు. నాలుగేళ్ల వైకాపా పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి ఏంటో ప్రజలకు చెప్పగలరా అని ప్రశ్నించారు. వివేకాను హత్య చేసిన వారికి ఎప్పటికైనా శిక్ష తప్పదన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం సొంత మీడియాలో అసత్య కథనాలు ప్రచురించడం సిగ్గు చేటన్నారు. జగన్‌కు ప్రజలు బుద్ధి చెపేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వినుకొండలో తెదేపా బలోపేతాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని ఎలాగైనా గొడవలు సృష్టించాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే వ్యక్తిగత ఫోటోగ్రాఫర్, విలేకరుగా చెబుతున్న వేణుపై దాడి జరిగిందని ప్రచారం చేయడంలో వాస్తవం లేదన్నారు. బొల్లా ప్రోద్బలంతోనే తప్పుడు కేసులు పెట్టారని చెప్పారు. పోలీసులు ఎమ్మెల్యే చెప్పినట్లు నడుచుకోవడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. జూనియర్ కాలేజి మైదానంలో శివశక్తి బల్లలు పగులగొట్టిసు _న్నారు...గ్రామాల్లో ఎన్టీఆర్ విగ్రహాలు ధ్వంసం చేస్తున్నారు....తప్పుడు కేసులు, బెదిరింపులకు పాల్పడుతున్నారు. వీటన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. సమావేశంలో పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.



## ధౌర్జన్యం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**వినుకొండ, ఏప్రిల్19, ప్రభాతవార్త:** స్థానిక తిమ్మాయిపాలెం రోడ్డు నందు గల శశిధరణ్ స్వీట్స్ తయారీ కేంద్రం, అక్కడి నివాసితులపై వైకాపా వర్గీయులు మూకుమ్మడిగా దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని దీన్ని ఖండిస్తున్నామని బాధితులకు న్యాయం చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం బీజేపీ నాయకులు యార్లగడ్డ లెనిన్, మేడం రమేష్, నల్లూరి వీరరాఘవులు, పాలడుగు రాజు, ఎండ్లూరి వీరయ్య, సుధా గణేష్, లక్ష్మీనారాయణ, జాన్‌బాబు, పేరయ్య తదితర నాయకులు ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## కాపు సంక్షేమ సేన ఆధ్వర్యంలో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్‌క్లాసులు

**వినుకొండ,ఏప్రిల్19,ప్రభాతవార్త:** కాపు సంక్షేమ సేన ఆధ్వర్యంలో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు ఈ నెల 24వ తేది నుంచి పట్టణంలోని రాధా డిగ్రీ కాలేజి నందు నిర్వహించడం జరుగుతుందని నియోజకవర్గ సేన అధ్యక్షులు, లాయర్ నక్కా రమణారావు తెలిపారు. పదో తరగతి పరీక్షలు రాసిన కాపు విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు సెల్: 6303799020, 9885951610 సంప్రదించగలరని తెలిపారు.



## విద్యార్థులు ఆంగ్లంపై పట్టు సాధించాలి

**వినుకొండ,ఏప్రిల్19,ప్రభాతవార్త:** స్థానిక కొత్తపేటలోని గీతాంజలి స్కూల్ నందు స్కిల్ క్రాఫ్ట్ వారి ఆధ్వర్యంలో ఇంగ్లీష్ ఎక్సపో 2023 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఇంగ్లీష్ ఆవశ్యకతను తెలియజేస్తూ పలు మోడల్స్‌ను ప్రదర్శించారు. ప్రిన్సిపల్ కృష్ణవేణి మాట్లాడుతూ చిన్నారులు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానం తప్పక అలవర్చుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల తీరుతో విద్యార్థులకు ఇక్కట్లు

**నూజెండ్ల,ఏప్రిల్19,ప్రభాతవార్త:** మండలంలోని పువ్వాడ గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో 9 గంటలైనా ఉపాధ్యాయులు విధులకు హాజరవడం లేదు. దీంతో స్కూల్‌కు వచ్చిన విద్యార్థులు రోడ్లపై ఆడుకుంటున్నారు. ఈ విషయంపై ఉపాధ్యాయుల మధ్య వాగ్వివాదం జరగడంతో విద్యార్థులు భయాందోళనకు గురి అవుతున్నారు. ఇదిలా ఉంటే ఉపాధ్యాయులు గొడవపడుతున్న సమయంలో బయటకు వచ్చిన విద్యార్థులను ఎండలో నిలబెట్టారు. ఉపాధ్యాయుల మధ్య విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

## మట్టిఖర్చులకు నగదు అందజేత

**నూజెండ్ల,ఏప్రిల్19,ప్రభాతవార్త:** ములకలూరు సంఘం డెయిరీ సెంటర్లో పాలు పోస్తున్న లబ్ధిదారుడు బొప్పూడి సుబ్బారావు ఇటీవల కాలంలో మృతి చెందగా మట్టిఖర్చుల నిమిత్తం అతని భార్య శేషమ్మకు రూ. 10వేలు, రూ. 60వేలు చెక్కును అందజేశారు. అలాగే గొల్లపాలెంలో అనుమోలు సుబ్బారెడ్డి మృతి చెందగా మట్టిఖర్చులకు అతని భార్య వెంకాయమ్మ రూ. 10వేలు, రూ. 50వేలు చెక్కును మేనేజర్ కొత్తపల్లి నాగబాబు, వినుకొండ సంఘం డెయిరీ డైరెక్టర్ గడిపూడి ఆంజనేయులు, ములకలూరు సంఘ అధ్యక్షులు కంచర్ల వెంకటరావులు అందజేశారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా

**వినుకొండ,ఏప్రిల్19,ప్రభాతవార్త:** తెదేపా బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని, వైకాపా అక్రమాలను ప్రజల్లో తీసుకెళ్లి చైతన్యవంతులను చేయాలని జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. పట్టణ శివారులోని జీ.వీ గెస్ట్‌హౌస్ నందు ఈపూరు మండల తెదేపా నాయకుల విస్తృత స్థాయి సమావేశం బుధవారం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జీ.వీ కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెదేపాను అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. వైకాపా విధానాలను ఎండగట్టాలని చెప్పారు. కార్యకర్తలకు తెదేపా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు తిరుమలశెట్టి బాలయ్య, నియోజకవర్గ పరిశీలకులు శివ ప్రసాద్, గన్నమనేని వెంకయ్య, ఐనాల కోటేశ్వరరావు, బైలడుగు రామయ్య, నర్రా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



**సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ హీరోగా నటిస్తున్న పాన్‌ఇండియా మిస్టిక్ థ్రిల్లర్ 'విరూపాక్ష'.. సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీవెంకటేశ్వర సినీచిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై బాపినీడు బి. సమర్పణలో బివిఎస్ఎన్‌ప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. స్టార్ డైరెక్టర్ సుకుమార్ స్క్రీన్‌ప్లే అందించారు. పాన్‌ఇండియాస్థాయిలో తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో ఏప్రిల్ 21న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈ సందర్భంగా సాయిధరమ్ తేజ్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.**

# కొత్తసవాళ్లను స్వీకరించటానికి నేనెపుడూ రెడీనే

ఇపుడు కాస్త వయసు పెరిగింది. మెచ్యూరిటీ పెరిగింది.. అందరినీ నవ్విస్తూ. సంతోషంగా ఉండాలని అనుకుంటున్నాను.. సినిమా సక్సెస్ అయితే అందరం హ్యాపీగా ఉంటాం.. రికార్డులను బద్దలు కొట్టాలని అనుకోం.. ప్రతివారం ఓ రికార్డు బ్రేక్ అవుతుంటాయి.. రికార్డులుంటేనే బ్రేక్ అవుతుంటాయి.. 80,90ల్లో ఈ కథ ఉంటుంది.. వరుసగా జరిగే మిస్టరీ డెత్‌లు ఏంటి. ఊరి మీద చేతబడి చేయించారా.. చేస్తే ఎవరు చేసి ఉంటారు.. అనే దాని చుట్టూ జరిగే కథ విరూపాక్ష... విరూపాక్ష



అంటే రూపంలేని కన్ను.. అంటే శివుడి మూడో కన్ను.. రూపంలేని దాంతో ఈసినిమాలో పోరాం చేస్తాం.. అందకే విరూపాక్ష అని టైటిల్ పెట్టాం.. మొదటిసారి ఇలాంటి కొత్త జానర్ చేశాను.. నేను ఇంతకు ముందు జీవించాను.. కానీ ఇపుడు మాత్రం నటించాను.. ప్రతి ఒక్క హీరోకి ప్రతి సినిమామొదటి సినిమాగానే ఉంటుంది.. అలాగే కష్టపడ తారు.. ఈసినిమాను కాంతారాతో పోల్చను... అది కల్ట్ క్లాసిక్ మూవీ.. ఆ సినిమాకు ఈ సినిమాకు ఎలాంటి సంబంధం ఉండదు. ఇండియానా జోనస్ సినిమాలు నాకు చాలా ఇష్టం.. హారర్ సినిమాలు చూడటం వేరు, చేయటం వేరు.. ప్రమాదం జరిగిన తర్వాత మళ్లీ నేను సినిమాలు చేస్తానా? లేదా? అని అంతా అనుకున్నారు.. కానీ మా అమ్మ నాకు మళ్లీ మాటలు నేర్పించారు.. ఎంతో సపోర్ట్‌గా నిలిచారు. 36 ఏళ్ల వయసులో మళ్లీ నాకు మాటలు నేర్పించారు. మనం ఏది చేసినా కూడ అమ్మానాన్నలు, గురువు కోసం చేయాలి . నేను చేతబడిని నమ్మను.. కానీ ఆంజనేయుడ్ని నమ్ముతాను.. ఆయన తోడుంటే మనకు ఏం కాదని నమ్ముతాను. ఈ సినిమా బాగా ఆడుతుందని నమ్ముతున్నాను. మన తెలుగుదనానిన పాన్‌ఇం డియాకు తీసుకెళ్తున్నాం.. ఇంట గెలిచి రచ్చ గెలవాలని అను కున్నాం.. అందుకే ముందు తెలుగులో రిలీజ్ చేస్తున్నాం.. తర్వాత అన్నిభాషల్లో విడుదల చేస్తాం.. సుకుమార్ రైటింగ్స్ అంటే ప్రేమ కథలుంటాయి.. ఈసినిమా లోనూ అండర్ లైన్‌గా లవ్‌స్టోరీ, ఎమోషన్స్ ఉంటాయి.. సినిమా చూశాకా ఆడియెన్స్‌కే అర్థమ వుతుంది.. నేను ఇపుడేం చెప్పలేను.. ఇది టిపికల్ జానర్.. సుకు మార్ ఇచ్చిన స్క్రీన్‌ప్లే సినిమాకు అద్భుతంగా సెట్ అయ్యింది..నా జీవితం అన్నీసవాళ్లతోనే నిండింది. ఎపుడూ కొత్త సవాళ్లను స్వీకరించేందుకు సిద్ధంగానే ఉంటాను. అయినా సవాళ్లనేవి లేకుంటే జీవింతం చప్పగా అన్పిస్తుంది.. నాకు మాస్ ఇమేజ్ వచ్చిందని, లార్జన్ దెన్ లైఫ్ క్యారెక్టర్ వచ్చిందని నేను ఎపుడూ అనుకోలేదు. ఓ మంచి సినిమా చేయాలని మంచి క్యారెక్టర్ చేయాలని అనుకునే చేశాను. ఏదో ఒక ఇమేజన వస్తుందని ఇంతవరకు ఏ సినిమా చేయలేదు.. విరూపాక్ష సినిమాకు సపరేట్ సెక్షన్ ఆఫ్ ఆడియెన్స్ ఉంటారు. కానీ అందరికీ కనక్ట్ అయ్యేలా ఉంటుంది. ఈ సినిమా నాలో నటుడ్ని పరీక్ష పెట్టినట్టు అన్పించింది.. ఛాలెంజింగ్‌గా అన్పించింది.. జీవితం అంటే కష్టాలు వస్తాయి.. వాటిని ఎదుర్కొని ముందుకు వెల్లడమే జీవితం.. కష్టాలను, బాధలను, చూసి బాధపకూడదు.. యాక్సిడెంట్ తర్వాత చిరంజీవిగారు ఓ కొటేషన్ పంపారు. 'ఎపుడూ ఒప్పుకోవద్దురా ఓటమి..' 'ఎపుడూ వదులుకోవద్దురా ఓరిమి'.. అంటూ సిరివెన్నెల గారు రాసిన పాటలోని లైన్స్‌ను చూపించారు.

**ప్రమాదం జరిగిన తర్వాత మళ్లీ నేను సినిమాలు చేస్తానా? లేదా? అని అంతా అనుకున్నారు.. కానీ మా అమ్మ నాకు మళ్లీ మాటలు నేర్పించారు.. ఎంతో సపోర్ట్‌గా నిలిచారు. 36 ఏళ్ల వయసులో మళ్లీ నాకు మాటలు నేర్పించారు. మనం ఏది చేసినా కూడ అమ్మానాన్నలు, గురువు కోసం చేయాలి**

# తగ్గేదేలే.. అన్నట్టుగా నా పాత్ర ఉంటుంది



బింబిసార, సార్ చిత్రాలతో తెలుగు ప్రేక్ష కులకు బాగా దగ్గరైన హీరో యిన్ సంయుక్తా మీనన్.. తాజాగా ఆమె నటించిన మరో చిత్రం విరూపాక్ష... సాయిధరమ్ తేజ్ హీరోగా నటిస్తు న్నారు. నూతన దర్శకుడు కార్తీక్ దండు దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కింది.. ఈనెల 21న ఈచిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ సంయుక్తా మీనన్ మీడియాతో మాట్లాడింది.. రుద్రవం అనే గ్రామంలో జరిగే కథ అన్నారు.. ఇందులో తాను నందిని అనే అమ్మాయి పాత్ర చేశాననని తెలిపారు. పాత్ర పరంగా నేను చాలా ముక్కుసూటిగా , చాలా యాగెంట్‌గా ఉంటానని తెలిపారు.. నా పాత్ర బిహేవ్ చేసే విధానం కచ్చితంగా అందరినీ నచ్చుతుందన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే తగ్గేదేలే.. అన్నట్టుగా (నవ్వుతూ) హీరోతో పాత్ర ఉంటుందన్నారు. ఇది హారర్ థ్రిల్లరే కాదు పక్కా కమర్షియల్ ఎలిమెంట్స్ ఉంటాయన్నారు. తేజ్‌కి ఈ సినిమా పెద్ద హిట్ కావాలని అన్నారు.




## న్యూయార్క్‌లో ట్రిబెకా ఫెస్టివల్‌లో వరల్డ్ ప్రీమియర్

పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన భారీ చిత్రం ఆదిపురుష్ కొన్ని నెలల్లో విడుదల కానుంది. జాతీయ అవార్డు విజేత దర్శకుడు ఓంరౌత్ దర్శకత్వం వహిస్తున్నారు.. భూషణ్‌కుమార్ నిర్మించారు.. కాగా జూన్ 7 నుంచి 18 వరకు జరిగే ట్రిటెకా ఫెస్టివల్‌లో జూన్ 13న న్యూయార్క్‌లో ఈచిత్రం వరల్డ్ ప్రీమియర్ ప్రదర్శించబడుతుందని తెలిపారు.. ఈసినిమా జూన్ 16న ఇండియాతో పాటు ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ట్రిబెకా ఫెస్టివల్ కోసం లైనప్ ప్రకటించబడింది.. జ్యూరీ వరల్డ్ ప్రీమియర్ కోసం అదిపురుష్‌ను ఎంపిక చేసింది.. 2001లో రాబర్ట్ డి నీరో, జేన్ రోసెంతల్ , క్రెయిగ్ హాట్‌కాఫ్‌లచే స్థాపించబడిన ఏకెయక్స్ ద్వారా సమర్పించబడిన ట్రిబెకా ఫెస్టివల్, కళా కారులు, విభిన్న ప్రేక్షకులను ఒకచోట చేర్చి అన్ని రకాల కథలను పంచుకుంటారు.. ట్రిబెకా ఫిలిం ఫెస్టివల్ సృజనాత్మక, వినోదానికి పర్యాయ పదంగా ఉంది.. విజువల్ ఫీస్ట్‌గా రాబోతున్న ఆదిపురుష్ 3డి ఫార్మాట్‌లో మిడ్‌నైట్ అపరింగ్‌గా ఫెస్టివల్‌లో ప్రదర్శించబడుతుంది. ఆదిపురుష్‌లో ప్రభాస్, కృతిసనన్, సైఫ్ ఆలీఖాన్,సన్నీసింగ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.



## 'ప్రేమ విమానం' ఫస్ట్‌లుక్

అభిషేక్ పిక్చర్స్ ఓవెబ్ సినిమాను నిర్మించింది.. అభిషేక్ పిక్చర్స్, జీ5 సంయుక్తంగా నిర్మిస్తున్న ప్రేమ వివాహం అనే వెబ్ ఫిల్మ్ ఫస్ట్‌లుక్‌ను తాజాగా విడుదల చేశారు.. నిర్మాత అభిషేక్ నామా బర్త్‌డే సందర్భంగా ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అధికారక ప్రకటన చేశారు.. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో అన్ని ప్రధాన పాత్రదారులను పరిచయం చేశారు.. ఇద్దరు ఆడపిల్లలు, హీరో హీరోయిన్లు, వెన్నెల కిశోర్, అనసూయ అందరూ కన్పిస్తున్నారు. ఎలాగైనా సరే విమానం ఎక్కాలని



ప్రయత్నించే ఇద్దరు పిల్లలు, అర్జెంట్‌గా ఫ్లైట్ ఎక్కి తమ కొత్త జీవితాన్ని ప్రారంభించాలని ప్రేమ జంట, ఇలా అందరినీ ఒకే చోటకు చేర్చుతుంది కథ.. ఇక వీరి ప్రయాణంలో వచ్చే మలుపులు, సంతోషాలు, బాధలు, నవ్వులు ఇలా అన్నీ కూడ ప్రేక్షకులను మెప్పించేలా ఉంటాయి. ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను అకట్టుకుంటుందని మేకర్స్ తెలిపారు. సంతోషన కటా దర్శకత్వం వహిస్తున్నారు. అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు.

# 'ఏజెంట్' గొప్పధైర్యానిచ్చింది: అఖిల్

యాక్షన్ ఎంటర్‌టైనర్‌లకు చెక్కగా సరిపోయే అఖిల్ అక్కినేని స్టైలిష్ యాక్షన్‌థ్రిల్లర్‌లను రూపొందించటంలో పేరొందిన సురేందర్‌రెడ్డి ఏజెంట్‌తో మునుపెన్నడూ లేని అనుభూతిని అందించటానికి చేతులు కలిపారు.. ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్, అనిల్‌సుంకర ఈచిత్రాన్ని భారీస్థాయిలో నిర్మించారు.. తాజాగా కాకినాడలో ఏజెంట్ థియేట్రికల్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎపి సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ ఈచిత్రం ట్రైలర్‌ను ఆవిష్కరించారు.. అనంతరం మంత్రి మాట్లాడారు.. ట్రైలర్ చూస్తుంటే మనలోని జోష్ పెరిగిపోతుందన్నారు. కాకినాడలో ట్రైలర్‌ను లాంచ్ చేయటం ఆనందంగా ఉందన్నారు. అఖిల్ యాక్షన్ చూస్తుంటే హాలీవుడ్ సినిమాల్లో చూసిన స్ఫూర్తి వచ్చిందన్నారు. ఈచిత్రాన్ని అభిమానులందరూ సక్సెస్ చేయాలని అన్నారు. రికార్డుస్థాయిలో హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. హీరో అఖిల్ అక్కినేని మాట్లాడుతూ, అభిమానులు ఇచ్చిన




ప్రేమ, ఎనర్జీ ..వచ్చేపదిరోజులు రిలీజ్ వరకు నాకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అందరికీ థాంక్స్ అన్నారు. ఏజెంట్ రెండేళ్ల జర్నీ అని, ఈ జర్నీ గురించి మాటల్లో ఎలా చెప్పాలో అర్థం కావటం లేదన్నారు. ఈ జర్నీలో మానసికంగా చాలా మారాను అన్నారు.. నాకు సినిమా, అభిమానులు అంటే ఎంత పిచ్చో ఇంకా అర్థమైందన్నారు.. నేను ఇక్కడే ఉంటాను, మీ కోసం పనిచేస్తూనే ఉంటాను అని అన్నారు. మీ అభిమానాన్ని గుండెల్లో దాచిపెట్టుకుంటానన్నారు. సాక్షి వైద్య ఏజెంట్‌లో సర్‌ప్రైజ్ ప్యాకేజ్ అన్నారు. సినిమా అంటే తనకు ఇష్టమని అన్నారు. ఈ చిత్రం క్రెడిట్ అంతా దర్శకుడు సురేందర్‌రెడ్డిగారికే ఇస్తానన్నారు.. ఏప్రిల్ 28న థియేటర్లలో పిచ్చెక్కిపోవాలన్నారు. కార్యక్రమంలో నిర్మాత అనిల్‌కుమార్ సుంకర మాట్లాడుతూ, ఏప్రిల్ 28న అభిమానులు, ప్రేక్షకులకు ఒక పండుగే అన్నారు. అఖిల్ ఈచిత్రానికి చాలా కృషిచేశారన్నారు. టీంఅంతా కష్టపడిందని అన్నారు.. మమ్ముట్టిగారి గొప్పదనం ఈచిత్రంలో మరోసారి చూస్తారన్నారు. సాక్షి వైద్య తదితరులు మాట్లాడారు. ఏప్రిల్ 28న ఈచిత్రం విడుదల కానున్న ఈచిత్రానికి అజయ్ సుంకర, దీపారెడ్డి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

# పవన్ కల్యాణ్ సరసన

ఆస్కార్ విజేత ఆర్‌ఆర్‌ఆర్ చిత్రాన్ని నిర్మించిన డివివి ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డివివి దానయ్య నిర్మాణంలో ఒక భారీ యాక్షన్ డ్రామా కోసం యువ ప్రతిభావంతుడు, దర్శకుడు సుజీత్‌తో పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ జతకట్టారు. ఈసినిమా మొదటి షెడ్యూల్ ఏప్రిల్ 15న ముంబైలో ప్రారంభమైంది.. హీరో పవన్ ఇప్పటికే సెట్‌లోకి అడుగుపెట్టి అభిమానుల్లో ఉత్సాహం నింపారు.. అభిమానుల ఉత్సాహాన్ని రెట్టింపుచేస్తూ తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన మరో



ఆసక్తికరమై అప్‌డేట్‌ను అందించారు.. ప్రియాంక మోహన్ ఈసినిమాలో హీరోయిన్‌గా ఎంపికైంది.. ఈ నటి సోషల్‌మీడియాలో విపరీతమైన అభిమానుల ఫాలోయింగ్ కలిగి ఉంది.. ఆమె తన రూపం, శైలితో ప్రేక్షకులకు ఎంతగానో దగ్గరైంది.. పవన్‌కల్యాణ్ ప్రియాంక మోహన్ జంటను తెరపై చూడాలని సినీ ప్రియులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.. మొదటి షెడ్యూల్ ముంబై, పరిసరప్రాంతాల్లో జరుగుతోంది.. ఈ నెలాఖరువరకు జరగనున్న ఈ షెడ్యూల్‌లోప్రదాన తారాగణంపై యాక్షన్ సన్నివేశాలతోపాటుపలు కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.. దర్శకుడు సుజీత్ ఎక్కడా రాజీపడకుండా అద్భుతమైన యాక్షన్ చిత్రాన్ని అందించటానికి కృషిచేస్తున్నారు. అత్యంత భారీస్థాయిలో తెరకెక్కుతున్న ఈచిత్రానికి రవి కె.చంద్రన్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు.

# 'అభిలాష' మూవీ ట్రైలర్



మనిషి చైతన్యానికే కాదు సమాజ చైతన్యానికి, అభివృద్ధికి విద్య ఎంతగానో దోహదం చేస్తుంది.. అలాంటి విద్య ప్రాధాన్యతను తెలియజేస్తూ అభిలాష సినిమాను తెరకెక్కించారు. అమర్‌దీప్ హీరోగా, అశ్విని రెడ్డి హీరోయిన్‌గా నటించిన ఈచిత్రానికి శివప్రసాద్ చదలవాడ దర్శకుడు.. శ్రీహరసాధర మూవీ క్రియేషన్స్ పతాకంపై సిహెచ్ శిరీష నిర్మించిన ఈచిత్రం ట్రైలర్‌ను హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో విడుదల చేశారు.. ప్రముఖ హాస్యనటుడు పృధ్వీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్న సినిమా అని పెద్ద సినిమా అనే తేడాలు లేవని, ఏది ఆడితే అదే పెద్ద సినిమా అన్నారు. ట్రైలర్ చాలా బాగుందన్నారు. ఓమంచి పాయింట్‌తో ఈసినిమాను తీయటం సంతోషకరమన్నారు. యూనిట్‌కు తగిన మంచి ఫలితం వస్తుందని , రావాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు శివప్రసాద్ చలవాది, చిత్ర నిర్మాత సిహెచ్ శిరీష, సీనియర్ నటులు ఆకోకుమార్, సమ్మెట గాంధీ తదితరులు మాట్లాడారు. హీరో అమర్ దీప్, హీరోయిన్ అశ్వినిరెడ్డి మాట్లాడారు.

# 1000 కిమీ మైలురాయికి చేరిన 'యువగళం'

≫ నియోజకవర్గాలు, ఉమ్మడి కర్నూలు జిల్లాలో 4 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొనసాగిన యువగళం పాదయాత్ర 77వ రోజు ఆదోనిలో వెయ్యి కిలోమీటర్ల మైలురాయిని చేరుకుంది.. ఇంతింతై వటుడింతై అన్న చందంగా రోజురోజుకు లోకేష్ పాదయాత్రకు అనూహ్య స్పందన లభిస్తోంది. 400 రోజుల్లో 4 వేల కిమీ చేరుకోవాలని పాదయాత్ర ప్రారంభించిన ఆయన వడివడిగా అడుగులువేస్తూ ముందుకు సాగుతున్నారు. రోజుకు సగటున 10 కి.మీ మేర పాదయాత్ర నిర్వహించాలని తొలుత నిర్ణయించగా, లక్ష్యానికి మించి ఇప్పటి వరకు పాదయాత్ర చేసిన 77 రోజుల్లో సగటున రోజుకు 13 కిమీ నడక సాగించారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా అడుగడుగునా వేలాది ప్రజలు ఆయన్ని కలిసి సమస్యలు చెబుతుండగా, మరికొందరు వినతిపత్రాల రూపంలో సమస్యలు తెలియజేస్తున్నారు. వివిధ వర్గాల ప్రజల నుంచి ఇప్పటి వరకు 1,300 వినతిపత్రాలు అందాయి. యువత, మహిళలు, రైతులు, వ్యాపారులు, ఐటి ప్రొఫెషనల్స్, కార్మికులు, విద్యార్థులు, వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులతో ముఖాముఖి సమావేశాలు ఏర్పాటు చేస్తూ అధికారంలోకి వస్తే ఆయా వర్గాలకు తాము ఏం చేస్తామన్నది స్పష్టంగా తెలియజేస్తున్న తీరు ఆకట్టుకుంటోంది. ముఖాముఖీ సమావేశంలో వివిధ వర్గాల ప్రజలు అడిగే ప్రశ్నలకు నిర్మొహమాటంగా ఆయన సమాధానాలిస్తున్నారు.

**'యువగళం' గొంతునొక్కేందుకు విఫలయత్నం: నేతల ఆరోపణ**

యువగళం పాదయాత్రకు చిత్తూరు జిల్లాలో ప్రచార రథం మొదలు నిలబడే స్టూల్ వరకు అన్నీ లాగేసి గొంతునొక్కే ప్రయత్నం చేశారని టిడిపి నేతలు ఆరోపించిన సంగతి విదితమే..కుప్పంలో యువగళం పాదయాత్ర ప్రారంభం మొదలు తంబళ్ల నియోజకవర్గం వరకు ఉమ్మడిచిత్తూరు జిల్లాలో ప్రతి 20 కిమీకు ఒకటి చొప్పున మొత్తంగా 25 పోలీసు కేసులు నమోదయ్యాయి. సగటున రెండు రోజులకు ఒక కేసు చొప్పున నమోదైందని నేతలు తెలిపారు. అంతేకాదు ఇందులో లోకేష్‌పై 3 కేసులు నమోదు అయ్యాయని పార్టీ వర్గాలు చెప్పాయి. అంతేకాదు ప్రచార రథం, సౌండ్ సిస్టమ్, మైక్, స్టూల్‌తోపాటు అన్నింటినీ పోలీసులు సీజ్ చేయటం జరిగింది. కాగా పీలేరులో బాణసంచా కాల్చారని అక్కడి పార్టీ ఇన్‌చార్జి నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డి, మరకొందరిపై పోలీసులు 3 కేసులు నమోదు చేశారు.

**3 పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి విజయదుందుభి:**

యువగళం ఉమ్మడి చిత్తూరుజిల్లాలో యాత్ర పూర్తయ్యే సమయంలో జరిగిన 3 పట్టభద్రలు కోటా ఎమ్మెల్సీ స్థానంలో టిడిపి విజయకేతనం ఎగురవేయటం విశేషం..దీంతో అధికారపార్టీకి ఒకింత ఎదురుదెబ్బగా మారింది.. రాష్ట్రవ్యావ్యాప్తంగా 109 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో జరిగిన పట్టభద్రుల ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులు విజయం సాధించారు.

**పాదయాత్రలో ఆసాంతం పదునైన ప్రసంగాలు:**

లోకేష్ తాను పాదయాత్ర నిర్వహించే ప్రతి అసెంబ్లీ నియోజవర్గంలో ఒక చోట బహిరంగసభ నిర్వహిస్తూ, వాడీవేడి వాగ్బాణాలతో అధికార పార్టీపై నిప్పులు చెరుగుతున్నారు.. రాష్ట్రంలో నాలుగేళ్ల జగన్ పాలనలో ప్రభుత్వం ప్రజావ్యతిరేక చర్యలు అవలంభిస్తోందనంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక ఆయా నియోజకవర్గాల్లో తామేంచేస్తామో స్పష్టంగా చెబుతూరాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరుతున్న తీరు ప్రజలను ఆకట్టుకుంటోంది..

**ఆకట్టుకుంటున్న 'సెల్ఫీ చాలెంజ్'**

తెదేపా పాలనలో తెచ్చిన పరిశ్రమల వద్ద సెల్ఫీలు దిగుతూ, లోకేష్ విసురుతున్న సవాళ్లకు అధికారపార్టీ నేతలు ఒకింత ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. కియా, డిక్సన్, టిసిఎల్, జోహో కంపెనీల వద్ద ఆయన సెల్ఫీలు దిగి నా హయాంలో తెచ్చిన పరిశ్రమలు ఇవి, మీరు ఏం తెచ్చారో చెప్పాలంటూ ప్రభుత్వానికి ఆయన సవాల్ విసిరారు. రాష్ట్రంలో మూసివేసిన అన్నా క్యాంటీన్లు, దిశ పోలీసు స్టేషన్, ఫిష్ ఆంధ్రా పాయింట్ల వద్ద సెల్ఫీలు దిగుతూ, పదునైన విమర్శనాస్త్రాలను సంధిస్తున్నారు.

**'సెల్ఫీ విత్ లోకేష్'కు అనూహ్య స్పందన**

ప్రతిరోజూ ఉదయం అభిమానులతో లోకేష్ నిర్వహిస్తున్న సెల్ఫీ విత్ లోకేష్ కార్యక్రమానికి అనూహ్య ఆదరణ లభించటం విశేషం.. ప్రతి రోజుసగటున 1000 నుంచి 1500 మంది కార్యకర్తలు, అభిమానులతో ఆయనతో ఫొటోలు దిగటం విశేషమే.. అభిమానులు ఫొటోలు దిగిన తర్వాత ఫేస్ రికగ్నషన్ టెక్నాలజీ ద్వారా నేరుగా వారి వాట్సాప్‌కు ఫొటో చేరుతుంది.. తనను కలిసేందుకు వచ్చిన ఏ ఒక్కరినీ నిరాశపర్చకుండా ఆప్యాయంగా పలకరిస్తూ ఫొటోలు దిగుతున్నారాయన..

**ప్రతి 100 కిమీకు ఓ వరం** పాదయాత్ర సందర్భంగా లోకేష్ సరికొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. ప్రతి 100 కి.మీ మజలీలో ఒక శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్నారు.. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ప్రకటిస్తున్నారు.పాదయాత్రం 8వ రోజు పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యంలో 100 కి.మీ మైలురాయి చేరుకుంది.. ఈసందర్భంగా అక్కడ కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

# ప్రమాదాలపై అప్రమత్తత అవసరం

**- అగ్నిమాపకశాఖాధికారి కొండపల్లి ప్రసాదరావు**

**పొన్నూరు, ఏప్రిల్ 19,ప్రభాతవార్త:** అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక శాఖాధికారి కొండపల్లి ప్రసాదరావు సూచించారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా బుధవారం పట్టణంలోని పలు హాస్పటల్స్ లో ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. స్థానిక ఫాతిమా వైద్యశాలలో ప్రయోగాత్మకంగా మంటలను అదుపు చేసే ప్రక్రియపై అవగాహన కల్పించారు. ప్రమాదాలు సంభవించిన వెంటనే అగ్నిమాకపశాఖ కార్యాలయానికి ఫోన్ చేసి వివరాలను తెలిజేయాలన్నారు. అవగాహన, అప్రమత్తంగా ఉన్నట్లయితే తప్పని సరిగా ప్రమాదాల బారి నుంచి తప్పుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రం సిబ్బంది, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.



# సంక్షేమం-అభివృద్ధి రెండు కళ్ళు

**పొన్నూరు, ఏప్రిల్ 19,ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమం-అభివృద్ధి రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోందని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అంబటి రాఘవయ్య అన్నారు. మండల పరిధిలోని వెల్లలూరు గ్రామంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. సర్పంచి ఇక్కుర్తి మల్లిఖార్జునరావు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మేనిపెస్టో ప్రకారం ప్రజలకిచ్చిన వాగ్దానాలను తు.చ తప్పకుండా అమలు చేసిన ఘనత జగన్మోహనరెడ్డిదేనన్నారు. ప్రజా సంకల్పయాత్రలో ప్రజల సాధక బాధలను దగ్గర నుండి చూసిన జగన్మోహనరెడ్డి వారి అభ్యున్నతికి నవరత్నాలను రూపొందించారన్నారు. గతంలో ఎన్నడూ జరగని విధంగా సంక్షేమం జగన్ పాలనలో జరిగిందని ప్రజలంతా విశ్వసిస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలు జగన్మోహనరెడ్డికి వస్తున్న పేరును చూసి ఓర్వలేక, మనకు ఇక అధికారం రాదనే అభద్రతా భావంతో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. జగన్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు, ఏ మేరకు ప్రజలకు లబ్ధి చేకూర్చాయో తెలుసుకొనేందుకు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇంటింటికి తిరిగి జగన్ పాలనకు సంబంధించిన పలు ప్రశ్నలను అడిగి వారి వద్ద నుంచి సమాధానాలు రాబట్టారు. గృహ యజానుల కోరిక మేరకు జగన్మోహనరెడ్డి స్టిక్కర్లను అంటించారు. మద్దతు తెలుపుతూ మిస్డ్ కాల్ చేయించారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు, గృహసారథులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# నిజాలెందుకు దాచారు?

≫ సమయంలో ఎంపి అవినాష్ రెడ్డిని కూడా అరెస్టు చేసేందుకు సిబిఐ సిద్ధమవుతున్న తరుణంలో ఆయన తెలంగాణ హైకోర్టును ఆశ్రయించి ఈ నెల 25వ తేదీ వరకు అరెస్టు కాకుండా మధ్యంతర ఉత్తర్వులు పొందడం విదితమే. అయితే ఈ క్రమంలో ఏప్రిల్ 25వ తేదీ వరకు సిబిఐ విచారణకు నిత్యం హాజరు కావాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో అవినాష్ రెడ్డి బుధవారం ఉదయం 11 గంటల సమయంలో కోఠిలోని సిబిఐ కార్యాలయానికి న్యాయవాదులతో కలిసి హాజరయ్యారు. అవినాష్ రెడ్డి సిబిఐ కార్యాలయానికి హాజరైన సమయంలోనే చంచల్‌గూడ జైల్లో వున్న భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను వైద్య పరీక్షల తరువాత కోఠిలోని సిబిఐ కార్యాలయానికి తరలించారు. అనంతరం మొదట ముగ్గురిని వేరు వేరుగా విచారించారు. ఈ క్రమంలో అ వినాష్ రెడ్డిని విచారించిన సమయంలో ఆయన వెల్లడించిన సమాచారం ఆధారంగా భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు ప్ర శ్నించారు. సిబిఐ అధికారుల విచారణలో వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడుగా అప్రూ వర్‌గా మారిన దస్తగిరి వాంగ్మూలంపైనే అధికారు లు ప్రశ్నలు సంధించినట్లు తెలిసింది. వివేకా హత్యకు గురికాగా ఆయన గుండెపోటుతో మరణించినట్లు ఎందుకు అబద్ధం చెప్పాల్సి వచ్చిందని అవినాష్ రెడ్డితో పాటు భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు పదే పదే ప్రశ్నించారని తెలిసింది. వివేకానంద రెడ్డిని హత్య చేసేందుకు 40 కోట్ల రూపాయల డీల్ కుదిరిందని దస్తగిరి చెబుతున్న దాం ట్లో నిజాలు ఎంతవరకు వున్నాయి...? ఈ నిధులు ఎవరు సమకూ ర్చారు...? ఇం దులో ఎవరి వాటా ఎంత వరకు వుంది...? అనే అంశాలపై సిబిఐ ముగ్గురిని ప్ర శ్నించిందని తెలిసింది. వివేకా హత్య కేసులో కీలక నిందితుడైన సునీల్ యాదవ్‌కు కోటి రూపాయలు బదిలీ చేసింది ఎవరు...?ఈ డబ్బులు అప్పటికప్పుడు ఎవరు సమకూ ర్చారు...? అని సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డితో పాటు భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను ప్రశ్నిం చారని సమాచారం. వివేకా హత్య జరిగిన రోజున భాస్కర్ రెడ్డి రెండు సెల్‌ఫోన్లు ఎందుకు స్విచాఫ్ చేశారు...? దీని వెనుక గల కార ణాలు ఏమిటీ...? అని సిబిఐ అధికారులు భాస్కర్ రెడ్డితో పాటు ఉదయ్ కుమార్ రెడ్డిని ప్రశ్నించినట్లు సమాచారం. దీంతో పాటు వివేకా హత్య జరిగిన ముందు రోజున శివశంకర్ రెడ్డి, ఎర్ర గంగిరెడ్డి, ఉమాశంకర్ రెడ్డిలు, సునీల్ యాదవ్‌లు మీ ఇంట్లో ఎందుకు వున్నారు...? అనే విషయాలపై అవినాష్ రెడ్డితో, భాస్కర్ రెడ్డిలను సిబిఐ అధికారులు ప్రశ్నించి నట్లు తెలిసింది. వివేకా హత్య కేసులో ఉదయ్ కుమార్ రెడ్డితో మీకున్న సంబంధాలు ఏమిటీ...? ఈ క్రమంలో అవినాష్ రెడ్డిని విచారించిన స మయంలో ఆయన వెల్లడించిన సమాచారం ఆధారంగా భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు ప్రశ్నించారు. సిబిఐ అధికారుల విచారణలో వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడుగా అప్రూ వర్‌గా మారిన దస్తగిరి వాంగ్మూలంపైనే అధికారులు ప్రశ్నలు సంధించినట్లు తెలి సింది. వివేకా హత్యకు గురికాగా ఆయన గుండెపోటుతో మరణించినట్లు ఎందుకు అబద్ధం చెప్పాల్సి వచ్చిందని అవినాష్ రెడ్డితో పాటు భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు పదే పదే ప్రశ్నించారని తెలిసింది. వివేకానంద రెడ్డిని హత్య చేసేందుకు 40 కోట్ల రూపాయల డీల్ కుదిరిందని దస్తగిరి చెబుతున్న దాం ట్లో నిజాలు ఎంతవరకు వున్నాయి...? ఈ నిధులు ఎవరు సమకూర్చారు...? ఇందులో ఎవరి వాటా ఎంత వరకు వుంది...? అనే అంశాలపై సిబిఐ ముగ్గురిని ప్ర శ్నించిందని తెలిసింది. వివేకా హత్య కేసులో కీలక నిందితుడైన సునీల్ యాదవ్‌కు కోటి రూపాయలు బదిలీ చేసింది ఎవరు...? ఈ డబ్బులు అప్పటికప్పుడు ఎవరు సమకూర్చారు...? అని సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డితో పా టు భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను ప్రశ్నించారని సమాచారం. వివేకా హత్య జరిగిన రోజున భాస్కర్ రెడ్డి రెండు సెల్‌ఫోన్లు ఎందుకు స్వి చాఫ్ చేశారు...? దీని వెనుక గల కార ణాలు ఏమిటీ...? అని సిబిఐ అధికారులు భాస్కర్ రెడ్డితో పాటు ఉదయ్ కుమార్ రెడ్డిని ప్రశ్నించినట్లు సమాచారం. దీంతో పాటు వివేకా హత్య జరిగిన ముందు రోజున శివ శంకర్ రెడ్డి, ఎర్ర గంగిరెడ్డి, ఉమాశంకర్ రెడ్డిలు, సునీల్ యాదవ్‌లు మీ ఇంట్లో ఎందుకు వున్నారు...? అనే విషయాలపై అవినాష్ రెడ్డితో, భాస్కర్ రెడ్డి, ను సిబిఐ అధికారులు ప్రశ్నించినట్లు తెలిసింది.

# వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తా

**- మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు**

**గిద్దలూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త** వెలుగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన నేనే ఆ ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు సాగు నీరు, ప్రజలకు త్రాగునీరు అందిస్తానని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు అన్నారు. గిద్దలూరు టిడిపి ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమంలో చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 2014లో అధికారంలోకి వచ్చిన టిడిపి వెలుగొండను పరుగులు పెట్టించిందన్నారు. 95 శాతం పూర్తయిన వెలుగొండను నాలుగేళ్ళుగా అధికారంలో ఉన్న ప్రభుత వ్ం 5 శాతం పనులను పూర్తి చేయలేకపోయిందన్నారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేయని ప్రభుత్వం మూడు రాజధానులను కడుతోందని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీ 2024లో అధికారంలోకి వస్తోందన్నారు. మొదటి ప్రాధాన్యతగా వెలుగొండను పూర్తి చేస్తానన్నారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు చేసి అభివృద్ధికి నాంది పలుకుతానన్నారు. పోలవరం ప్రాజెక్టు తన హయాంలో 72 శాతం పూర్తయిందనా న్నరు. పోలవరం రివర్స్ టెండరింగ్‌తో 2 వేల కోట్ల అదనపు భారం పడిందన్నారు. ఆ ప్రాజెక్టును జగన్ గోదారిలో కలిపాడన్నారు. 2019లో టిడిపి గెలిచి ఉంటే పోలవరం పూర్తి అయి ఉండేదన్నారు. నదుల అనుసంధానంతో రాయలసీమ ప్రాంతానికి లబ్ది చేకూరేదన్నారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల ఊసే లేదన్నారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ప్రభుత్వంపై తిరుగుబావుటా ఎగిరిందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని, ఆదాయం తగ్గిందన్నారు. ఉచితంగా ఇచ్చే ఇసుక బంగారంగా మారిందని.. వైకాపా నాయకులకు వరంగా మారి నేడు రాష్ట్రంలో ఇసుక దోపిడి జరుగుతుందన్నారు. 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు కష్టాల పాలవుతునా న్నరన్నారు.

# తాళపత్ర గ్రంధాల భద్రతకు భవనం

**- స్థలం పరిశీలించిన టిటిడి**

**తిరుమల,ఏప్రిల్ 19ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో భద్రపరచిన ఎంతో విలువైన ,విశిష్టత ఉన్న తాళపత్ర గ్రంధాలను భావితరాలకుఅందించే దిశగా అవసరమైన భవన నిర్మాణం దిశగా టిటిడి అడుగులేస్తోంది. ఈ భవన నిర్మాణం ఎస్వీ వేదవిశ్వవిద్యాలయంలో పరిశధన భవనం వెనుకవైపున ఉన్న ఖాళీస్థలం ఈ భవన నిర్మాణానికి అనుకూలంగా ఉంటుందని అధికారులు ప్రాధమికంగా నిర్ణయించారు. తాళపత్ర గ్రంధాలను 500 సంవత్సరాలవరకు సురక్షితంగా ఉండేలా భద్రపరచాలని రెండు రోజుల క్రిందట టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆదేశించడంతో అధికారబృందం ఈ స్థలం బుధవారం పరిశీలించింది. తాళపత్ర గ్రంధాలను భద్రపరచడానికి జీవన్‌ట్రస్ట్ ఆర్థిక సహకారంతో దీన్ని ఏర్పాటుచేస్తున్న విషయం విదితమే. టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న మ్యాన్‌స్క్రిప్ట్ ప్రాజెక్టులోస్కాన్‌చేసిన తాళపత్ర గ్రంధాలు 500 ఏళ్ళు గడిచినా చెక్కుచెదరని విధంగా భద్రపరచాలని ,అందుకు అవసరమైన అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిం చాలని నిర్ణయించారు. వేలాది తాళపత్ర గ్రంధాలను స్కాన్‌చేసి వాటిని స్కాలర్స్‌ద్వారా గ్రంధీకరణ చేస్తున్నారు. టిటిడి జెఇఒ సదాభార్గవి, వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, సిఇ నాగేశ్వరరావు, ఎస్టేట్ విభాగం ఓఎస్‌డి మల్లిఖార్జున. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య రాధేశ్యామ్ పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సహాయకుల పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

**పొన్నూరు, ఏప్రిల్ 19,ప్రభాతవార్త:**

పొన్నూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా వున్న పోస్టుల భర్తీకి అర్హులైన మహిళా అభ్యర్థినుల దరఖాస్తులను కోరుతున్నట్లు సిడిపిఒ ఎస్.వెంకటరమణ తెలిపారు. పొన్నూరు మండల పరిధిలోని మూడు సహాయకురాల పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. అందుకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేశారు. పొన్నూరు మండల పరిధిలోని నండూరు-బిసి-2 అంగన్‌వాడీ కేంద్రంలోనూ, ఆరెమండ-ఓసి అంగన్‌వాడీ కేంద్రంలోనూ, ములుకుదురు-ఎస్సీ అంగన్‌వాడీ కేంద్రంలో పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. అర్హులైన అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తులను ఈ నెల 27వ తేదీ లోపు పొన్నూరు సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం వారి కార్యాలయంలో అందజేయాలని కోరారు. పుట్టినతేదీ, కుల ధృవీకరణ, విద్యార్హత, నివాస ధృవీకరణ, అదనపు అర్హతలు, పూర్వానుభవ ధృవీకరణ పత్రం, వితంతువు అయినతో భర్త మరణ ధృవీకరణపత్రం అటెస్టెడ్ కాపీలు జతచేయాలన్నారు. 2023 జూలై ఒకటో తేదీ నాటికి 21సంవత్సరాలు నిండి 35సంవత్సరాల లోపువారై ఉండాలన్నారు. పూర్తి వివరాలకు కార్యాలయం పనిచేయు వేళల్లో సంప్రదించవచ్చని తెలిపారు.

# బోదనాపద్ధతుల్లో ఆధునికత పెరగాలి

**- బ్లెండెడ్ లెర్నింగ్ వర్క్‌షాపులో చెన్నై ప్రొఫెసర్ చంద్రమోహన్**

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్19, ప్రభాతవార్త:**

ఉన్నత విద్యా వ్యవస్థలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంను సద్వినియోగం చేసుకుని బోదనాపద్ధతుల్లో మార్పులు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ఆచార్యులు ప్రొఫెసర్




ఎ.చంద్రమేహన్ సూచించారు. వర్సిటీలోని దూరవిద్యా కేంద్రం, ఎబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్, ఐక్యుఏసి విభాగాలు సంయుక్తంగా బుధవారం ఉన్నత విద్యారంగంలో బ్లెండెడ్ లెర్నింగ్ ప్రాముఖ్యతపై కార్యశాల జరిగింది. ఈ కార్యశాలకు దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ డాక్టర్ బట్టు నాగరాజు అధ్యక్షత వహించారు. కీలకోపన్యాసకులుగా పాల్గొన్న ఆచార్య చంద్రమోహన్ మాట్లాడుతూ ఉన్నత విద్యాసంస్థల్లో పనిచేస్తున్న అధ్యాపకులు సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టిసారించాలన్నారు. తద్వారా విద్యార్థులను నూతన ఆవిష్కరణల దిశగా పయనించేలా చేయాలన్నారు. బోదనా సామర్థ్యాలను, అభ్యసన అంశాలను, భావవ్యక్తీకరణ విషయాలను కూలంకుషంగా అధ్యయనం చేయాలన్నారు. కోవిడ్-19 తర్వాత ప్రపంచవ్యాప్తంగా అన్ని విద్యాసంస్థల్లో నూతన సాంకేతిక పద్ధతుల్లో ఉపాధ్యాయులు, విద్యార్లుఉ ఇంటినుంచే తరగతుల నిర్వహణ, పరీక్షలు, మూల్యాంకనం, ఫలితాల ప్రకటన వరకు డిజిటల్ విధానంలో ఎంతో సామర్థ్యంతో నిర్వహించారన్నారు. జాతీయ నూతన విద్యావిధానం, డిజిటల్ ఇండియా కూడా బ్లెండెడ్ లెర్నింగ్ అనే కార్యచరణను అమలుచేస్తున్నారన్నారు. దీనిలో బాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లు అందించి డిజిటల్ లెర్నింగ్‌కు చర్యలు తీసుకుంటుందన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం కూడా రాష్ట్రప్రభుత్వ ఆలోచనలు అనుగుణంగా సమర్థవంతంగా విద్యార్థులకు తరగతుల నిర్వహణ, మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యశాలలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య చల్లపల్లి స్వరూపరాణి, ఇంజనీరింగ్ అధ్యాపకులు డా॥గోపీకృష్ణ, ఎంబిఏహెచ్ఎ విభాగం అధ్యాపకులు డా॥శ్రీనివాస్, డా॥ప్రసాద్, విద్యావిభాగం అధ్యాపకులు డా॥యం.వసంతరావు, సిడిఇ నుంచి డా॥శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# 2020కోట్లు ఏమయ్యాయి?

**ఏపీ ఛాంబర్ పంచాయతీరాజ్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్**

నెల్లూరు, ఏప్రిల్19 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్, ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి నెల్లూరు జిల్లాల సర్పంచ్‌ల సమావేశం బుధవారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని ఓ హోటల్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏపీ ఛాంబర్ పంచాయతీరాజ్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, లక్ష్మీముత్యాలరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పట్ల వ్యవహరిస్తున్న తీరు నిరంకుశత్వాన్ని తీవ్రంగా ఖండించారు. 15వ ఆర్థిక సంఘం ద్వారా 22-23ఏడాదికి గాను కేంద్రం గ్రామ పంచాయతీలకు కేటాయించిన వేలాది కోట్ల రూపాయలు నిధులు విడుదల అయ్యాయని, గతంలో రూ.8,660కోట్లు దొంగిలించినట్లే ఈ నిధులను కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం దోచేసిందని వారు ఆరోపించారు. రాష్ట్రంలోని 12918 గ్రామ పంచాయతీల సర్పంచులు ఎవ్వరు పంచాయతీల కరెంటు బిల్లులు కట్టవద్దని, దానిని కేంద్ర ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి 14, 15వ ఆర్థిక సంఘాల ద్వారా పంచాయతీలకు పంపించిన రూ.8,660కోట్లను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళించిందన్నారు. తన సొంత అవసరాలకు వాడేసుకుందని ఆరోపించారు. అదేమంటే ఆ డబ్బులు కరెంటు బకాయిల కింద జమ చేసుకున్నామని చెపుతూనే మరలా కరెంటు బిల్లులు కట్టమని సర్పంచ్లపై అధికారులు ఒత్తిడి తీసుకొస్తున్నారని, అయినా అసలు గత ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలకు ఉచిత విద్యుత్తి ఇచ్చారని, ఈ ప్రభుత్వం దానిని విస్మరిస్తూ ఏవో కుంటి సాకులు చెపుతూ పంచాయతీలకు కేంద్రం పంపిన నిధులు అన్నీ కూడా దారి మళ్ళించేసిందని వారు మండిపడ్డారు. కొత్తగా కేంద్రం కేటాయించిన రూ.2020 కోట్లు గతంలో రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళించిన రూ.8,660కోట్లను వెంటనే మా పంచాయతీల ఖాతాల్లో జమ చేయాలని, అలాగే గ్రామ పంచాయతీల ఖాతాల్లో ఉన్న అన్ని రకాల నిధులను కరెంటు బిల్లుల కింద జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం సర్పంచులను పూర్తిగా విధులు, నిధులు లేకుండా ఉత్సవ విగ్రహాలుగా మార్చేసిందని విమర్శించారు. నిధులను తక్షణమే గ్రామ పంచాయతీల ఖాతాల్లో జమ చేయని పక్షంలో ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. అనంతరం ఉమ్మడి నెల్లూరు జిల్లా సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన సంఘం అధ్యక్షుడు ఎన్.శివకుమార్, రాష్ట్ర సర్పంచుల సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగేంద్రప్రసాద్‌రెడ్డి, డికె.శ్రీనివాసన్, గోపిరెడ్డి పావని, సింగంశెట్టి.సుబ్బరామయ్య, చుక్క.ధనుంజయ యాదవ్, వానపల్లి.ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సాంఘీక సేవలకు మలబార్ అధిక ప్రాధాన్యత

**గుంటూరు విద్య, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :**

మలబార్ గ్రూప్ ప్రారంభించినప్పటి నుండి కార్పొరేట్ సామాజిక బాధ్యత అనేది ఒక ప్రాధమిక నిబద్ధతగా పాటిసు ్తందనీ ఆ సంస్థ చైర్మన్ పేర్కొన్నారు.సంస్థ యొక్క ప్రధాన వ్యాపార కార్యకలాపాల్లో పర్యావరణ సామాజిక మరియు పాలన సుత్రాలను సమగ్రంగా అమలు పరుస్తుంది.మలబార్ గ్రూప్ యొక్క సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆరోగ్యం,విద్య,మహిళా సాధికారిత,గృహానిర్మాణం,ఆకలి లేని ప్రపంచం మరియు పర్యావరణ ముఖ్యాంశాలుగా కొనసాగుతున్నాయి.సామాజిక స్పృహ కలిగి మరియు బాధ్యతాయుతమైన సంస్థగా ఉండడానికి భాద్యత మరియు స్థిరత్వ సమ్మేళనం ద్వారా సంస్థ యొక్క ఈఎస్‌జి లక్ష్యాలు కాలానుగుణంగా బలోపేతం చేయబడుతున్నవి వివిధ దేశాల్లో మలబార్ గ్రూప్ అర్జించిన లాభాల్లో 5శాతం ఆయా దేశాల్లో సామాజిక సేవా కార్యక్రమాలకు ఉపయోగిస్తుందని పేర్కొన్నారు.ప్రముఖ బాలీవుడ్ సినీ తార ఆలియభట్‌ను తమ కొత్తబ్రాండ్ అంబాసిడర్‌గా నియమించినట్లు పేర్కొన్నారు.

# పబ్బాపురం భూ రిజిస్ట్రేషన్ గోల్‌మాల్‌పై విచారణకు కడప కలెక్టర్ ఆదేశాలు

**రిజిస్ట్రేషన్‌శాఖ ఉన్నతాధికారులు విచారణకు ఉత్తర్వులు**

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త** కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలం పబ్బాపురంలో శోత్రియం భూములు అక్రమ రిజిస్ట్రేషన్‌పై జిల్లా కలెక్టర్ విజయరామరాజు విచారణకు ఆదేశించినట్లు తెలుస్తోంది. అలాగే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌శాఖ ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై నివేదిక పంపాలని కడప జిల్లా అధికారులను ఆదేశించినట్లు సమాచారం. బుధవారం 'వార్త' దినపత్రికలో భూ రిజిస్ట్రేషన్‌లో గోల్‌మాల్, 50 కోట్ల విలువైన భూములకు నకిలీ పత్రాలు' శీర్షికన వార్త కథనం వెలువడిన విషయం తెలిసిందే. ఇప్పటికే కడప కలెక్టర్‌కు పబ్బాపురం రైతులు అక్రమ రిజిస్ట్రేషన్ల వ్యవహారంపై ఫిర్యాదులు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాలతో కడపజిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌శాఖ జిల్లా రిజిస్ట్రార్ చెన్నకేశవరెడ్డి బుధవారం పబ్బాపురం గ్రామంలో పర్యటించారు. సర్వేనంబరు 119, 124, 125లలో భూములను పరిశీలించారు. బాధిత రైతులతో మాట్లాడారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో పెద్దఎత్తున అవినీతి జరుగుతున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని రైతులు జిల్లా రిజిస్ట్రార్‌ను నిలదీసినట్లు తెలిసింది. పేరు ప్రస్తావించకుండా పెద్ద పలుకుబడి ఉన్న అధికారిని తానేమి చేయగలనని రైతులను ఎదురు ప్రశ్నించినట్లు తెలిసింది. ఈ అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్టా ంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌శాఖ కడప డిఐజికి నివేదిక పంపినట్లు డిఆర్ రైతులకు వివరించారు. తన పని తాను చేశానని, ఈ అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవసారంకు సంబంధించి మీరేమి చెప్పాలనుకుంటున్నారో తన పైఅధికారి డిఐజికి చెప్పుకోవాలని చెప్పినట్లు బాధిత రైతులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా స్థానికంగా భూముల విలువ గురించి రైతులను డిఆర్ అడిగి తెలుసుకొన్నారు. రింగ్‌రోడ్డు పక్కనే ఉండడంతో 3 నుంచి 5 లక్షల వరకు సెంటు ధర పలుకుతున్న విషయం వాస్తవమేనని వారు వివరించారు. మార్కెట్ ధర తగ్గించిన విషయాన్ని కూడ రైతులను డిఆర్ అడిగినట్లు తెలిసింది. జిల్లా రిజిస్ట్రార్‌కు పబ్బాపురం భూముల అక్రమ రిజిస్ట్రేషన్‌పై స్థానిక సర్పంచ్ గంగాధర్‌రెడ్డి, ఎంపిటిసి సూర్యనారాయణరెడ్డిలు రైతుల తరపున క్షుణ్ణంగా వివరించినట్లు తెలుస్తోంది.



# వైద్య వృత్తిని అంకితభావంతో చేపట్టాలి

## రోగి నుంచి ఎంతో జ్ఞానాన్ని నేర్చుకోవాలి - జాతీయతతో వైద్యసేవలు అందించాలి- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**శ్రీకాకుళం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త** అన్ని వృత్తుల కన్నా వైద్యవృత్తి ఎంతో గొప్పదని అటువంటి వైద్యవృత్తిని అంకితభావంతో చేపట్టాలని వైద్య విద్యార్థులకు మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. శ్రీకాకుళం



రూరల్ మండలం రాగోలులోని జెమ్స్ ఆసుపత్రిలో బుధవారం 2017-2023 బ్యాచ్ విద్యార్థులకు పట్టాలు అందజేసే కార్యక్రమంలో వెంకయ్యనాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి పని చేస్తే ఇష్టంగా అనుకున్నవి సాధించుకోవచ్చనని విద్యార్థులకు సూచించారు. రోగి పుస్తకంతో సమానమని, ప్రతి రోగి వైద్యునికి ఎంతో జ్ఞానాన్ని అందిస్తారని, ఆ దృష్టితో రోగులకు వైద్య సేవలు అందజేయాలని చెప్పారు. రోగులకు అనవసర పరీక్షలు రాయకుండా వారితో మాట్లాడి అవసరం మేరకే మందులు రాయాలని చెప్పారు. విదేశాలకు వెళ్లండి జ్ఞానాన్ని పెంచుకుని తిరిగి మన దేశానికే రావాలని అన్నారు. వ్యాధి వచ్చిన తర్వాత వైద్యం అందించడం కాదు, వ్యాధుల బారిన పడకుండా యువతను చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత వైద్యులు, వైద్య విద్యార్థులపైనే ఉందని వివరించారు. ప్రస్తుత కాలంలో క్యాన్సర్, డయాబెటిస్, స్థూలకాయం వంటివి అధికంగా ప్రబలుతున్నాయని ఈ వ్యాధులపై యువతను చైతన్యం చేసే దిశగా ప్రయత్నం చేయాలన్నారు. ఇంటింటికి వెళ్లి రోగాల పట్ల ప్రజలకు వివరించి వారిని ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. వైద్యవృత్తిని చేపట్టడమే నోబెల్ బహుమతి పొందడంతో సమానమని వివరించారు. గతంలో విద్య, వైద్యాన్ని అంకితభావంతో ఉచితంగా అందించే వారని, కాని నేడు అవి వ్యాపారంగా మారిపోతుండడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గొప్ప మానవత, జాతీయ భావంతో వైద్య సేవలు అందజేయాలని చెప్పారు. యువత రాజకీయాల్లోకి రండి... వ్యవస్థను బాగు చేయండి... కానీ అవినీతి రాజకీయాల్లో భాగస్వాములు కాకండని వివరించారు. నాయకుడు ప్రజల్లో తిరగాలి... ప్రజా జీవనంలో మమేకం కావాలని అటువంటప్పుడే ప్రజా సమస్యలపై పూర్తి అవగాహన కలుగుతుందన్నారు. భారతీయ సంప్రదాయాలను గౌరవించాలని, ప్రపంచానికి విశ్వ గురువు భారతదేశమని, భారతీయ సాంప్రదాయాల వైపు తిరిగి వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిరోజూ యోగా చేయాలని, యోగా అంటే మన దేహమని ప్రతి ఒక్కరు గుర్తించాలని చెప్పారు. గూగుల్ కన్నా గురువు గొప్పవాడని, సొంతంగా ఆలోచన చేయాలని, అప్పుడే మనలో జ్ఞానం రెట్టింపు అవుతుందన్నారు. అన్ని కులాలు గొప్పవేనని చెప్పారు. తెలుగుభాష ఎంతో గొప్పదని, రోగులతో తెలుగులోనే మాట్లాడాలని డాక్టర్లకు సూచించారు. మాతృభాష కళ్లు వంటిదని, ఇతర భాషలు కళ్లాద్దాలు లాంటిదని వివరించారు. భారతీయ భోజనాలను అలవాటు చేసుకోవాలన్నారు.


## చర్చి పునర్ నిర్మాణంలో కూలిన గోడ

### - ఇద్దరు కూలీలు మృతి.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

**కాకినాడ సిటీ/సామర్లకోట, ఏప్రిల్ 19, (ప్రభాతవార్త):** కాకినాడ జిల్లా సామర్లకోట బలుసుల పేటలో చర్చి పునం నిర్మాణ పనుల్లో గోడ కూలి ఇద్దరు కూలీలు మృతిచెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... సామర్లకోట పట్టణంలో హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చి పునం నిర్మాణంలో భాగంగా చర్చి ముందున్న గోడ కూల్చుతుండగా వాటి షెడ్ భీం ఒక్కసారిగా పనిచేస్తున్న కూలీలపై పడటంతో శిధిలాల కింద ఇరుక్కుని పిట్టా అర్జునరావు, మచ్చా నాగేశ్వరరావు, యడగల అబ్రహాంలు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు అతికష్టం మీద గాయపడ్డ వారికి సామర్లకోట ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా పిట్టా అర్జునరావు, మచ్చా నాగేశ్వరరావు చికిత్స పొందుతూ మృతిచెందారు. దీంతో బలుసుల పేటలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతుల కుటుంబాలను పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప , వైసిపి ఇంచార్జి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, జనసేన ఇంచార్జి తుమ్మల బాబు పరామర్శించారు.

# బాబు అంటే భరోసా - గొట్టిపాటి అంటే నమ్మకం

## - అందుకే దేశంలో సమరోత్సాహం



**అద్దంకి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీలో సమరోత్సహం ఉరకలేస్తుంది. అందుకు పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు అంటే పార్టీ కేడర్‌కు ఒక బరోసా. అద్దంకి నియోజకవర్గంలో శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అంటే ఓ నమ్మకం. అందుకే నియోజకవర్గంలోని కేడర్‌లో ఉత్సహంతో కూడిన సమరోత్సహం ఉరకలేస్తుంది. గత మహానాడు మొదలుకొని నిన్న గ్రాడ్యుయేట్ ఎన్నికలలో టిడిపి విజయంతో ఆ పార్టీలో ఒక కొత్త ఉత్సహం నెలకొన్నది. డెబ్బైపదుల వయస్సులోను అధినేత నారా చంద్రబాబు నాయుడు ఒక వైపు, యువ రక్తంతో నింపుకొని వున్న నారా లోకేష్ యువగళం యాత్ర ఒక వైపు దీనికి తోడు నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ కార్యకర్తలను, నేతలను వెన్నంటి వుండటం, ప్రతి కార్యక్రమంలోను తానంటూ వున్నానని వెన్నుతట్టి నడిపిస్తున్న తీరు అద్దంకి నియోజకవర్గంలో పార్టీ ఎన్నికల సమరం కోసం సమాయత్తం అవుతుంది. ఒకే నియోజకవర్గం నుండి వరుసగా మూడు పర్యాయాలు, మూడు పార్టీలలో మూడు గుర్తులపై విజయం సాధించడం అంటే గొట్టిపాటి రవికుమార్‌పై ప్రజలకు వున్న నమ్మకం అని చెప్పక తప్పదు. అయితే ఏ పార్టీలో వున్న కార్యకర్తని, వెన్నంటి వుండటం, ప్రజలతో మమేకమై నడవడం ఆయన నైజం. ప్రతి విషయంలోను ప్రజలకు చేరువగా వుంటూ వారి కష్ట నష్టాలను దగ్గరగా చూచి వారికి బరోసా ధైర్యాన్ని కల్పిస్తూ వారిలో ఒకరిగా కలిసి మెలసి స్వంత మనిషిగా వుండటం ఆయన రాజకీయ ప్రయాణంలో అలవరుచుకున్న సుగుణం. ఇక ప్రజలతో ఏలా అయితే నడుచుకుంటున్నాడో అదే విధంగా పార్టీ అధినేత కూడ కలిసి నడుస్తూ తన అనుభవాన్ని పంచుకుంటూ వారికి అవసరమైన సమయంలో తోడుగా వుంటూ ప్రజా జీవితంలో తన అనుభవాలను తెలియజేస్తూ ఒక రోల్ మోడల్ నేతగా టిడిపిలో గొట్టిపాటి ప్రతిభంభిస్తున్నాడు. నియోజకవర్గంలో గ్రామస్థాయి నుండి పార్టీని ఏలా పటిష్ట పరిచాడో, పదవుల నియామకాలలో ప్రతి సామాజిక వర్గానికి ప్రాధాన్యత కల్పిస్తూ కార్యకర్తలో వున్న దీక్ష, పట్టుదలను గుర్తించి, వారి వారి సామర్ధాన్నిబట్టి బాధ్యతలను అప్పగించడంలో గొట్టిపాటి ఓ దిట్టా అని నియోజకవర్గ పరిస్థితులను దగ్గరగా చూస్తున్న రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. రాష్ట్ర పార్టీలోను, జిల్లా పార్టీలోను, నియోజకవర్గ స్థాయిలోను వారి వారి సామార్థ్యాన్ని బట్టి సామాజిక వర్గాల సమతౌల్యాన్ని పాటిస్తూ అటు అద్దంకి పట్టణ పరిధిలోను, ఇటు నియోజకవర్గంలోని ఐదు మండలాలలో నేతలకు పార్టీలో ప్రాధాన్యత కల్పిస్తూ పార్టీ పదవుల నియామకాలలో ఆయన చూపిన సమతౌల్యాన్ని పరిశీలిస్తే ఎవరికైనా ఇట్టే అర్ధంమౌతుంది. సీనియర్ శాసనసభ్యులుగా తనకున్న అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని మొన్న మహానాడు దగ్గర నుండి నిన్న గ్రాడ్యుయేట్, కౌన్సిల్ ఎన్నికలు నేడు ఉమ్మడి ప్రకాశం జిల్లాలలో అధినేత పర్యటనలో పార్టీ నేతలతో మమేకమై ఆయా కార్యక్రమాలలో విజయవంతం చేయడంలో గొట్టిపాటి ముందున్నారు అనడంలో సందేహం లేదు. రానున్న రోజులలో యువగళం పేరుతో పాదయాత్ర చేస్తున్న యువ నాయకులు లోకేష్ యాత్రను కూడ ఉభయ జిల్లాలలో విజయవంతం చేయడంలో పార్టీ సమాయత్త పరిచే పనిలో గొట్టిపాటి నిమగ్నమై వున్నారు.

## వివాదాస్పద భూములకు త్వరలో విముక్తి

### ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



**విజయవాడ,ఏప్రిల్ 19 ,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని ఆలయాలు,ధార్మిక సంస్థల భూముల పరిరక్షణకు దేవాదాయ శాఖను నిర్వహిస్తున్న రాష్ట్ర ఉప మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు.దేవాదాయ భూములంటే ఎవరూ పట్టించుకోరనే భావన ఎక్కువ మందిలో ఉందన్నారు. అటువంటి వ్యక్తులకు కఠినమై రీతిలో చర్యలు తీసుకోవడం ద్వారా బదులు చెబుతామన్నారు. దేవుడి ఆస్థులను కాపాడటంపై అన్ని స్థాయిల్లోని ఉద్యోగులు ప్రత్యేక డ్రైవ్ చేయాలని నిర్ణయించామన్నారు,దేవాలయాల భూములను రక్షించే చర్యల్లో భాగంగా 4,09,000 ఎకరాలను గుర్తించినట్లు తెలిపారు.వాటికి భద్రత కల్పిస్తున్నామనా న్నరు.దేవాదాయ శాఖ ద్వారా విడుదలైన ప్రకటనలో రాష్ట్ర సంక్షేమం కోసం విజయవాడలో మే 12 నుంచి 17వ తేది వరకు చండి,రుద్ర,రాజశ్యామల,సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం నిర్వహిస్తున్నామని తెలిపారు. శాశ్వత భూహక్కు సర్వేలో భాగంగా దేవాదాయ భూములపైనా సర్వే చేయించి,రికార్డులు పారదర్శకం చేసుకొని,వివాదాలు పరిష్కరిస్తున్నామన్నారు. ఉత్తరాంధ్ర,కోస్తా ఆంధ్ర,రాయలసీమల్లోని ఒక్కో జిల్లాను నమూనాగా తీసుకొని భూములపై పూర్తి స్థాయిలో సమీక్షించామన్నారు. ఆలయాల స్థిర,చరాస్థుల వివరాలన్నీ ఆన్‌లైన్ చేసి, దేవాదాయ శాఖ సాఫ్ట్‌వేర్‌లో పొందుపరుస్తామన్నారు. దేవాదాయ భూముల్లో సాగు చేసుకుంటున్న రైతులను కొనసాగిస్తూ, వారు లీజు చెల్లించేలా చూస్తామన్నారు. కైకలూరులో దేవాదాయ శాఖకు చెందిన ఓ స్థలంలో నిర్మాణాలు కూల్చేసేలా కోర్టు ఉత్తర్వులిచ్చిందని, ఆక్కడి వాళ్ళు వేడుకోవడంతో ఏటా ఎకరాకు రూ.లక్ష చొప్పున చెల్లించేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇదే తరహాలో మిగిలిన చోట్ల అమలుకు న్యాయపరంగా అధ్యయం చేయాలని అధికారులను ఆదేశించామన్నారు.



## యూనివర్సిటీ క్రీడల్లో కిమ్స్ విద్యార్థుల ప్రతిభ

**అమలాపురం, ఏప్రిల్ 19, (ప్రభాతవార్త):** డాక్టర్ వైఎస్ఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ విజయవాడ నిర్వహించిన ఇంటర్ కళాశాల పురుషుల క్రీడా పోటీలలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కిమ్స్ మెడికల్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈనెల 12వ తేదీ నుండి 16వ తేదీ వరకు నెల్లూరు నారాయణ మెడికల్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన 2022-23 ఇంటర్ కళాశాల పురుషుల క్రీడా పోటీల్లో కిమ్స్ మెడికల్ కళాశాల విద్యార్థులు ఫుట్‌బాల్ పోటీలలో కిమ్స్ మెడికల్ కళాశాల విద్యార్థులు తృతీయ స్థానం పొంది కప్ మరియు ప్రశంసా పత్రాలు పొందారు.

## ఆలీజాన్ హత్య కేసును ఛేదించిన విజయనగరం పోలీసులు

**విజయనగరం, ఏప్రిల్20 (ప్రభాత వార్త) :** విజయనగరం పట్టణం 2వ పట్టణ పోలీసు స్టేషనులో నమోదైన ఆలీజాన్ అదృశ్యం కేసును ఛేదించి, హత్యకు గురైన ఆలీజాన్ కేసులో నలుగురు ముద్దాయిలను అరెస్టు చేసినట్లుగా 2వ పట్టణ పోలీసు స్టేషనులో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో విజయనగరం ఇన్‌చార్జ్ డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు వివరాలను వెల్లడించారు. ఏప్రిల్ 16న ఆలీజాన్ భార్య షేక్ నజీమా విజయనగరం 2వ పట్టణ పోలీసులకు తన భర్త కనిపించడం లేదని ఫిర్యాదు చేయడంతో, 2వ పట్టణ పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసు విచారణలో భాగంగా మెడికోవర్ ఆసుపత్రి వద్ద సిసి ఫుటేజ్‌ను పరిశీలించగా, ఆలీజాన్‌ను తీసుకొని పొంతపల్లి సురేష్, పడాల సంతోష్ కుమార్, పొంతపల్లి శివ మోటారు సైకిళ్ళపై వెళ్ళినట్లుగా నిర్ధారణ కావడంతో, వారి ముగ్గురిని, గేదెల సన్యాసి నాయుడులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ ప్రారంభించగా, వారు ఆలీజాన్‌ను హత్య చేసినట్లుగా అంగీకరించారని డిఎస్పీ తెలిపారు. నిందితులు తెలిపిన వివరాల మేరకు ఆలీజాన్ శవం ఉన్న ప్రాంతానికి చేరుకొని, ఆధారాలు సేకరించి, శవ పంచనామా జరిపి, సగం కాలిన శవాన్ని పోస్టుమార్టం జరిపించామన్నారు. విజయనగరం డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏప్రిల్ 15న రాత్రి విజయనగరం పట్టణానికి చెందిన లక్ష్మణరావు అనే వ్యక్తి రింగురోడ్డులోని ఒక బార్‌కు వెళ్ళి మద్యం సేవించి, అక్కడ పని చేసే సిబ్బందితో గొడవ పడడంతో, బార్ మేనేజరుగా పని చేస్తున్న గేదెల సన్యాసినాయుడు (ఎ-4) వచ్చి లక్ష్మణరావును కర్రతో కొట్టడంతో అతనికి గాయాలయ్యాయి. సదరు వ్యక్తిని కొంతమంది విజయనగరం పట్టణంలోని మెడికోవర్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం జాయిన్ చేసారు. గాయపడ్డ లక్ష్మణరావును పరామర్శించేందుకు విజయనగరం పట్టణం గెడ్డవీధికి చెందిన షేక్ ఆలీజాన్ (33) అనే వ్యక్తి మెడికోవర్ ఆసుపత్రికి వచ్చారు. అదే సమయంలో లక్ష్మణరావును గాయపర్చిన విషయాన్ని గేదెల సన్యాసినాయుడు అతని స్నేహితుడైన పొంతపల్లి సురేష్ (ఎ-1)కు తెలిపి, సహాయం కోరగా, పొంతపల్లి సురేష్ (32 సం.లు, బోయవీధి),

అతని తమ్ముడు పొంతపల్లి శివ (30 సం.లు, కొత్తవీధి), పడాల సంతోష్ కుమార్ (29 సం.లు, రౌతువీధి)కి చెందిన వారితో కలసి మెడికోవర్ ఆసుపత్రికి చేరుకున్నారు. లక్ష్మణరావును కొట్టిన విషయమై మాట్లాడేందుకుగాను షేక్ ఆలీజాన్‌ను తీసుకొని పొంతపల్లి సురేష్ (ఎ-1) పొంతపల్లి శివ (ఎఖ3), పడాల సంతోష్ కుమార్ (ఎఖ2) మోటారు సైకిళ్ళపై ధర్మపురి రోడ్డులో లేఖఅవుట్ వద్దకు వెళ్ళి, మద్యం సేవించారు. ఈ సమయంలో వారి మధ్య గొడవ పెరిగి, ఆలీజాన్‌ను పొంతపల్లి సురేష్ మద్యం బాటిల్ పగులగొట్టి బాటిల్‌తో కొట్టి, అతని గొంతుపై బాటిల్‌తో కోయడంతో, ఆలీజాన్ అక్కడికక్కడే చనిపోయాడు. అనంతరం, ఆలీజాన్ శవాన్ని మాయం చెయ్యాలనే ఉద్దేశ్యంతో మోటారు సైకిల్‌పై ఎక్కించుకొని, ఏప్రిల్ 15/16 రాత్రి ధర్మపురి రోడ్డు మీదుగా, ఐనాడ జంక్షన్ వెళ్ళి, అక్కడ నుండి యూటర్న్ తీసుకొని సత్యన్నారాయణపురం మీదుగా చిన్నాపురం లేఅ వుట్ వద్ద తీసుకొని, శవాన్ని పాతిపెట్టాలని భావించారు.

# శ్రీకాకుళం జిల్లాలో పలు అభివృద్ధి పనులకు సిఎం శంకుస్థాపనలు



**శ్రీకాకుళం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త** ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెం తీరంలోరూ.365.81 కోట్లతో ఫిషింగ్‌హార్బర్‌కు, గొట్టా బ్యారేజ్ నుంచి హిరమండలం రిజర్వాయర్‌కు రూ.176.35 కోట్లతో వంశధార లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు రూ.852 కోట్ల వ్యయంతో మహేంద్రతనయ ప్రాజెక్ట్ అఫ్‌షోర్ రిజర్వాయర్ ప్రాజెక్టు పనులకు కూడా శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి.కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం, రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ, పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వైద్యరంగంలో దేశానికి ఎపి రోల్‌మోడల్

## ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి కృష్ణబాబు

### - ఎపిలో ఈ యేడాది నుంచి 5 వైద్యకళాశాలలు ప్రారంభం

### - విజయనగరం వైద్యకళాశాలకు అనుమతి లభ్యం

**విజయవాడ,ఏప్రిల్ 19 ,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ వైద్యరంగంలో దేశానికే రోల్‌మోడల్‌గా ఉందని వైద్య,ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఎం తిరుమల కృష్ణబాబు అన్నారు. వైద్య,ఆరోగ్య శాఖలో కుదిరిన ఒప్పందం ప్రకారం ఎకో ఇండియా..వైద్య సిబ్బందికి విధుల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విజయవాడలో ఏర్పాటు చేసిన రెండురోజుల అవగాహనా సదస్సులో కృష్ణబాబు మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్నది సీఎం జగన్ ఉద్దేశమన్నారు.ఆ దిశలో అందరు



బోధించాలి,అందరు నేర్చుకోవలి విధనాంపై దృష్టి సారించడం జరిగిందనాక్నరు.జాతీయ ఆరోగ్యమిషన్ ఆంధ్రప్రదేశ్, ఎకో ఇండియా భాగస్వామ్యంతో కార్యచరణ ప్రణాళికను చేపట్టిందన్నారు.సిబ్బంది సామర్థ్యం పెంచే విధంగా ఎకో ఇండియా ఆధ్వర్యంలో ఎకో ప్రాజెక్టుపై నిర్వహించే దిశలో విజయవాడలో రెండురోజుల సదస్సును ఏర్పాటు చేసామన్నారు.ఆరోగ్య రంగంలో ఈ శిక్షణ మంచి ఫలితాలను ఇస్తుందన్నారు.ఈ శిక్షణ పెందడం ద్వారా గర్భిణిలు,పాలిచ్చే తల్లులు,బీపీఈ, షుగర్, క్యాన్సర్ బాధితులకు నాణ్యమైన వైద్యసేవలు అందించే విధంగా శిక్షణ ఉంటుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ విధానంపై కుడా వైద్య సిబ్బందికి శిక్షణ ఇస్తామన్నారు.పిజీ వైద్య విద్యలో సీటు సాధించాలన్న ఉద్దేశ్యంతో ఏంబిబిఎస్ విద్యార్థులు ప్రాక్టికల్స్‌కు ప్రాధాన్యం ఇవ్వడం లేదని రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి కృష్ణబాబు ఆందోళన వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయం నిర్వహించే ప్రాక్టికల్స్‌లో 50 శాతం మంది అనుత్తీర్ణులవుతున్నారని పేర్కొన్నారు. ఉన్నత విద్యలో సీటు సాధించే సన్నద్ధతకు ఎంత ప్రాధాన్యమిస్తున్నారో,ఎంబిబిఎస్ చదువుకూ అందే ప్రాధాన్యమివ్వాలని వారికి సూచించారు.

వైద్య విద్యలో అరకొర చదువుల వల్ల ప్రమాణాలు దెబ్బతింటున్నాయన్నారు.వార్డు బాయ్ నుండి వైద్యాధికారి వరకు ఎకో ఇండియా ద్వారా పునశ్చరణ తరగతులు జరుగుతాయన్నారు. అత్యవసర కేసులకు ఆస్పత్రుల్లో చికిత్స అందించే వ్యవస్థ ఇంకా మెరుగుపడాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాష్ట్రం లోని అయిదు కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 2023-24 విద్యా సంవత్సరం నుండి తరగతుల ప్రారంభానికవసరమైన మౌలిక సదుపాయాల కల్పనను జూన్ నాటికి పూర్తి చేస్తామని జాతీయ వైద్య కమీషన్‌కు 'అండర్ టేకింగ్ లేఖను' అందచేశామన్నారు.

ఇందులో భాగంగా జాతీయ వైద్య మండలి మలి విడత తనిఖీలు రాజమహేంద్ర వరం, ఏలూరు, మచిలీపట్నం,నంద్యాలల్లో జరుగుతున్నాయన్నారు. విజయనగరంలో వైద్యకళాశాల ప్రారంభానికి అనుమతులు లభించాయన్నారు. జాతీయ ఆరోగ్యమిషన్ సంచాలకులు,ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమీషనర్ జె.నివాస్.ఎకో ఇండియా వైస్ ప్రెసిడెంట్ సందీప్ భల్లా,ప్రజారోగ్య,కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ వెమిరెడ్డి రామిరెడ్డి,హెల్త్‌మిషన్ ఎస్పీఎం డాక్టర్ వెంకట రవికిరణ్,సీఇవో గణపతిరావు,రాష్ట్ర ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఎల్‌బిఎస్‌హెచ్ దేవి,అడిషినల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్‌కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దుర్మార్గపు పాలన నుండి విముక్తి పొందాలి

## బిసి సంక్షేమం కోసం టిడిపి అధికారంలోకి రావాలి

### టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చంనాయుడు

**నెల్లూరు 19 ప్రభాతవార్త-వైద్యం:** వైసీపీ సైకో పాలనతో ప్రజలు తీ వ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ దుర్మార్గపాలనకు చరమగీతం పాడాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చంనాయుడు పేర్కొన్నారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాలోని కేవిఆర్ పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న కస్తూరిదేవి గార్డెన్స్‌లో టిడిపి అధ్వర్యంలో నిర్వహించిన బీసీ ఐక్య కార్యచరణ రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. తొలుత మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అచ్చంనాయుడు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బీసీలను ఐక్యం చేసేందుకు రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్రం వచ్చి 72ఏళ్ల పూర్తయినా బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు కేవలం ఓటు బ్యాంకులుగానే చూస్తున్నారని ఏ రాజకీయ పార్టీ కూడా బీసీల సమగ్ర అభివృద్ధికి కృషి చేయడం లేదన్నారు. 1982లో టిడిపి ఏర్పాటు చేసి మహానేత ఎన్టీరామారావు బీసీల అభ్యున్నతి కోసం తొలిసారిగా శ్రీకారం చుట్టారన్నారు. ఆర్ధికంగా సామాజికంగా రాజకీయంగా ఎదిగేందుకు ఎన్టీఆర్ బీసీలకు ఎన్నో అవకాశాలు కల్పించారని తెలిపారు. 2019లో కొన్ని కారణాలవల్ల బీసీలు వైసీపీకి జై కొట్టడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి



అధికారంలోకి వచ్చారన్నారు. వైసీపీ పాలనలో బీసీలు అణగదొక్కుతున్నారని కులాల మధ్య చిచ్చు పెడుతూ సైకో పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. 140బీసీ కులాలు ఉనా న్నయని కుల జీవన పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలియదని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డికి బీసీలు అంటే కోపమని బీసీల మధ్య చిచ్చుపెట్టేందుకే కార్పొరేషన్‌లో విభజన చేపట్టారని, 54 కార్పొరేషన్ ఏర్పాటు చేసినా నిధులు ఇవ్వలేదని విమర్శించారు. బీసీనాయకులపై దాడులు, అరెస్టులు, హత్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. స్వయానా తనపై అక్రమ కేసులు బనాయించి మరోబీసీ మంత్రి అయిన రవీంద్రను సైతం జైలుకు పంపారని విమర్శించారు. బీసీలకు అండగా ఉండే టీడీపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆ దిశగా బీసీ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీసీలకు మేలు జరుగుతుందని అన్నారు. కొన్ని బీసీ కులాల్లో ఎస్సీ,
ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆందోళన చేస్తున్నారని వీటన్నింటిని పరిగణలోకి తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా 54సాధికార కమిటీల
ద్వారా సమగ్ర అధ్యయనం చేసి బీసీలకు తగిన న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## అక్షయ తృతీయ శ్రీ మహాలక్ష్మి యాగం

### - శంకర జయంతి రోజున నగరోత్సవం

**ఇంద్రకీలాద్రి, ఏప్రియల్ 19, ప్రభాతువార్త' :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో ఈ నెల 23 (ఆదివారం) శోభకృతు నామ సంవత్సరం అక్షయ తృతీయ సందర్భంగా చిన్న రాజగోపురం వద్ద శ్రీ వినాయకస్వామి ఆలయం ఎదుట ఆర్జిత సేవగా శ్రీ మహాలక్ష్మి యాగం ఉదయం 9 గంటల నుండి నిర్వహించుటకు నిర్ణయించడమైనది. ఈ యాగమునకు దంపతులకు రూ.1,000/-లు టికెట్ ధర నిర్ణయించడమైనది. ఈ ఆర్జిత సేవలో పాల్గొన్న ఉభయదాతలకు ప్రసాదముగా శేషవస్త్రము-1, రవిక-1, పెద్ద లడ్డు-1, చక్ర పొంగలి-250 గ్రా, పులిహోరం-250 గ్రా అందజేయబడుతుందనా న్నరు. శంకర జయంతి (మంగళవారం) రోజున సాయంత్రం 5 గంటలకు లోక కల్యాణార్ధం, హిందూ ధర్మ ప్రచార నిమిత్తం నగరోత్సవం నిర్వహించుటకు నిర్ణయమైనది. ఈ నగరోత్సవం మల్లిఖార్జున మహామండపము నుండి బయలుదేరి కనకదుర్గానగర్, రథం సెంటర్, బ్రాహ్మణవీధి, కోమలవిలాస్ సెంటర్, సామారంగం చౌక్, రథంసెంటర్ మీదుగా తిరిగి మహా మండపమునకు చేరుకుంటుందని, ఈ నగరోత్సవంలో విరివిగా పాల్గొనవలసినదిగా భక్తులు ఆహ్వానిస్తూ, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానములో నిత్యము నిర్వహించే నిరతాన్నదాన పథకమునకు విజయవాడకు చెందిన పి.పరమేశ్వరరావు, కుటుంబసభ్యులతో కలసి రూ.1,01,116/-లు విరాళమును ఆలయ అధికారులకు అందచేశారు. వారికి అమ్మవారి దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేసి ప్రసాదము, శేష వస్త్రం అందచేశారు.

## మహిళల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి

### - రాష్ట్రపురపాలక,పట్టణాభివృద్ధి మంత్రి ఆదిమూలపు సురేష్

**యర్రగొండపాలెం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి మహిళల పక్షపాతని రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపుసురేష్ అన్నారు. బుధవారం స్థానిక స్త్రీశక్తి భవన్ వద్ద ఏర్పాటు చేసిన ఫుడ్‌ప్రాసింగ్ యూనిట్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాలల్లో అభివృద్ధి చెందాలన్న ఉద్దేశ్యంతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని రాజకీయంగా ఎదిగేందుకు ముఖ్యమంత్రి తన క్యాబినేట్‌లో మహిళలకు అగ్రస్దానం కల్పించారన్నారు. మహిళలు తీసుకున్న రుణాలనున సకాలంలో చెల్లించినట్లయితే బ్యాంకర్లు రెట్టింపు రుణాలు ఇచ్చేందుకు ముందుకు వస్తారన్నారు.



తీసుకున్న రుణాలను సద్వినియోగంచేసుకుని జీవన ప్రమాణాలు పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. విరివిగా రుణాలు ఇచ్చి వ్యాపారపరంగా మహిళలను ప్రోత్సహిస్తున్న య ర్రగొండపాలెం, అమానిగుడిపాడు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్లు ఎస్.చంద్రశేఖర్, జి.నాగరాజులను మంత్రి సురేష్ శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. పీఎంఎఫ్‌ఎంఈ పథకం కింద మంజూరైన రూ.10.50లక్షల విలువచేసే 10యూనిట్లను ఆయన పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో యంపిపి దొంత కిరణ్‌గౌడ్, జడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, మండల పార్టీ అధ్యడుడు కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, డీఆర్‌డీఏ-వైఎస్సార్ క్రాంతిపథం ఏరియా కోఆర్డినేటర్ కె.లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాపూరు ఎంపిడిఒపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఎంపిపి

**రాపూరు(నెల్లూరు), ఏప్రిల్19 ప్రభాతవార్త:** ప్రజా ప్రతినిధినైన తనకు తెలియకుండా తన గదికి తాళం వేశారంటూ శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని రాపూరు ఎంపీడీఓ వీర్రాజుపై యంపీపీ కుమ్మరగుంట ప్రసన్న బుధవారం రాపూరు మండల పర్యటనకు వచ్చిన కలెక్టర్ యం. హరి నారాయణన్‌క ఫిర్యాదు చేశారు. జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు చిగురుపాటి ప్రసన్నతో కలసి జగనన్న లే అవుట్ పరిశీలిస్తున్న కలెక్టర్‌ను కలుసుకున్న యంపీపీ తన గదికి అనుబంధంగా వుండే తనరెస్ట్ రూమ్‌కు తన అనుమతి లేకుండా యంపీడీఓ తాళం వేశారని ఫిర్యాదు చేశారు. తాను దళితురాలిని అనే చులకన భావంతో అధికారులు ఈ చర్యలకు పాల్పడ్డట్లు అమె తెలిపారు. తాన కార్యాలయంలో యంపీడీఓ పెత్తనం చెలాయిస్తున్నారని, వెంటనే తన గదికి తాళం వేసిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు, భవిష్యత్‌లో ఇటువంటి చర్యలు పునరావృత్తం కా కుండా చూడాలని కోరారు. దీనిపై తాను విచారించి న్యాయం చేస్తానని జిల్లా కలెక్టర్ ఆమెకు హామీ ఇచ్చారు.

# కలెక్టర్ నుండి కండక్టర్ దాకా మహిళలదే పై చేయి

**అమరావతి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కోపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు నాయకత్వ లక్షణాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత య్రేసియా సొసైటీ ప్రెసిడెంట్ కంభంపాటి నాగరాణి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా లాంఫ్ సంస్థ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్ పాల్ పాల్గొని మాట్లాడుతూ మహిళలు నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలన్నారు. నాయకత్వం అంటే నేర్చుకోవడం జ్ఞానం పెంచుకోవడం వారి యొక్క నైపుణ్యాలను కాపాడుకోవడం, ఐక్యతగా అందరూ కలిసిమెలిసి ఉండాలన్నారు. కుల,మత విభేదాలు లేకుండా అందరూ సమైక్యంగా ఒకే మాట మీద ముందుకు సాగాలన్నారు. నాయకులకు, ఈర్ష్య ద్వేషం, అసూయ ఇలాంటివి ఉండరాదన్నారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ సిస్టర్ విన్నారసి మాట్లాడుతూ మహిళలు మహారాణులని అందరూ కలిసికట్టుగా ఒకే మాట మీద నిలబడి ముందుకు వెళ్తున్నారన్నారు. కలెక్టర్ నుండి కండక్టర్ దాకా సైన్యంలో కూడా యుద్ధం చేసే మహిళలు ఎంతో మంది ఉన్నారన్నారు. మగవాళ్ళతో సమానంగా మహిళలు కూడా విమానాలు నడిపే స్థాయికి ఎదిగారన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ తండు లక్ష్మణ్, బ్యులా, మరియమ్మ, పవన్, పెదకూరపాడు, అమరావతి, క్రోసూరు మండలాల నుండి మహిళలు పాల్గొన్నారు.



# పూర్వవిద్యార్థుల చేయూత ఎంతో ఆనందదాయకం

...ఎంపి శ్రీకృష్ణదేవరాయలు

**దాచేపల్లి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** దాచేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుని వివిధ హోదాల్లో వివిధ ప్రాంతాల్లో వున్న పూర్వవిద్యార్థులు అందరూ కలిసి తమ పాఠశాల భవనమునకు రూపు రేఖలు పోకుండా చిరకాలం గుర్తుండి పోయేలా భావితరాలకు మంచి భవిష్యత్తును అందించాలనే భావనతో పాఠశాల మనకు ఏమి నేర్పించిందనేది కాకుండా మనం పాఠశాలకు మనమేం చేశాము అనే కోణంలో పూర్వవిద్యార్థులు సుమారు 40లక్షల రూపాయలతో జెడ్పీ పాఠశాలలోని 106 సంవత్సరాల క్రితం నిర్మించిన ఆఫీసు భవనమునకు ఎటువంటి మార్పులు చేయకుండా ఉన్నది వున్నట్లుగా నూతన భవనంగా సంవత్సర కాలంపాటు పాఠశాల అభివృద్ధి కమిటి క్రమించి జెడ్పీ పాఠశాలలోని ఆఫీసు భవనం పూర్తి చేసుకొని బుధవారం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, గురజాల నియోజకవర్గ శాసనసభ్యులు కాసు మహేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా చిన్నారులచే సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ఆర్థికసాయంతో పాఠశాలలోని ఆఫీసు రూపు రేఖలు పోకుండా యధాతధంగా 40లక్షలతో పున: నిర్మించడం ఆనందంగా వుందన్నారు. ఇంత మందికి విద్య నేర్పుకొనేందుకు దోహద పడిన పాఠశాలను మరువకుండా పాఠశాలకు తమ భాద్యతగా ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఒక ఊర్లో పాఠశాల బాగా వుందంటే ఆ ఊరు అభివృద్ధి చెందినట్లేనని అన్నారు. అందుకే మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్యకు, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. పాఠశాల అభివృద్ధి కమిటిని అభినందించారు. గురజాల శాసనసభ్యులు కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాలకు నాడు-నేడు ద్వారా నూతన భవనం కట్టించుకోమంటే పూర్వ విద్యార్థులు పాఠశాలలోని ఈ భవనం రూపు రేఖలు అలాగే వుండాలని నాడు-నేడు భవనంనకు పాఠశాల పక్కన వున్న స్థలాన్ని కూడా పూర్వ విద్యార్థులు కొనడం కూడా చాలా ఆనందకరమని నాడు దాతలు ఇచ్చిన స్థలంలోని పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థానంలో వుండి కూడా తాము చదువుకున్న పాఠశాలను మరువకుండా సుదూర ప్రాంతాల నుండి ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన వారందరికి ధన్యవాదాలు తెలిపారు. శాసనమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ నేను ఇదే పాఠశాలలో చదువుకున్నానని పాఠశాలకు తనవంతుగా కొన్ని గదులను ఎమ్మెల్సీగా వున్నప్పుడు మంజూరు చేసానని పాఠశాలలకున్న చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయని పూర్వవిద్యార్థులతో పంచుకున్నారు. పాఠశాలకు స్థల దాతల వంశీకులను, పాఠశాలకు ఆర్థికసాయం అందించిన అన్ని బ్యాచ్‌లు వారిని పాఠశాల అభివృద్ధి కమిటి సభ్యులను ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం పాఠశాలలోని పూర్వ విద్యార్థుల ఆర్థికసాయంతో పూన:నిర్మిచిన అఫీసు భవనాన్ని ప్రారంభించారు. ఈకార్యాక్రమంలో మండల విద్యాశాఖాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సైలజా, దాచేపల్లిజెడ్పీటిసీ మూలగొడ్ల కృష్ణకుమారి ప్రకాష్‌రెడ్డి, ఎంపిపి కటికం జయశ్రీ, దాచేపల్లి నగరపంచాయితీ ఛైర్‌పర్సన్ కొప్పల సుబ్బమ్మసాంబయ్య, కమీషనర అనిశెట్టి శ్రీవిద్య, తదితరులు పాల్గొన్నారు.





# మెదడు జబ్బుతో బాధ పడుతున్న యువకునికి సహాయం

**సత్తెనపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** మెదడు జబ్బుతో బాధ పడుతున్న యువకునికి పద్మశాలి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ సహాయం అందించింది. సత్తెనపల్లికి చెందిన అందే రమేష్ - శాలిని దంపతుల కుమారుడు మృత్యుంజయరావు మెదడు జబ్బుతో బాధ పడుతున్నారు. ఆపరేషన్ కొరకు రూ.15 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. సమాచారం తెలుసుకొని అసోసియేషన్ వారు రూ.10 వేల చెక్కును బాధిత కుటుంబసభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోలి వంశీకృష్ణ, గోరంట్ల పిచ్చయ్య, కె.కిషోర్, గురునాధరావు, గంజి వీరాస్వామి, వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# మొక్కజొన్న కు గిట్టుబాటు ధర కల్పించాలి

**రాజుపాలెం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** అకాల వర్షాలతో దిగుబడి తగ్గిన మొక్కజొన్న పంటను కనీస మద్దతు ధర రూ.2200ల చొప్పున ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని రాజుపాలెం మండల వ్యవసాయ అధికారికి టిడిపి నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు, పగడాల శ్రీనివాసరావు, జిల్లా తెలుగుయువత అధికార ప్రతినిధి షేక్.అల్లాభక్షు, నల్లబోతుల శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.



# హుస్సేన్ నగరంలో రంజాన్ తోఫా పంపిణీ

**పెదకూరపాడు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** మండల పరిధిలోని హుస్సేన్‌నగరం గ్రామంలో మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరి సోమరీమణులకు రంజాన్ తోఫా అందజేశారు. ప్రతి సంవత్సరం మాగులూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా అందజేశారు. బుధవారం హుస్సేన్‌నగరంలోని ముస్లిం మైనార్టీలకు రంజాన్ తోఫా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కుంచనపల్లి కిరణ్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీనివాస సాయి ద్వితీయ వర్ధంతి

**సత్తెనపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** పట్టణంలోని సాయి గ్రాఫిక్స్, ఇంటర్‌నెట్ సెంటర్ల ద్వారా అందరికీ పరిచయమైన కె.శ్రీనివాససాయి ద్వితీయ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. కుటుంబసభ్యులు, మిత్రులు ఈ కార్యక్రమాన్ని జరిపించారు. మొల్లమాంబ వృద్ధుల ఆశ్రమంలో అన్నదానం చేశారు. పరివర్తన ఆశ్రమంలో రైస్ బ్యాగ్ అందించారు. సాయి కుటుంబసభ్యులు అంజలి, హరిణి, మిత్రులు రమణకుమార్, కృష్ణప్రసాద్, వరప్రసాద్, తిరుపతిరావు, అన్సారీ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ చలివేంద్రం ప్రారంభం

**రాజుపాలెం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** ధర్మ చలివేంద్రాన్ని మండలంలోని అంచులవారిపాలెం గ్రామంలో బుధవారం ఏర్పాటు చేశారు. చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ అంచుల రామాంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు ఆదేశాల మేరకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్రాగునీటిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ పుల్లయ్య, సచివాలయ కన్వీనర్ ఏపూరి స్వామి శంకరరావు, వాలంటీర్ నాగరాజు, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద బిజెపిని సాగనంపుదాం

**పెదకూరపాడు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ప్రతి వ్యక్తి గొంతు ఎత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయాల్సిన అవసరం ఉందని పెదకూరపాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో బుధవారం సిపిఐ ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించారు. అలాగే కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనాటి కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ ప్రభుత్వరంగ సంస్థలను అంబానీ ఆదానికి, కార్పోరేట్ వ్యక్తులకు అమ్మకాలు జరపగడం దుర్మార్గమైన చర్య అన్నారు. ముఖ్యంగా అన్ని వర్గాలపై పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువులు రోజు రోజుకు పెంచుకుంటూ పోతూ ప్రజలపై మోయలేని భారాలు మోపుతూ ప్రజలను శని లాగా పట్టి పీడిస్తున్న కేంద్ర ప్రభుత్వ బిజెపిని సాగనంపుదామన్నారు. ప్రజలు ఈ ప్రచార భేరి కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ లక్ష్మీనారాయణ, రమేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సుభాని, జానీ, జాఫర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పరీక్షల షెడ్యూల్ తప్పనిసరిగా పాటించాలి

ఎంఈవో వెంకటేశ్వరరావు

**రెంటచింతల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** నేటి నుంచి ప్రారంభం కానున్న 1 నుంచి 9వ తరగతి విద్యార్థుల పరీక్షలకు సంబంధించి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు పరీక్షల షెడ్యూల్‌ను తప్పనిసరిగా పాటించాలని ఎంఈవో వెంకటేశ్వరరావు సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ వరకు ఆయా తరగతుల విద్యార్థులకు వార్షిక పరీక్షలు నిర్వహించనున్నామన్నారు. సీబీఏ పద్ధతిలో పరీఓలు నిర్వహిస్తామన్నారు. ప్రశ్నా పత్రంతోపాటు ఓఎంఆర్ సీటు ఇస్తామన్నారు. మండలంలో 36 ప్రభుత్వ, 17 ప్రైవేటు పాఠశాలలు ఉండగా 8156 మంది విద్యార్థుల పరీక్షలు రాయనున్నట్లు చెప్పారు.

# 220 మంది ముస్లీం మైనార్టీలకు రంజాన్ తోఫా పంపిణీ

**తాడేపల్లి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్ఫూర్తితో మారుతీ ఫౌండేషన్ అధినేత టిడిపి సీనియర్ నాయకులు జంగాల సాంబశివరావు సహకారంతో ఎంటిఎంసి పరిధిలోని కొలనుకొండ గ్రామంలో నివాసముంటున్న 220మంది ముస్లీం మైనార్టీలకు రంజాన్ తోఫా పంపిణీచేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, కంచర్ల రంగరావు, గనిక అనిత, పఠాన్ జానీఖాన్, షేక్ ఆయూబ్, షేక్ ఖాశీంబాబు, నూతక్కి నాగేశ్వరరావు, తురకా ఏలియా, మేఘావత అయ్యప్ప నాయక్, పుసులూరి శ్రీనివాసరావు, బళ్ళా సాంబయ్య, గుండిమెడ నాగరాజు తదితరులు పాల్గొని ముస్లీం మైనార్టీలకు రంజాన్ తోఫా అందజేశారు. ఈ సందర్భంగా ముస్లీం మైనార్టీ పెద్దలు, నారా లోకేష్ కి జంగాల సాంబశివరావుకు టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# సేంద్రియ వ్యసాయంతో నాణ్యమైన ఉత్పత్తులు దేశానికి అందించవచ్చు

-ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**కొల్లిపర, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** రైతులు సేంద్రియ వ్యసాయం ద్వారా పంటలు పండించగలిగితే నాణ్యమైన ఉత్పత్తులను దేశానికి అందించవచ్చని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రం కొల్లిపరలో శ్రేష్ట రైతు ఉత్పత్తిదారుల సంస్థ సేకరణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. జిల్లా ఉద్యాన శాఖాధికారి ఎన్.సుజాత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శివకుమార్ మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తులకు మార్కెట్‌లో మంచి డిమాండ్‌తో పాటు..ప్రజల ఆరోగ్యం కూడా మెరుగ్గా ఉంటుందన్నారు. వ్యవసాయంలో నూతన మార్పులు వచ్చాయని, రానున్న 20 సంవత్సరాలలో అనేక మార్పులు చోటు చేసుకోబోతున్నాయన్నారు. శ్రేష్ట రైతు ఉత్పత్తిదారుల సంస్థ సేకరణ కేంద్రాన్ని కొల్లిపరలో ఏర్పాటు చేయటం సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రాంతంలో మంచి అనుభవం కలిగిన రైతులు ఉన్నారన్నారు. వ్యవసాయంపై మంచి అనుభవం ఉన్న టెక్నాలజీ..శాస్త్రవేత్తల కారణంగా గాని జీవనశైలి మార్పు రావటంతో మనిషి యొక్క ఆయుష్షు 15 సంవత్సరాలు పెరిగిందన్నారు. రాబోయే 20 సంవత్సరాలలో పండించిన ఉత్పత్తులకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంటుందన్నారు. రైతుల కష్ట.నష్టాలు తెలిసిన వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ పిల్లి రాధిక, ఏపి సీడ్స్ సర్టిఫికేషన్ ఏజెన్సీ డైరెక్టర్ ఎ.త్రివిక్రమ్‌రెడ్డి, తెనాలి మార్కెట్ యార్డు చైర్మన్ అవుతు సీత, శ్రేష్ట చైర్మన్ నెర్ల కుటుంబరెడ్డి, భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి జలగం కుమారస్వామి, ఏడిఏ వెంకట్రావు, డైరెక్టర్లు ఉయార్యురు సాంబిరెడ్డి, దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నెర్ల జ్యోతి, బొంతు గోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# 13వ వార్డులో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

**తెనాలి, ఏఫ్రియల్ 19, ప్రభాత వార్త :** కుడి ఎడమ దగా చందంగా రాష్ట్రంలో జగన్మోహనరెడ్డి పాలన సగటు కుటుంబాలకు నరకాన్ని చూపిస్తుందని ఇదేమి ఖర్మ ఈ రాష్ట్రానికి అని తెలుగుదేశం నాయకులు పాలకుల తీరును ఎండగట్టారు. బుధవారం పట్టణంలోని 13వ వార్డులో స్థానిక తెలుగుదేశం నాయకులు ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నారు. జగన్ పాలనలో సామాన్యులకు జరుగుతున్న అన్యాయాలు, నిత్యావసర ధరలు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిఫ్‌లు, చెత్తపన్ను ఇలా రక రకాల సమస్యలు ప్రజలను వెంటాడుతున్నాయని, దీనికి తోడు పురపాల సంఘం పారిశుద్ధ్య పనితీరులో కూడా లోప భూయిష్టంగా ఉందని ప్రజల నుండి పలు విమర్శలు వచ్చాయి. పెరుగుతున్న దోమలు, రోగాల బారిన పడుతున్న ప్రజలు అపరిష్కృతంగా ఉన్న రోడ్ల నిర్మాణాలు ఇలా పలు సమస్యలు ప్రజలను వెంటాడుతున్నాయి. వార్డులో పలు చోట్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్ మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నియోజకవర్గంలో ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రజలకు అందించిన సేవలను గుర్తు చేశారు. నాటి ప్రభుత్వంలో చంద్రన్న పెళ్ళికానుక, రంజాన్ పండుగకు రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుక, సంక్రాంతికి సంక్రాంతి కానుక ఇలా చంద్రన్న భీమా పలు పథకాలు ప్రజలకు చేరువగా ఉండేవని, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టే అభివృద్ధి, సంక్షేమం కన్నా కూడా చేసుకునే ప్రచార ఆర్భాటం మినహా ఏమీ కనబడటం లేదన్నారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీని ప్రజలు అధికారంలోకి తీసుకురావడం ఖాయమనే భావనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రావి సూర్యకిరణ్‌తేజ, శాఖమూరి నారాయణప్రసాద్, పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మాట తప్పని మడమ తిప్పని నాయకుడు జగన్

**తెనాలి, ఏఫ్రియల్ 19, ప్రభాత వార్త :** ప్రజలకిచ్చిన హామీలను అమలు చేసే విషయంలో మాట తప్పక, మడమ తిప్పక ఎన్ని అవాంతరాలు ఎదురైనా సంక్షేమ ఫలాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజలకు చేరువ చేస్తున్నారని తాడికొండ నియోజకవర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్‌కుమార్ పేర్కొన్నారు. తాడికొండ మండలంలోని కంతేరు గ్రామంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్‌కుమార్ మాట్లాడుతూ గతంలో ఎవరూ అందించలేని సంక్షేమాన్ని మహిళా సాధికార సామాజిక న్యాయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రజలకు చేరువ చేశారని అన్నారు. విద్య, వ్యవసాయం, ఆరోగ్యం ఇలా ప్రతి అంశంలోను సమర్ధవంతమైన విధానాలను అమలు చేస్తున్నారని అన్నారు. తన సుదీర్ఘ పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి దేశంలోనే మాటతప్పని ముఖ్యంగా పేరు తెచ్చుకున్నారని మరోసారి మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్మోహనరెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరాన్ని సురేష్‌కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి గుడిమెట్ల జ్యోతి, ఎంపిటిసి వలపర్ల కల్పన, సర్పంచ్ బెజ్జం మహేష్, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపిఎస్ఏసీతో ఎస్ఆర్ఎం వర్సిటీ ఎంఓయు

**మంగళగిరి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ స్పెస్ అప్లికేషన్ సెంటర్ (ఏపి శాక్)తో ఏపి ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం పరిశోధనల పరమైన అవగాహన ఒప్పందం కుదురుచ్చకుంది. జియో స్పెషియల్ డ్రోన్ టెక్నాలజీలతో పాటు వీటి అనుబంధ రంగాల సాంకేతికతల అభివృద్ధికి అవసరమైన శాస్త్రీయ పరిశోధనలను కొనసాగించాలని ఏపి శాక్, ఏపి ఎస్ఆర్ఎంలు నిర ్ణయించుకొని ఏంఓయు కుదుర్చుకున్నాయి. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్ కె అరోరా, రాష్ట్ర సమాచార, సాంకేతిక విభాగాల ప్రత్యేక కార్యదర్శి బి.సుందర్‌తో సమావేశమై జియో స్పెషియల్, డ్రోన్ టెక్నాలజీల గురించి చర్చించుకున్నారు. వర్సిటీలో చదివే ఇంజనీరింగ్, ఫిహెచ్‌డి విద్యార్థులు వారి ఆసాంకేతిక నైపుణ్యాని ్న పెంచుకోవడానికి వీలుగా ఏపి శాక్ శాస్త్రవేత్తల సహకారం అవసరమని వైస్ ఛాన్సలర్ ఆరోరా కోరారు. జియో స్పెషియల్, డ్రోన్ టెక్నాలజీ డోమైన్లలో పనిచేస్తున్న రీసెర్చ స్కాలర్లు క్రమం తప్పకుండా శాస్త్రవేత్తలతో సంభాషించడానికి ఈ ఎంఓయు దోహదపడుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. ప్రత్యేక కార్యదర్శి సుందర్ కూడా సానుకూలంగా స్పందించారు. అనంతరం సంతకాలు చేసిన ఎంఓయు పత్రాలను మారు ్చకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపి శాక్ ప్రొఫెసర్ డాక్టర్ గోవింద్, డాక్టర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఆప్కో చైర్మన్ చిరంజీవి

**మంగళగిరి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** పట్టణంలోని 8వ వార్డు వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి పాల్గొన్నారు. ప్రజల నుండి వినూత్న స్పందన మళ్ళీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలని దీవెనలు వస్తున్నాయని అంటున్నారు. సంక్షేమ రధసారధి మా జగనన్న అంటున్న ప్రజలు ముక్తకంఠంతో చెబుతున్నారని గంజి చిరంజీవి స్పష్టంచేశారు.

-నియోజకవర్గంలోని టౌన్ 8వ వార్డు, 5వ సచివాలయ పరిధి, సాయినగర్ గంజి వెంకయ్య-సామ్రాజ్యం కళ్యాణ మండపం పరిధిలోని వైసీపీ ఆధ్వర్యంలో మా నమ్మకం నువే ్వ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా ఆపో ్కచైర్మన్, వైసీపీ రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు గంజి చిరంజీవి పాల్గొన్నారు. కార్యక్రమంలో చిరంజీవి, పార్ ్టనాయకులు కన్వీనర్‌లు గృహసారధులు ఇంటింటికీ తిరుగుతూ జగనన్న ప్రభుత ్వంలో జరిగినటువంటి సంక్షేమాన్ని వివరిసూ ్తముందుకు సాగుతున్నారు. మా నమ్మకం నువ్వే జగన్ పోస్టర్లను ఇంటి యజమానుల అనుమతితో ప్రతి ఇంటికి, ప్రతిఫోన్‌కు అంటిస్తున్నారు. జగనన్నకు ప్రజల మద్దతు తెలపడానికి 82960 82960కి ఫోన్‌చేసి ఉత్తమ మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు జంజనం వీరాస్వామి, తిరువీధుల కోటేశ్వరరావు, చిన్నం రాజ్యలక్షీ ్మ, చింతక్రింది గంగాధర్, ఉప్పు మహేష్, సంగాబత్తుని సాయికుమార్, వైసీపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# చేనేత మగ్గం షెడ్లను ప్రారంబోత్సవానికి సిద్ధం చేయాలి

-ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి

**మంగళగిరి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** నగరంలోని రాజీవ్ గృహకల్ప సముదాయ ఆవరణలో తుది దశకు చేరుకున్న చేనేత మగ్గం షెడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసి ఈనెలాఖరు నాటికి ప్రారంబోత్సవానికి సిద్దం చేయాలని ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం ఆయన ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి లతో కలసి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. తొలుత నగరంలోని రాజీవ్ గృహకల్ప సముదాయం ఆవరణలోని చేనేత మగ్గం షెడ్లను పరిశీలించి ఈనెలాఖరు నాటికి ప్రారంభోత్సవానికి సిద్దం చేయాలని సూచించారు. ఎమ్మెల్సీ మురుగుడు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హాయాంలో నిర్మించిన రాజ్య గృహకల్ప ప్రాంతంలో ఇన్నాళ్ళకు ఆయన తనయుడు ముఖ్మమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి హాయాంలో చేనేత మగ్గం షెడ్లు నిరి ్మంచడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.



**-మండేపూడి పురుషోత్తంకు ఘన నివాళులు**

మంగళగిరి ప్రాంత ప్రజలకు మండెపూడి పురుషోత్తం సుపరిచితులని, ఈ ప్రాంతంలో విలువలతో కూడిన రాజకీయాలు చేసిన వ్యకి ్తఅని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఆప్కో చైర్మన్ లు కొనియాడారు. బుధవారం నగర పరిధి నిడమర్రు కు చెందిన సీనియర్ దళిత నాయకులు మండెపూడి పురుషోత్తం సంస్మరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు, ఎమ్మెల్యే ఆర్కే, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి లు పాల్గొని పురుషోత్తం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**-సబ్ స్టేషన్ శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయాలి**

నగరంలోని రత్నాలచెరువు డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ కేర్ సెంటర్ వద్ద సుమారు రూ.3.50కోట్లతో అత్యాధునిక టెక్నాలజీతో నూతనంగా నిరి ్మస్తున్నటువంటి ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ పనులను ఎమ్మెల్యే ఆరే ్కపరిశీలించారు. రెండురోజుల్లో శంకుస్థాపన చేయడానికి ఏర్పాట్లు చేయాలని ఎలక్ట్రికల్ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఆయా కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ డిఈ కృష్ణారెడ్డి, ఏఈ కిషోర్, విద్యుత్‌శాఖ ఈఈ విజయ్‌కుమార్, డీఈఈ అక్కల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

**తాడేపల్లి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం శివాలయం ఎదుట స్థానిక యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేసవి చలివేంద్రంలో బుధవారం మజ్జిగ పంపిణీ చేశారు. నగరంలోని ఐబిఎన్ భవన్ ప్రెస్‌క్లబ్ ఇన్‌చార్జీ నాగరాజు నాయుడు తన తాత పెద్దసుబ్బారవు జ్ఞాపకార్థం నిర్వహించిన మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ఐబిఎన్ భవన్ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఐ.వేంకటేశ్వరరెడ్డి, బి.దయాకర్‌లు ముఖ్యఅతిధులుగా పాల్గొని బాటసారులకు, వాహనదారులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐబిఎన్ భవన్ ప్రెస్ క్లబ్ సభ్యులు ఎం.మస్తాన్‌రావు, సిహెచ్ కళ్యాణ్, ఎం.కిషోర్, బి.శ్రీనివాసరావు, స్థానికులు జి.సాయి, బి.వెంకట్రావు, ఎన్.రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డుప్రమాదంలో బంగ్లా చీఫ్‌క్యూరేటర్‌కు తీవ్రగాయాలు

**న్యూఢిల్లీ:** మాజీ రంజీక్రికెటర్ బంగ్లాదేశ్ క్రికెట్‌బోర్డు చీఫ్‌క్యూరేటర్‌గా వ్యవహరిస్తున్న ప్రవీణ్ హింగానికర్ బుధవారం రోడ్డుప్రమాదానికి లోనయ్యారు. మహారాష్ట్రలోని బుల్దానాజిల్లాలోని మెకర్‌తాలూకీ సమీపంలోని సంవృద్ధిహైవేపై ఆగి ఉన్న



ట్రక్‌ను కారు వెనుకనుంచి వచ్చి ఢీకొట్టింది. ప్రమాదంలో కారు నుజ్జునుజ్జయింది. ప్రవీణ్ హింగానికర్‌భార్య సువర్ణ హింగానికర్ స్పాట్‌లోనే చనిపోయారు. తీవ్ర గాయాలతో ఉన్న ప్రవీణ్‌ను మెకర్‌రూలర్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు.డ్రైవర్ నిద్రమత్తులో ఉండటమే ప్రమాదానికి కారణం అని తెలుస్తోంది. కారుడ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విదర్భ తరపున ప్రవీణ్ క్రికెట్ ఆడాడు. 52 మ్యాచ్‌ల్లో 1400 పరుగులతోపాటు 47 వికెట్లు తీసిన రికార్డు ఉంది. 2018లో బిసిబి ప్రవీణ్ హింగానికర్‌ను అసిస్టెంట్ పిచ్‌క్యూరేటర్‌గా నియమించుకుంది. ప్రస్తుతం ప్రవీణ్ హింగానికర్ బిసిబి ప్రధాన పిచ్‌క్యూరేటర్‌గా విధుల్లో ఉన్నాడు.



## ఓటమి అక్కసుతో రొనాల్డో విలనిజం

**దుబాయి:** అంతర్జాతీయ ఫుట్‌బాల్ ఆటగాడు క్రిస్టియానో రొనాల్డో ఆటతీరులో ఎంత ముందుంటాడో పిచ్చిప్రవర్తనలో కూడా ముందుకుపోతున్నాడు. అల్ నసర్ కెప్టెన్ మ్యాచ్ ఓడిపోయామన్న కోపంలోప్రత్యర్థి ఆటగాడి తలను నేలకేసి కొట్టడం సంచలనం కలిగించింది. సౌదీ ప్రొ లీగ్‌లోభాగంగా మంగళవారం అర్థరాత్రి అల్ హిలాల్ అల్‌నసర్ మధ్య మ్యాచ్‌జరిగింది. మ్యాచ్‌లో రొనాల్డో సేన 0:2తో అల్‌హిలాల్‌చేతిలో ఓటమి పాలయింది. ఈ విషయం పక్కనపెడితే ఆట 56వ నిమిషంలో అల్ హిలాల్ ఆటగాడు గుస్తావోపైకి దూసుకు వచ్చిన రొనాల్డో ఆతని తలను తన చేత్తో అదిమిపట్టుకుని ఒక్కసారిగా కిందకు పడేసాడు. ఈ క్రమంలో గుస్తావో తల గ్రౌండ్‌కు బలంగా తాకింది.ఈ చర్యతో స్టాండ్స్‌లోని ప్రేక్షకులతోపాటు తోటి ఆటగాళ్లుకూడా షాక్ అయ్యారు. ఉద్దేశ్యపూర్వకంగా ఆటగాడిని గాయపరిచినందుకుగాను రిఫరీ రొనాల్డోకు ఎల్లో కార్డును జారీచేసాడు.




# పంజాబ్‌కింగ్స్‌తో మ్యాచ్‌కు జట్టులో మార్పులు

### నేడు ఆర్సీబీ వర్సెస్ పంజాబ్‌కింగ్స్

**ముంబయి:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ఆడిన ఐదు మ్యాచ్‌ల్లో మూడింట ఓడిపోయిన ఆర్సీబీ మరో ఆసక్తికర పోరుకు సిద్ధం అయింది. పంజాబ్‌కింగ్స్‌తో గురువారం జరిగే మ్యాచ్‌లో అమీతుమీ తేల్చుకోనుంది. చెన్నై సూపర్‌కింగ్స్‌తోజరిగిన గత మ్యాచ్‌లో చేజేతులా ఓటమిని తెచ్చుకున్న ఆర్సీబీ మళ్లీ విజయాలబాట పట్టడంపై ఫోకస్‌పెట్టింది. ఈ క్రమంలోనే టీమ్ బలహీనతలను అధిగమించేందుకు జట్టులో మార్పులకు సిద్ధం అవుతోంది. బ్యాటింగ్‌లో టాప్ మూడు మినహా మిగిలిన బ్యాటర్లు విఫలం అవుతుండటం బౌలింగ్‌లో సిరాజ్ ఒక్కడే రాణిస్తుండటంతో ఆర్సీబీ విజయాలకు చేరువకాలేకపోతోంది. ఈ క్రమంలోనే బ్యాటింగ్ బౌలింగ్ లైనప్‌ను పటిష్టంచేస్తోంది. ఐదు మ్యాచ్‌ల్లో పేలవ ప్రదర్శనచూపిన ఆటగాళ్లపై వేటు వేస్తోంది. బౌలింగ్‌లోను విఫలం అవుతున్న హర్షల్‌పటేల్‌పై వేటువేసి సిదార్థ్‌కౌల్‌ను తుదిజట్టులోకి తీసుకోవాలని భావిస్తోంది. అంతేకాకుండా వెటరన్ స్పిన్నర్ కర్ణ్‌శర్మను జట్టులోకి తీసుకురావాలనుకుంటోంది. అంచనాలను అందుకోలేకపోయిన వనిందు హసరంగాను కూడా పక్కనపెట్టేందుకు ఆర్సీబీ సిద్ధం అవుతోంది. ఆతని స్థానంలో మైకేల్‌బ్రేస్‌వెల్‌ను ఆడిస్తే టీమ్ బ్యాటింగ్ డెప్త్ పెరుగుతుందని భావిస్తోంది. ఓపెనర్లు విరాట్‌కోహ్లీ, ఫాఫ్‌డుప్లెసిస్‌లు రాణిస్తుండగా యువబ్యాటర్ మహిపాల్ లోమ్రోర్ విఫలం అవుతున్నాడు. ఆతనిస్థానంలో అనూజ్‌రావత్‌కు అవకాశాలివ్వాలని టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తోంది. గ్లెన్ మ్యాక్స్‌వెల్‌కూడా సూపర్‌ఫామ్‌లో ఉండగా దినేశ్‌కార్తీక్ షెహబాజ్ అహ్మద్ విఫలం అవుతుండటం జట్టు ఛాన్స్‌లను దెబ్బతీస్తోంది. ఇద్దరూ రాణిస్తే ఆర్సీబీకి తిరుగే ఉండదు. బౌలింగ్‌లో సిరాజ్‌మినహా అందరూ వేస్ట్ అన్నట్లు తయారయ్యారు. హర్షల్‌పటేల్, విజయ్‌కుమార్ వైశాఃధారాళంగా పరుగులిచ్చారు. వ్యాన్‌పార్నెల్‌సైతం అటు బౌలింగ్ ఇటు బ్యాటింగ్‌లోనూ విఫలం అవుతునానడు. ఆతనిస్థానంలో డేవిడ్ విల్లేను ఆడించే ఛాన్స్ ఉంది. ఇక తుదిజట్టుపరంగా విరాట్‌కోహ్లీ, ఫాఫ్‌డుప్లెసిస్, అనూజ్‌రావత్/మహిపాల్ లోమ్రోర్, గ్లెన్ మ్యాక్స్‌వెటల్, షెహబాజ్ అహ్మద్, దినేశ్‌కార్తీక్, వనిందు హసరంగా/మైకేల్‌బ్రేస్‌వెల్, వ్యాన్‌పార్నెల్/డదేవిడ్‌విల్లే, కర్ణ్‌శర్మ/విజయ్‌కుమార్ వైశాః, సిద్ధార్థ్‌కౌల్/హర్షల్‌పటేల్ మహ్మద్‌సిరాజ్‌లు ఉంటారని అంచనా.

# క్రికెట్‌లో మేమిద్దరం స్కూల్‌మేట్స్

### కామెరాన్‌గ్రీన్, టిమ్‌డేవిడ్‌ల మనోగతం



**హైదరాబాద్:** సన్‌రైజర్స్ హైదరాబాద్‌తోజరిగిన మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ 14 పరుగుల తేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఐపిఎల్‌లో రెండో ఖరీదైన ఆటగాడు కామెరాన్‌గ్రీన్ బ్యాట్‌తోపాటు బంతితోనూ సత్తాచాటాడు. 40 బంతుల్లో 64 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన గ్రీన్ నాలుగు ఓవర్లలో 29 పరుగులిచ్చి మార్‌క్రమ్ పడగొట్టాడు. మరో ఆసీస్‌క్రికెటర్ టిమ్‌డేవిడ్ ఫీల్డింగ్‌లో సత్తాచాటాడు. నాలుగు క్యాచ్‌లు అందుకున్న టిమ్ వాషింగ్టన్‌సుందర్‌నురనౌట్‌చేసి ముంబయి విజయంలో కీలకపాత్రపోషించాడు. సన్‌రైజర్స్‌పైముంబయిని గెలిపించిన ఈ ఇద్దరూ ఆస్ట్రేలియావాసులు బాల్యస్నేహితులు. కలిసే క్రికెట్ ఆడారు. మ్యాచ్ అనంతరం గ్రీన్, డేవిడ్ మాట్లాడిన విడియోను ఐపిఎల్ విడుదలచేసింద.ఇగ్రీన్, తాను ఒకే స్కూలుకు చెందినవాళ్లమన్న టిమ్‌డేవిడ్ వయసులో తనకంటే చిన్నవాడైన గ్రీన్ తన బౌలింగ్‌లో గ్రీన్‌సిక్సర్ల మీద సిక్సర్లు కొట్టేవాడని గుర్తుచేసాడు. గ్రీన్ ఇప్పటి అంత పొడుగ్గా ఉండేవాడు కాదన్నాడు. ఇపుడుగ్రీన్‌నుచూస్తే ఎంతో గర్వంగా ఉందన్నాడు. వాషింగ్టన్‌సుందర్‌ణు రనౌట్‌చేయడం తనకు ఫేవరేట్ అనిటిమ్ డేవిడ్ తెలిపాడు. మిడాన్‌లో ఫీల్డింగ్‌చేస్తున్న టిమ్ బుల్లెట్‌లా విసిరిన బంతి స్టంప్స్‌కు తాకింది. అప్పటికే వాషింగ్టన్ సుందర్‌క్రీజ్‌కు కొద్దిదూరంలో ఉండిపోయాడు. ఆ రనౌట్‌ను తాను ఊహించలేదన్నాడు.

# మ్యాచ్‌ఫిక్సింగ్‌చేయాలంటూ సిరాజ్‌కు మెసేజ్‌లు

### దర్యాప్తు చేపట్టిన బిసిసిఐ యాంటికరెప్షన్ వింగ్




**ముంబయి:** క్రికెట్‌రంగంలోమరోసారి మ్యాచ్‌ఫిక్సింగ్‌కలకలం చెలరేగింది. మ్యాచ్‌ఫిక్సింగ్‌చేయాలని ఒక వ్యక్తి పేసర్ మహ్మద్‌సిరాజ్‌ను సంప్రదించాడు. బెట్టింగ్‌లవల్ల చాలా సొమ్ము నష్టపోయానని, జట్టులోని అంతర్గత విషయాలు చెబితే భారీ మొత్తం చెల్లిస్తామంటూ ఒక వ్యక్తి సిరాజ్ వాట్సాప్‌కు సందేశాలుపంపించాడు. దీనితో సిరాజ్ వెంటనే అప్రమత్తం అయి బిసిసిఐ అవినీతి నిరోధకవిభాగానికి ఫిర్యాదుచేయడంతో ఈ అంశం వెలుగులోకి వచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఆస్ట్రేలియా జట్టు భారత్‌లోపర్యటించింది. అంతకుముందే జనవరి, ఫిబ్రవరిలో శ్రీలంక, న్యూజిలాండ్ జట్లు భారత పర్యటనకు వచ్చి వన్డే, టి20 సిరీస్‌లు ఆడాయి. ఈ సిరీస్‌ల్లో భారత జట్టుకు సంబంధించిన అంతర్గత విషయాలు చెప్పాలని సదరు వ్యక్తి సిరాజ్‌కు మెసేజ్‌లుచేసినట్లుసమాచారం. అయితే సిరాజ్‌ను సంప్రదించిన వ్యక్తి బుకీ కాదు. ఆతడు హైదరాబాద్‌కు చెందిన డ్రైవర్. మ్యాచ్‌లపై బెట్టింగ్‌లు వేయడం ఇతనికి అలవాటు, బెట్టింగ్‌లో చాలా సొమ్మునష్టపోయాడు. దీనితో జట్టు అంతర్గత విషయాలు చెప్పాలంటూ సిరాజ్‌ను సంప్రదించాడు. ఈ విషయాన్నిసిరాజ్ వెంటనే మాకు తెలియజేసాడని, సిరాజ్ సమాచారం ఆధారంగా ఆ వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారని విచారణలోమరిన్ని వివరాలు వస్తాయని బిసిసిఐ అధికారి ఒకరుతెలిపారు. ఆర్సీబీకి చెందిన కీలక సమాచారం ఇవ్వాలంటూ ఈ వ్యక్తి సిరాజ్‌ను సంప్రదించాడని బిసిసిఐ వెల్లడించింది. మహ్మద్‌సిరాజ్ స్వస్థలం కూడా హైదరాబాదే కావడంతో ఈ అంశంప్రాధాన్యతను సంతరించుకుంది. గతంనుంచే సిరాజ్‌తో ఆతనికి సంబంధాలున్నాయా? అన్న అంశంలో కూడా దర్యాప్తుచేస్తున్నట్లు బిసిసిఐ యాంటి కరెప్షన్ యూనిట్ తెలిపింది.

# ఢిల్లీ కేపిటల్స్ టీమ్ కిట్స్ చోరీ!




**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023సీజన్ ఢిల్లీకేపిటల్స్ కలిసిరావడం లేదు. ఐదు మ్యాచ్‌ల్లోను ఓటమి పాలయిన జట్టు పాయింట్లపట్టికలో అట్టడుగున ఉంది. తర్వాత మ్యాచ్‌లో కోల్‌కత్తా నైట్ రైడర్స్‌ను ఢీకొడుతోంది. గురువారం సాయంత్రం ఏడున్నరగంటలకు ఈమ్యాచ్ షెడ్యూలు అయింది. ఢిల్లీలోని అరున్‌జైట్లీ స్టేడియందీనికి వేదిక అవుతోంది.సొంతగడ్డపై జరుగుతున్న ఈమ్యాచ్‌లో అయినా ఢిల్లీ కేపిటల్స్ బోణీచేయాలని ధీమాతో ఉంది. ఈక్రమంలో ఢిల్లీ కేపిటల్స్ కిట్స్ ఎవరో ఎత్తుకుపోయాయి. బ్యాటర్లు, ఆర్మ్‌ప్యాడ్స్, థైప్యాడ్స్, షూస్ గ్లోవ్స్ ఇతర విలువైన వస్తువులను గుర్తు తెలియని వ్యక్తులుచోరీ చేసారు. మొత్తంగా 16 బ్యాట్లు చోరీ అయ్యాయి. ఆర్సీబీతో బెంగళూరులో జరిగిన మ్యాచ్ ముగించుకుని ఢిల్లీకి వచ్చిన తర్వాత చోరీని టీమ్ గుర్తించింది. బసచేసిన హోటల్ గదుల్లో ఉంచిన కిట్‌బ్యాగుల్లోనుంచి వస్తువులన్నీ కనిపించలేదు.

టీమ్‌కెప్టెన్ డేవిడ్ వ్నార్, ఆల్‌రౌండర్ మిచెల్‌మార్ష్, ఫిల్‌సాల్ట్, యాష్‌ధుల్, కిట్ బ్యాగుల్లోనుంచి వస్తువులు చోరీ అయినట్లు గుర్తించారు. టీమ్‌మేనేజర్ ఢిల్లీ కేపిటల్‌ఫ్రాంచైజీకి తెలిపారు. దీనిపై ఫ్రాంచైజీ ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదుచేసింది. ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్‌లో కేసునమోదుచేసినట్లు ఢిల్లీ ఎయిర్‌పోర్టు డిప్యూటి పోలీస్‌కమిషనర్ దేవేష్‌కుమార్ మహ్లాతెలిపారు. ఓవర్సీస్ ప్లేయర్లకు చెందిన ఒక్కోబ్యాట్‌మన కరెన్సీలో లక్షరూపాయలకుపైబడి ఉంటుందని వివరించారు. సమగ్ర దర్యాప్తుచేస్తున్నామని త్వరలోనే నిందితులను పట్టుకుంటామన్నారు.

## వాణిజ్యం

# మార్కెట్ నుంచి 53 లక్షల మంది ఇన్వెస్టర్ల ఔట్

**ముంబై, ఏప్రిల్ 19:** కరోనా మహమ్మారి అడుగుపెట్టిన కాలాన్ని గుర్తు చేసుకోండి. 2020 మార్చిలో స్టాక్ మార్కెట్లు భారీ పతనాన్ని చూశాయి. ఆ తర్వాత నుంచి ర్యాలీ బాటపట్టాయి. లాక్‌డౌన్‌లతో ప్రజలు చాలా మంది తమ ఇంట్లోనే ఉండిపోవాల్సి వచ్చింది. అది స్టాక్ మార్కెట్లకు ఒక విధంగా మద్దతుగా నిలిచింది. షార్ట్ టర్మ్ ట్రేడింగ్ కోసం లక్షలాది మంది ఈక్విటీ మార్కెట్లోకి వచ్చారు. డీమ్యాట్ ఖాతాలు తెరిచేందుకు పెద్ద రద్దీయే నెలకొంది. కానీ ఆ తర్వాత క్రమంగా పరిస్థితుల్లో మార్పులు వచ్చాయి. ఫలితంగా గత 9 నెలల కాలంలో యాక్టివ్ క్లయింట్లు 53 లక్షలు తగ్గిపోయినట్లు ఎన్ఎస్ఇ గణాంకాలు తెలియచేస్తున్నాయి. గడచిన తొమ్మిది నెలలుగా యాక్టివ్ క్లయింట్ల సంఖ్య నెలనెలా తగ్గుతూ వస్తోంది. మార్చి చివరికి 3.27 కోట్లకు పరిమితమైంది. కానీ 2022 జూన్ నాటికి ఇది 3.8 కోట్లుగా ఉండడం విశేషం. కరోనా కొంత తగ్గిన తర్వాత కూడా చాలా మంది వర్క్ ఫ్రమ్ హోం విధానంలో ఇంటి నుంచే పని చేశారు.




దాంతో ట్రేడింగ్‌కు, ఈక్విటీ ఇన్వెస్టింగ్‌కు వెసులుబాటు లభించింది. 2022-23 సంవత్సరంలో రిటైల్ ఇన్వెస్టర్ల పెట్టుబడులు గడచిన మూడు సంవత్సరాల్లో తక్కువగా నమోదయ్యాయి. 2020-21లో రూ.68,400 కోట్లను రిటైల్ ఇన్వెస్టర్లు పెట్టుబడులుగా పెట్గఆ, 2021-22లో రూ.1.65 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేశారు. కానీ 2022-23లో కేవలం రూ.49,200 కోట్లనే పెట్టుబడి పెట్టారు. అంతేకాకుండా రిటైల్ ఇన్వెస్టర్ల సగటు రోజువారీ టర్నోవర్ ఎన్ఎస్ఇలో మార్చి నెలకు సంబంధించి 29శాతం తగ్గి రూ.23,700 కోట్లుగానే ఉంది. కరోనా తర్వాత ఈక్విటీ మార్కెట్లు బుల్ ర్యాలీ చేశాయి. గత యేడాదిన్నర కాలంలో ఈక్విటీ ఎన్నో ప్రతికూల అంశాల ప్రభావంతో డౌన్ సైడ్ ప్రయాణం చేస్తున్నాయి. మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ ఎక్కువగా నష్టపోయాయి. దీంతో రిటైల్ ఇన్వెస్టర్ల విశ్వాసం సన్నగిల్లినట్లు తెలుస్తోంది.

# రూ.33 లక్షల కోట్ల సేవల ఎగుమతులు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత సేవల ఎగుమతులు గణనీయంగా వృద్ధి చెందుతాయని సేవల ఎగుమతుల ప్రోత్సాహక మండలి (ఎస్ఇపిసి) అంచనా వేసింది. గత ఆర్థిక సంవత్సరం ఎగుమతులు భారీగా పెరగడంతో, ఈ యేడాది కూడా అదే ధోరణి ఉంటుందని తద్వారా 2023-24లో సేవల ఎగుమతులు 400 బిలియన్ డాలర్లకు చేరుకుంటాయని ఎస్ఇపిసి అభిప్రాయపడింది. 2022-23లో దేశ సేవల ఎగుమతులు అంతకుముందు యేడాది కంటే 42 శాతం పెరిగి 254 బిలియన్ డాలర్ల నుంచి 322.72 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రాథమిక డేటా చెబుతోంది. ఈ యేడాది మార్చితో ముగిసి 2022-23లో సేవల ఎగుమతులు రూ.25 లక్షల మార్కును చేరుకోవాలని లక్ష్యం నిర్దేశించాం. అయితే




అనుకున్న దానికంటే ఎక్కువగా రూ.26.50 లక్షల కోట్లను దాటాయి. ఇదే ధోరణి కొనసాగి, నిరంతర వృద్ధి సాధించ గలిగితే సేవల ఎగుమతులు 375 బిలియన్ డాలర్ల నుంచి 400 బిలియన్ డాలర్లను చేరుకుంటుందని ఎస్ఇపిసి చైర్మన్ సునీల్ హెచ్ తలాటీ చెప్పారు.

## ఇండిగోకే ప్రయాణికుల మొగ్గు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:** దేశీయ విమాన యాన రంగం పూర్వ వైభవాన్ని సొంతం చేసుకుంటోంది. కొవిడ్ సమయంలో అతలాకుతలం అయిన ఈ రంగం ఇప్పుడిప్పుడే పుంజుకుంటోంది. ఈ యేడాది జనవరి-మార్చి త్రైమాసికంలో దేశీయంగా ఏకంగా 3.75 కోట్ల మంది ప్రయాణాలు చేశారు. గతేడాది ఇదే సమయంలో 2.47 కోట్ల మంది ప్రయాణించారు. గతేడాదితో పోలిస్తే ప్రయాణికుల సంఖ్య 51.7 శాతం మేర పెరగడం విశేషం. ఈ మేరకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (సిడిసిఎ) డేటాను విడుదల చేసింది. ఒక్క మార్చిలోనే 128.93 లక్షల ప్రయాణాలు చేసినట్లు పేర్కొంది. గతేడాది మార్చిలో ఈ సంఖ్య 106.19 లక్షలుగా ఉంది. ఫిబ్రవరి




నెలతో పోలిస్తే మార్చిలో ప్రయాణికుల సంఖ్య 21.41 శాతం మేర పెరగడం విశేషం. మార్కెట్ వాటాపరంగా దేశీయ అతిపెద్ద ఎయిర్‌లైన్ సంస్థ ఇండిగో మార్చి అగ్రస్థానంలో నిలిచింది. మొత్తం ప్రయాణికుల్లో 56.8శాతం వాటా ఇండిగోదే. మార్చి నెలలో మొత్తం 73.17 లక్షల మంది ఇండిగో విమానాల్లో ప్రయాణించారు. ఈ విషయంలో 8.9శాతం మార్కెట్ వాటాతో విస్తారా రెండో స్థానంలో నిలిచింది. ఎయిరిండియా 8.8శాతం వాటాతో మూడో స్థానంలో నిలిచింది. కొత్తగా మార్కెట్లోకి ప్రవేశించి ఆకాశ ఎయిర్ మార్కెట్ వాటా మునుపటి నెలతో పోలిస్తే 30 బేసిస్ పాయింట్లు పెరిగిందని డిజిసిఎ తెలిపింది. అదే సమయంలో స్పైస్‌జెట్ మార్కెట్ వాటా 70 పాయింట్లు, గో ఫస్ట్ విమానాల మార్కెట్ వాటా 100 బేసిస్ పాయింట్లు తగ్గడం విశేషం. ఇక ప్యాసింజర్ లోడ్ ఫ్యాక్టర్ విషయాన్ని పరిశీలిస్తే, స్పైస్‌జెట్ ఈ విషయంలో 92.3 శాతంతో ముందు వరుసలో ఉంది. 91.6శాతంతో విస్తారా, 90.2శాతంతో గోఫస్ట్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

## నష్టాల టెక్ కంపెనీల్లో ఎల్ఐసి పెట్టుబడుల పెంపు

**ముంబై, ఏప్రిల్ 19:** ప్రభుత్వ రంగంలోని దిగ్గజ ఇన్సూరెన్స్ కంపెనీ ఎల్ఐసి. ప్రజల నుంచి సేకరించిన పాలసీ సొమ్మును అనేక మార్గాల్లో పెట్టుబడులు పెట్టి పాలసీదారులకు మంచి రాబడులను అందించడంలో ఈ సంస్థ మంచి పేరుగాంచింది. ఇటీవల అనేక ఆరోపణలతో కుప్పకూలిన అదానీ గ్రూప్ కంపెనీల్లో తన పెట్టుబడులను పెంచి అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది ఎల్ఐసి. దీనిపై అనేక ఆరోపణలు, రాజకీయ వివాదాలు కూడా వచ్చిన విషయం విదితమే. ఈ త్రైమాసికంలో



క్రమంలో ఇటీవల నాలుగో త్రైమాసికాలు విడుదలతో కుప్పకూలిన టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్ కంపెనీలో కూడా ఇన్సూరెన్స్ దిగ్గజానికి పెట్టుబడులున్నాయి. మార్చి 31, 2023తో ముగిసే త్రైమాసికానికి ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ తన షేర్ హోల్డింగ్ వివరాలను విడుదల చేసింది. ఇందులోని సమాచారం ప్రకారం ఎల్ఐసి కొత్త పెట్టుబడుల ద్వారా ఇన్ఫోసిస్ కంపెనీలో వాటాను పెంచుకున్నట్లు వెల్లడైంది. ఇన్ఫోసిస్‌లో 29,82,44,977 ఈక్విటీ షేర్లను అంటే 8.19 శాతం వాటాను ఎల్ఐసి కలిగి ఉంది. అంతకుముందు ఎల్ఐసికి కేవలం 7.71శాతం వాటాలు మాత్రమే ఉన్నాయి. అలాగే ఇన్ఫోసిస్ కంపెనీలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు 68.95శాతం వాటాలను కలిగి ఉండగా, మ్యూచువల్ ఫండ్స్, ఇన్సూరెన్స్ కంపెనీలు కలిసి 31.33శాతం వాటాను కలిగి ఉన్నాయి. ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ 1.30శాతం, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ 1.19 శాతం టెక్ కంపెనీలో పెట్టుబడులను కలిగి ఉన్నాయి. వీటికి తోడు హెచ్‌డిఎఫ్‌సి, యుటిఐ, ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ట్రస్టీ పెట్టుబడులు పెట్టిన టాప్ మ్యూచువల్ ఫండ్ కంపెనీలుగా నిలిచాయి. దేశీయ స్టాక్‌మార్కెట్లలో ఇన్ఫోసిస్ షేర్లపతనం కల్లోలం సృష్టించిన విషయం విదితమే.

# మళ్లీ 10 వేల మందికి మెటా గుడ్‌బై !

**వాషింగ్టన్, ఏప్రిల్ 19:** అమెరికాలోని చాలా టెక్ ఆధారిత కంపెనీలు తమ వ్యాపారాలను కాపాడుకునేందుకు ఉద్యోగుల కోతలను ప్రకటిస్తున్నాయి. ఖర్చుల మదింపుతో వ్యాపార పునర్నిర్మాణం చేపట్టి సంక్షోభ సమయంలో నిలదొక్కుకోవాలని యాజమాన్యాలు చూస్తున్నాయి. ఈ క్రమంలో సోషల్ మీడియా దిగ్గజం మెటా మరో రౌండ్ లేఆఫ్స్ వైపుగా అడుగులు వేస్తోంది. కంపెనీకి చెందిన ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్‌లలో బుధవారం నుంచి తొలగింపులు ప్రారంభించడానికి కంపెనీ సిద్ధంగా ఉందని తెలుస్తోంది. బృందాల పునర్నిర్మాణంలో భాగంగా సమర్థత లక్ష్యం దిశగా పనిచేసేందుకు మార్క్ జుకర్‌బర్గ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కంపెనీ ఉద్యోగులకు పంపిన మెమో ప్రకారం తొలగింపులు ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, రియాలిటీ ల్యాబ్ విభాగాల్లో ఉండనున్నాయని తెలుస్తోంది. దీనికి ముందు మార్చిలో జుకర్‌బర్గ్ ప్రకటించిన విధంగా ఏప్రిల్ చివర్లో 10వేల మంది ఉద్యోగుల తొలగింపు ప్రక్రియ ప్రారంభమవుతున్నట్లు తెలుస్తోంది. మే లో మరో రౌండ్ కోతలు అమల్లోకి రానున్నాయి. మెటా ఇప్పటికే నవంబరులో 13శాతం ఉద్యోగులను అంటే దాదాపు 11వేల మంది ఉద్యోగులను తగ్గించింది. సాంకేతిక నిపుణులు ఇంజినీర్ల నిష్పత్తిని వ్యాపార-పరిపాలనా సిబ్బందికి రీబ్యాలెన్స్ చేయడం లక్ష్యంగా పెట్టుకోవడం భారీ తొలగింపులకు కారణంగా తెలుస్తోంది.




## స్టాక్ సూచీలకు మళ్లీ నష్టాలే

**ముంబై, ఏప్రిల్ 19:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజూ నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లను ప్రభావితం చేశాయి. చివరికి సెన్సెక్స్ 159.21 పాయింట్లు క్షీణించి 59,567.80 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 41.40 పాయింట్లు క్షీణించి 17,618.75 పాయింట్ల వద్ద నిలిచింది. యాక్సిస్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, రిలయన్స్ షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఇన్ఫోసిస్, విప్రో, ఎన్‌టిపిసి, ఏసియన్ పెయింట్స్, టిసిఎస్, టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్ వంటి షేర్లు



నష్టాల్లో ముగిసాయి. జపాన్ బ్యాంకుతో ఇండస్ ఇండ్ బ్యాంకు రూ.821.11 కోట్లు విలువ చేసే రుణ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. బ్యాంకు షేరు బుధవారం 2.45 శాతం క్షీణించి రూ.1,118.80 వద్ద ముగిసింది.

## 90% తగ్గిన అమెజాన్ సిఇఒ వేతనం!

**వాషింగ్టన్, ఏప్రిల్ 19:** ప్రపంచంలో అత్యధిక వేతనం తీసుకుంటున్న సిఇఒల జాబితా ఉన్న అమెజాన్ సిఇఒ ఆండీ జెస్సీ స్థానం మరింత దిగజారింది. స్వచ్ఛంద సంస్థ యేడాదికి అత్యధిక జీతం తీసుకుంటున్న 100 మంది సిఇఒల జాబితా 2022ను విడుదల చేసింది. అందులో ఆండీ జెస్సీ స్థానం కిందకు పడిపోయింది. 2021లో 212 మిలియన్ డాలర్లతో 9వ స్థానంలో ఉన్నారు. ఈ మొత్తం అమెజాన్ ఉద్యోగులకు ఇచ్చే యావరేజీ శాలరీ కంటే 6,474 రెట్లు ఎక్కువ. అయితే 2022లో 99 శాతం వేతనం కోతను ఎదుర్కొన్నారు. కాబట్టే మోస్ట్ ఓవర్ పెయిడ్ సిఇఒలా జాబితాలో తన స్థానాన్ని కోల్పోయారు. 2021లో ఆండీ జెస్సీ శాలరీ 212 మిలియన్ల నుంచి 2022 నాటికి 1.3 మిలియన్లకు అంటే దాదాపు రూ.10కోట్లు తగ్గిందని అమెజాన్ ఇటీవల దాఖలు చేసిన ఓ ప్రకటనలో వెల్లడించింది. అయినప్పటికీ, జెస్సీ బేస్‌పే 1,75,000 డాలర్ల నుంచి 3,17,500తో 80శాతం పెరిగింది. ఆండీ వేతనం తగ్గడానికి 2022లో స్టాక్ గ్రాంట్ అందకపోవడమే కారణమని తెలుస్తోంది. అంతేకాకుండా, 2021లో అందించిన అతని షేర్లలో కొంత భాగం ఈ సంవత్సరం అమెజాన్ అందించనుంది. మిగిలిన షేర్లను 2026 నుంచి 2031 చివరి నాటికి ఇవ్వనున్నట్లు తెలిసింది. ఇతర టెక్ దిగ్గజాల సిఇఒల వేతనాలను పరిశీలిస్తే, మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల గత యేడాది 55 మిలియన్లు పొందగా, ఆపిల్ సిఇఒ టిమ్ కుక్ సుమారు 99.4 మిలియన్లు, 2020లో గూగుల్ సిఇఒ సుందర్‌పిచాయ్ వార్షికవేతనం రెండు మిలియన్‌డాలర్లుగా ఉంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14